Vol I

No. 4

31st January, 1975.
(Friday)
11 Magh, 1896 S.E.

# THE ANDHRA PRADESH

# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | 245 |
| Matter Under Rule 341: | |
| re: Damage to Crops in Kalwakurthi Taluk due to hailstorm .. | 270 |
| Point of Information: | |
| re: Policy statements by Ministers outside when the House is in session | 272 |
| Papers laid on the Table | |
| re: Notifications issued Under Sub-Section (1) of Section 9 of the A. P. Motor Vehicles Taxation Act, 1963 . | 273 |
| re: Paper laid on the Table in pursuance of Rule 359 of the Assembly Rules. . | 274 |
| Non-Official Resolution: | |
| re: Construction of Film Studios by Government in Hyderabad and Tirupathi. .. | 274 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri R. Dasaratharami Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. Fathimunisa Begum

**Secretary :** Sri G. Ramachandra Naidu.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N Sarma

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

---

Fourth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 31st January, 1975

The House met at Half-Past Eight of the Clock

(Mr Speaker, Sri R Dasaratharam Reddi in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### IMMUNITY TO PRESS REPORTERS

21—

*3588 Q — Sir Vanka Satyanarayana (Penukonda) —Will the Chief Minister be pleased to state

whether the Government decided to bring in legislation to provide immunity to the press reporters in the State in the matter of reporting the proceedings of the State Legislature as in Lok Sabha and Rajya Sabha ?

The Chief Minister (Sri J Vengal Rao) —It is Under active consideration of the Government.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (గూడూరు) :—అధ్యక్షా, 'వారికి పార్లమెంటులో వున్న రక్షణలు ఏమిటి ? ఇక్కడ ఏ యే రక్షణలు కల్పించాలని ప్రభుత్వ ఆలోచనలో వుంది ?

శ్రీ జె వెంగళరావు :—ఇట్లా చేస్తే బాగుంటుందని పత్రికా విలేఖరులు సూచన యిచ్చారు పార్లమెంటులో ఏమి చేస్తున్నారు ? ఇతర రాష్ట్రముల్లో ఏమి చేస్తున్నారని వారికి వ్రాశాము. మన దగ్గర స్పెసిఫిక్‌గా ఏమీ లేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —ఆ రక్షణలు ఏమిటో తెలుసుకోనకుండా ప్రభుత్వము ఏమి ఆలోచిస్తున్నది ?

---

*An asterisk before the name indicates Confirmation by the member.

శ్రీ జె వెంగళరావు :—ఇట్లా చేస్తే బాగుంటుందని సలహా యిచ్చారు. ఇతర రాష్ట్రాలు ఏమి చేసినవి, పార్లమెంటు ఏమి చేసినది అని వ్రాశాను అవి రావడముతోనే మనము కూడ ఏమి చేయాలనేది ఆలోచిస్తాము.

శ్రీ ఎ. శ్రీరాములు (ఏలూరు) :—వారు ఆలోచన చేస్తున్నామంటున్నారు. దేని ఆధారముగా ఆలోచన చేస్తున్నారనే సమాచారము వుందా ?

శ్రీ జె వెంగళరావు —అక్కడ ఏమి యిచ్చారో అడిగాము. అవి వచ్చిన తరువాత మనము కూడా అట్లా చేయాలనుకొంటున్నాము

శ్రీ ఎ. శ్రీరాములు :—ఆధారము వుండాలి కదా. ఆధారము లేకుండా ఆలోచన ఏమిటి ? కన్సిడరేషను అనే పదమును మిస్‌యూజ్ చేసినట్లు అవుతుంది కన్సిడరేషను అంటే There must be specific material which is being examined by the Government What exactly are the amenities that are given to Reporters in this House ?

శ్రీ జె వెంగళరావు :—పార్లమెంటులో ఏమి రక్షణలు యిచ్చారు. ఇతర రాష్ట్రాలు ఏమి యిచ్చినవి అడిగాము అవి రావడముతోనే మనము కూడా అట్లా చేయాలనే ఆలోచన వుంది.

శ్రీ యస్. జయపాల్‌రెడ్డి (కల్వకుర్తి) :—వారు అడిగారని చెబుతున్నారు.

What amenities did the pressmen ask for in the first place ?

శ్రీ జె. వెంగళరావు :—వారు అడగలేదు.

శ్రీ ఎ. శ్రీరాములు —స్టేటు గవర్నమెంట్ వద్ద ఆ మాత్రము సమాచారము లేదా ?

Is our Secretariat so poorly equipped ? Does not G. A. D. have this simple information regarding the amenities that have been given to Reporters in the Lok Sabha and Rajya Sabha ?

శ్రీ జె. వెంగళరావు :—వ్రాసి పంపించారు ఆ ఇన్ఫర్మేషను మనదగ్గర లేదు

Sri C. V. K. Rao :—Will the Government be pleased to consider in this context giving the pressmen almost the same immunities as have been given to the legislators It is nothing more than reporting what takes place in the House. Just as the legislators have immunity, so also the reporters who report the proceeding of the House may have the same immunities.

శ్రీ జె. వెంగళరావు :—ఆ బిల్లు పెట్టినప్పుడు వారి అభిప్రాయాలను చెప్పవచ్చు

Sri C. V. K. Rao :—Sir, journalists are discharging an onerou responsibility. I put it to the Government—will the Governmen

stop treating the journalists as their serfs. Will the Government give respect and proper facilities to the journalists apart from immunities?

శ్రీ జె. వెంగళరావు :—అసలు ప్రశ్నకు ఉపప్రశ్నకు సంబంధము లేదు.

Sri C. V. K. Rao: -There is relevance. The Government cannot escape its responsibility towards the journalists. The Chief Minister is trying to evade that question.

Sri A. Sriramulu:—This question relates to certain immunities. I want to know whether there is any system of accreditation of reporters to the press gallery. What is the procedure followed by the Government ?

Sri C V. K Rao:—How can the Chief Minister escape answering my question ?

శ్రీ జె. వెంగళరావు :—వారి ప్రశ్నలో స్టేటు మొత్తములో వున్న వారి గురించి అడిగితే సంబంధము లేదు అని చెప్పాను.

Sri A. Sriramulu —This is a question relating to immunities. Immunity means certain privileges and rights conferred on the journalists while reporting the proceedings of the House. Is not my question relevant if I ask what exactly is the present immunity and what is the system of accreditation to the press gallery ?

Mr. Speaker .—The supplementary may be answered.

శ్రీ జె. వెంగళరావు .—ఈ ప్రశ్నకు సంబంధము లేదు వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

Sri A. Sriramulu;—This is the most callous way of answering. Should we be treated like this ?

శ్రీ జె. వెంగళరావు :—నాదగ్గర కరెక్టు ఇన్ఫర్మేషను లేదు కావాలంటే సంపాదించి టేబుల్ పైన పెడతాను

Mr. Speaker .—He says he is not able to give information at present.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. స్పీకరు గారు శ్రీరాములు గారు వేసిన ఉప ప్రశ్న సరియైనదని రూలింగ్ యిచ్చిన తరువాత జవాబు చెప్పడానికి వారు నిరాకరిస్తున్నారు. అది ఎంతవరకు సబబుగా వుందని మిమ్ములను అడుగుతున్నాను. ప్రస్తుతము వారికి వున్న రక్షణలు ఏమిటనేవి సభానాయకునికి తెలియకపోతే జరిగేది ఎట్లా యిక్కడ కార్యక్రమాలు ? ప్రస్తుతము వారికి వున్న రక్షణలు ఏమిటి ? అంటే ముఖ్యమంత్రి గారు వారికి తెలియదు అంటున్నారు ; మీరు ఆదేశము యిచ్చిన తరువాత కూడా,

మిస్టర్ స్పీకర్ :—తెలియదు అనలేదు. ఇప్పుడు చెప్పలేను, తరువాత చెబుతాను అన్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అంటే ఈ క్వశ్చను మీద సరిగా ప్రిపేర్ అయి రాలేదని అర్థమవుతున్నది.

శ్రీ సి. వి. కె. రావు —హౌస్‌ని ఇట్లా ట్రీట్ చేస్తే ఎట్లా?

Sri A. Sriramulu :—Supplementing that point of order, here is a question which is a starred question, notice of which has been given long time back and we expect the hon. Ministers to come to the House fully prepared with the information that is sought in the question. Is it not a dereliction of duty on the part of the Ministers to refuse to give answers relevant to thequestion upheld by the hon. Speaker.

Mr. Speaker.— He has not refused to give.

శ్రీ జె వెంగళరావు:—ఎటువంటి రతుణాల కోసము బిల్లును చేస్తున్నారు అంటే సమాచారము లేదు, వారిని అడిగాము, తరువాత పెడతాను అన్నాను

శ్రీ సి వి కె రావు·—వారివద్ద దీనికి సంబంధించిన ఇన్ఫర్మేషను వుండక్కర లేదా? ప్రెస్ రిపోర్టర్స్, వారి ఇమ్యూనిటీస్‌కి సంబంధించిన దానిపైన డిఫరెంట్ యాంగిల్స్ నుంచి సప్లిమెంటరీలు వస్తాయి. దానికి సంబంధించిన సమాచారమును తీసుకురానక్కరలేదా? ఈ పద్ధతిలో అయితే మన వర్క్ అంతా క్రిపిల్ అవుతున్నది హౌస్‌ని డిస్‌రెస్పెక్ట్ చేసినట్లు అవుతుంది. పూర్తి సమాచారముతో రావాలనే దానిపైన తమరు రూలింగ్ యివ్వాలని కోరుతున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—నా పాయింట్ ఆఫ్ ఆర్డరుపైన రూలింగ్ ఇస్తూ ఈ క్వశ్చన్‌ని వాయిదా వేసి పూర్తి ఇన్ఫర్మేషనును సేకరించి రావాలని చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు·— ఇన్ఫర్మేషను యిస్తానని చెప్పాను కదా, వాయిదా దేనికి? ఇతర స్టేట్స్‌కి వ్రాశాము బిల్లు పెడతామని చెబుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—సప్లిమెంటరీని ఆన్సర్ చేయాలని తమరు స్పెసిఫిక్‌గా ఆదేశించారు నాదగ్గర ఇన్ఫర్మేషను లేదని వారు అన్నారు. ఇన్ఫర్మేషను సేకరించి ఈ సభకు తీసుకురావలసిన బాధ్యత వారి మీద వుంది.

శ్రీ జె. వెంగళరావు:—మీరు ఏమి ఆదేశించారో మీరు చెప్పాలి. ఆయన కాదుకదా.

Mr. Speaker,—He has promised to place the relevant material· I will call it on Monday or Tuesday.

POSTING OF GOVT EMPLOYEES IN THEIR RESPECTIVE DISTRICTS

22—

*4745 Q.— Sri Nallapareddi Sreenivasulreddi :— Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government have decided that the employees working in all departments of the Government of Andhra Pradesh should not be posted in their respective districts;

(b) if so, whether this decision is applicable to the Non-gazetted Supervisors working in the Irrigation (P. W. D.) Department also ; and

(c) whether it is not in controvention to the six point formula?

Sri J Vengal Rao —(a) No, Sir, this decision is applicable only in respect of Gazetted Officers

(b) No, Sir.

(c) No, Sir

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:-అధ్యక్షా, సూపర్ వైజర్స్‌ని ఏ జిల్లాకు చెందిన వారిని ఆ జిల్లాలో వేయకుండా ప్రక్క జిల్లాలో వేస్తున్నారు. ముఖ్య మంత్రిగారు చెప్పేది చాలా పొరపాటుగా ఉంది. స్పెసిఫిక్ ఇన్‌స్టెన్స్ చెప్పగలను. ఏ జిల్లాకు చెందిన సూపర్ వైజర్స్‌ని ఆ జిల్లాలో వేయకపోతే ఎంతవరకు న్యాయముగా వుంటుంది?

శ్రీ జె వెంగళరావు:— ఏ జిల్లాకు ఆ జిల్లా సూపర్ వైజరును వేయకూడదనే నిషేధము ఏమి లేదు. వేయకూడదని ప్రభుత్వ ఆర్డర్స్ ఏమి లేవు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఇర్రిగేషన్‌కి సంబంధించిన సర్కిల్‌లో 3,4 జిల్లాలు వుంటాయి ఆ సర్కిల్‌లో చేస్తున్నారు ఆ జిల్లాలో వేయడానికి నిరాకరిస్తున్నారనేది ఒప్పుకొంటారా?

శ్రీ జె. వెంగళరావు:— ఆ జిల్లాలో వేయకూడదని నిషేధము ఏమి లేదు ఇతర చోట్ల వేస్తే వేయకూడదని నిషేధము ఏమి లేదు.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—ఓరల్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా? ఏ 8-40 a. m.
జిల్లాలో వారిని ఆ జిల్లాలో వేయడం లేదు.

శ్రీ జె వెంగళరావు :—అటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వలేదు.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :—అలా వేయడం లేదని నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—సర్కిల్‌కు వేయవచ్చునన్నారు. District is also a circle ; therefore he says there is no decision to that effect.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి :-అసలు జరగటంలేదని నేను చెబుతున్నాను

శ్రీ జె. వెంగళరావు :—ఆ జిల్లాలో వేయకూడదని గవర్నమెంటు ఆర్డర్ లేదు.

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి :-కాని వేయడంలేదని నేను చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—There is no such direction.

శ్రీ డి. రాజగోపాల రెడ్డి (దర్శి) :—ఇంతకుముందు ఇటువంటి జి. ఓ. వుందని, స్వంత జిల్లాలో వేయకూడదని ఖచ్చితంగా సూపరింటెండింగ్ ఇంజినీరు చెప్పిన తరువాత వారిని వేరే జిల్లాలకు వేస్తున్నారు. అటువంటి జి. ఓ. వుంటే

క్యాన్సిల్ చేసి సిక్స్ పాయింట్ ఫార్ములాకు విరుద్ధంగా లేకుండా చేయాలనే నిర్ణయం తీసుకుంటారా ?

శ్రీ జె. వెంగళరావు .— ప్రభుత్వం అటువంటి జి. ఓ. ఇవ్వలేదు.

శ్రీ డి. రాజగోపాలరెడ్డి :— అటువంటి జి. ఓ. వుంది, దాని ప్రకారం చేస్తున్నామని సూపరెంటెండింగ్ ఇంజనీర్ అంటున్నారు. ముఖ్యమంత్రిగారు లేదని అంటున్నారు.

శ్రీ జె. వెంగళరావు .—సూపరెంటెండింగ్ ఇంజనీరుకు సర్కిల్‌లో వేసే పవర్స్ వున్నాయి

శ్రీ టి. రాజశేఖరరెడ్డి (అలంపూర్) — జి. ఓ. వుందంటున్నారు. ఇది పరిశీలిస్తారా ?

Sri A Sriramulu :— The Chief Minister said that the restriction applies to gazetted officers It is no doubt true but since decades the post of Tahsildar though a gazetted one was confined to the district. Will the Government examine whether the old practice of posting Tahsildars in their districts can be revived?

శ్రీ జె. వెంగళరావు .— ఈ డెసిషన్ ప్రెసిడెంట్ రూల్ టైమ్‌లో ఎడ్వైజర్స్ టైములో ఈ ఆర్డర్ ఇచ్చి వేశారు తహసిల్దారు ఎగ్జిక్యూటివ్ సైడ్ వున్నవారు కాకుండా కాలేజీ లెక్చరర్స్ పోస్టులు వేయకూడదని వచ్చింది. గవర్నమెంటు ఆలోచనలో వుంది. అది ఎడ్వైజర్సు డిసిషన్ తీసుకుని ఆర్డరు వేశారు.

Sir A Sriramulu — In respect of Tahsildars I understand almost all the Collectors have recommended to the Government that the post of Tahsildar can be a post of the district because the person manning that post requires a great deal of local acquaintance and so he need not be sent to other districts Is that proposal under consideration?

శ్రీ జె. వెంగళరావు .— ఇప్పుడు గవర్నమెంటు కన్సిడరేషన్‌లో లేదు.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— ఏ జిల్లా అధికారులు ఆ జిల్లాలో వుండటం వల్ల వారు రాజకీయనాయకుల మాదిరి అయి ఏ పనులు కాకుండా పెద్ద ఆటంకంగా వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ జె. వెంగళరావు :— అది కూడా వచ్చిన మాట నిజమే.

MULKI CERTIFICATES FOR THE SPECIAL QUALIFYING TEST

23—

* 4795(J) Q.—Sri A. Sreeramulu :—Will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Collector, Hyderabad is insisting on production of Mulki Certificates from candidates selected in the special qualifying test held in 1973 ; and

(b) if so, whether this is in order ?

Sri J Vengal Rao —(a) Though the candidates selected in the Special Qualifying Test were informed earleir that their selections were subject to the production of the Mulki Certificate, that condition was not insisted upon after the issue of instructions in Government Memo No 289/Ser A/73-2, General Administration (Services A) Department, dated 28th March, 1974

(b) Does not arise

Sri A Sriramulu :— I am glad the Collector did not insist on that But why the Collector should make a mention of Mulki rule at all When there was a judgment of the Supreme Court and the judgment was clear that it does not apply, why the Collector should still insist-because these bureaucrats have a special tendency of creating tensions in the State Both the agitations were largely due to bureaucratic mishandling of service matters Why this Collector insisted on that ?

శ్రీ జె వెంగళరావు — గవర్నమెంటు ఆర్డరు వెళ్లిన తరువాత ఇన్‌సిస్ట్ చేయడంలేదు చేయటానికి వీలులేదని ఆర్డరు వేశాము ఆయన ఇంప్లిమెంట్ చేశారు.

Sri A Sriramulu — I understand, was it necessary on the part of the Government to direct this Collector when things are very clear

Mr. Speaker — Probably the District Collector was not aware

శ్రీ జె. వెంగళరావు — అప్పుడు ముల్కీ రూల్స్ ఎన్‌ఫోర్సులో వున్నాయి ఆయన చేశాడు. అలా చేయటం సరికాదు, ఇన్‌సిస్టు చేయకూడదు అంటే మానేశాడు

Sri A Sriramulu — At least these officers will have to be properly advised, otherwise in future there will be numerous problems created by them.

శ్రీ జె. వెంగళరావు .— తరువాత జనరల్ ఇన్‌స్ట్రక్షన్స్ వెళ్లాయి. ఎవరు చేయడంలేదు

Sri C V. K Rao — Is not a fact that the Mulki rule is brought by the backdoor process in the guise of a local candidate

శ్రీ జె. వెంగళరావు .— దానికి దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ సి వి.కె. రావు — దానికి దీనికి కాకపోతే దేనికి దేనికి సంబంధం వుంటుంది?

శ్రీ జె. వెంగళరావు.— హైదరాబాదు కలెక్టరు విషయం అడిగితే చెప్పాను. ఆ కాండిడేట్ విషయం అన్నమాట.

శ్రీ సి. వి. కె. రావు:— ముల్కీ, లోకల్ కాండిడేట్ ఒకటే కాబట్టి ఉద్యోగులు చదువుకున్నవారు కనుక అడుగుతున్నారు. దానికి దీనికి సంబంధం వుందంటున్నారు దానికి ఏమి చెబుతారు?

శ్రీ జె. వెంగళరావు:— సంబంధం లేదని అంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం:—ముల్కీ రూల్స్ అమలులో లేవని అంటున్నారు. నాలుగు సంవత్సరాల రెసిడెన్షియల్ సర్టిఫికెట్ కావాలని ఇన్‌సిస్టు చేస్తున్నారా?

శ్రీ జె. వెంగళరావు:— ప్రత్యేక ప్రశ్న వేయండి.

CENTRAL SEED FARM AT ASWARAOPET

24—

*4892 Q.—Sri Chekuri Kasaiah (Palwancha.) —Will the Minister for Agriculture be pleased to state.

(a) when the Central Seed Farm was established at Aswaraopet in Khammam district ,

(b) number of acres of land allotted to the seed farm,

(c) the amount allotted by the Government of India for this seed farm;

(d) the amount so far spent to reclaim the land and extent of reclamation completed;

(e) number of employees and daily wage workers engaged on this farm ; and

(f) the minimum wage being paid to labourers engaged on the farm?

The Minister for Agriculture (Sri J. Chokka Rao) :— (a) The Central Seed Farm was established in Annaswaraopet on 19-11-1972.

(b) An extent of 6,000 acres was allotted to the seed farm.

(c) Capital expenditure envisaged on this Project is Rs 66 40 lakhs.

(d) An amount of Rs 5 15 lakhs was incurred on the reclamation and clearance of the land to the extent of 919 acres.

(e) There are at present 23 regular employees. The number of workers employed on daily wages ranges from 100 to 150 depending upon the work from time to time and in peak seasons it touches upto 200 daily paid workers.

(f) At present the man labourer is paid Rs.2 75 and the woman labourer is paid Rs.2.25 per day

(ఎ) అశ్వారావు పేటలో కేంద్రవిత్తనముల క్షేత్రం 19-11-1972 న సంవత్సరమున స్థాపించబడెను

(బి) ఈ కేంద్రానికి 6 వేల ఎకరాల భూమి కేటాయించబడింది

(సి) ఈ ప్రాజెక్టుకు 66 లక్షల 40 వేలు పెట్టుబడి వ్యయం శాంక్షన్ చేయబడింది.

(డి) 5 లక్షల 15 వేలు ఖర్చు చేయబడింది. ఇంతవరకు 919 ఎకరాల విస్తీర్ణం గల భూమి సేద్యం చేయబడింది ప్రస్తుతం 23 మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారు. రోజువారి వేతనాలపై నియోగింపబడేవారి సంఖ్య అప్పుడప్పుడు పనిని బట్టి 100 నుండి 150 వరకు, పని ఎక్కువ కాలంలో వారి సంఖ్య 200 వరకూ ఉంటుంది.

ఎఫ్ ప్రస్తుతం పురుషులకు రోజు కొక్కంటికి రు. 2.75 పై. లు, స్త్రీకి రు 2 25 పై.లు చెల్లించబడుతున్నది

శ్రీ ఎ శ్రీరాములు —సీడ్ ఫారమ్‌కు 6 వేల ఎకరాలు ఇచ్చినట్లు అందులో 919 ఎకరాలు మాత్రమే రిక్లెయిమ్ చేసినట్లు మంత్రిగారు చెప్పారు ఎందుకు ఇంత తక్కువ విస్తీర్ణం రిక్లెమ్ చేయబడింది? దాని ద్వారా ప్రభుత్వానికి లాభమా, నష్టమా ? లాభమైతే ఎంత, నష్టమైతే ఎంత ?

శ్రీ జె. చొక్కారావు:—మన స్టేటులో ఫారమ్‌కు కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 6 వేలు ఎకరాలు ఇవ్వటానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నది. 73 జూన్‌లో వేయి ఎకరాలు, 74 లో 1500, 75 లో 1500, 76 లో 1000 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించి ఇంతవరకూ వారికి హ్యాండోవర్ చేసింది 2274 ఎకరాలు. దానిలో వారు సేద్యంలోకి తెచ్చినది 918 ఎకరాలు. ఇది మన స్టేటుకు సంబంధించిందికాదు కార్పొరేషన్‌కు సంబంధించింది

శ్రీ సి వి కె. రావు:—మగవారికి ఆడవారికంటే హెచ్చు వేతనం ఇస్తున్నారు చాలని వేతనాలు ఇస్తున్నారు కనుక అది పెంచుతారా ?

శ్రీ జె చొక్కారావు:—ఆ సీడ్ ఫారమ్ స్టేటు గవర్నమెంటు కంట్రోలులో లేదు. దీనికి మినిమం వేజెస్‌కు సంబంధం లేదు లోకల్ రేట్స్ బట్టి మినిమం వేజెస్ అమలు జరుపుతూవుంటారు. దీనిని నేను చూస్తాను

శ్రీ సి వి. కె రావు·—మినిమం వేజస్ అంటే ఇంతకు తగ్గకుండ వుండాలి అని కాని కూలీలను చంపమని కాదు ఒక పూట భోజనం చేయటానికి కూడా సరిపోనిది మినిమం వేజస్ కాదు. ఇది కేంద్ర ప్రభుత్వ వ్యవహార మయితే మన ప్రభుత్వం జోక్యం కల్గించుకుని వారికి వేతనాలు హెచ్చు చేస్తుందా ?

(సమాధానం లేదు.)

శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు) —విత్తనాల కేంద్రాన్ని అభివృద్ధి చేయడం కోసం వున్న వాటర్ సోర్స్ ఏమిటి ? ఇప్పటి వరకు అక్కడ ఏ ఏ

వి_త్తనాలు ఉత్పత్తి చేయబడ్డాయి ? ఎంత పంపిణి చేయబడ్డాయి ? ఎంత ఉత్పత్తి జరిగింది ?

8-50 a. m. శ్రీ జె చొక్కారావు :—బోర్ వెల్స్ వేసి నీరు తీసుకుని సేద్యం చేస్తున్నారు. పెసర 69క్వింటాల్స్, అరుణ ఆముదం 51 క్వింటాల్స్, అలిసందలు 38 క్వింటాల్స్, ప్రొద్దుతిరుగుడు పువ్వు 51 క్వింటాల్స్ వి_త్తనం పండించారు

శ్రీ పి శ్రీరామమూర్తి (నాగరికటకం).—రోజుకు మగవారికి 2 75 ఆడవారికి 2 25 కూలి రేటు యిస్తున్నామని చెప్పారు వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం ఎంత? వారితో రోజుకు ఎన్నిగంటలు పని చేయిస్తున్నారు ?

శ్రీ జె. చొక్కారావు :—మినిమం వేజెస్ ప్రశ్న దీనిలో వుత్పన్నం గాదని చెప్పాను.

శ్రీ పి. శ్రీరామమూర్తి :—ప్రభుత్వం ఎంత నిర్ణయంచేసింది, వారు ఎన్ని గంటలు పనిచేయాలి ? మీరు యిస్తున్నది సరిపోతుందా ?

శ్రీ జె. చొక్కారావు —దానికి లేబరు మినిష్టరుగారు సమాధానం చెప్పాలి.

శ్రీ సి వి కె. రావు :—ఆ ప్రశ్నకు సరైన సమాధానము యివ్వకపోతే ఎట్లా ?

శ్రీ పి. శ్రీరామమూర్తి .—కేబినెట్ మినిష్టరుగా ఆయనకు అన్ని విషయాలు తెలిసివుండాలి. లేబరు మినిష్టరును అడుగాలంటే మరి ప్రత్యేకంగా ఒకసారి యీ ప్రశ్నను వేయవలసి వుంటుంది. వేతనం ఎంత అనేది అడిగాను, దానికి సమాధానం చెప్పాలి

Mr. Speaker :—He is not able to say.

శ్రీ సి. హెచ్ పరశురామనాయుడు (పార్వతీపురం) —ఈ ఫార్మను ప్రారంభం చేసి మూడు సంవత్సరాలు అయింది. 6 వేల ఎకరాల టార్గెటు పెట్టారు, మూడు ఏండ్లలో 900 ఎకరాలు ప్రోగ్రెస్ అంటే చాలా ఆలస్యం జరిగింది, దానికి కారణం ఏమిటి ? తొందరగా చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా ?

శ్రీ జె చొక్కారావు :—దీని విషయము రాష్ట్ర ప్రభుత్వము కేంద్రాన్ని ఎన్నోసార్లు కోరింది. రాష్ట్ర ప్రభుత్వ వుద్యోగిని ఫార్మ సూపరింటెండెంటుగా తీసుకోవాలని కోరాము. అంతేగాకుండా రాష్ట్రములో స్టేటు సీడ్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. దీనికి ఆ క్షేత్రాన్ని అప్పగించాలని కేంద్రానికి చెప్పడం జరిగింది. ఆ కార్పొరేషన్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాటా, కేంద్ర ప్రభుత్వ వాటా, రైతుల వాటా వుండాలనే విషయం పరిశీలనలో వుంది. రెండు వారాలకు పూర్వము వ్యవసాయశాఖ కార్యదర్శి ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపారు

ఈ కార్పొరేషన్‌కు ఆ క్షేత్రాన్ని అప్పగిస్తామనే మాటగా వారు అక్కడ చెప్పడం జరిగింది. అది మన కార్పొరేషన్ స్వాధీనము అయినతరువాత ఫలితం తొందరగా రావడానికి ప్రయత్నం చేయడం అవుతుంది

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్) —900 ఎకరాలలో కాస్త అయిందని చెప్పారు, మొత్తం ప్రొడక్షన్ 220 క్వింటాల్స్ అయింది, 80 లక్షలు ఖర్చుపెట్టారు. ప్రభుత్వ వ్యవస్థలో వున్నది ఆవిధంగా వుంటే రైతులవద్ద గుంజి గుంజి వసూలు చేస్తున్నారుగదా, దీనికి సమాధానం ఏమి చెబుతారు? ఇది బిజినెస్ కన్సర్నా? నో ప్రాఫిట్ నో లాస్ బేసిస్ మీద నడుస్తున్నదా?

శ్రీ జె. చొక్కారావు :—మొదట అడవిప్రాంతంగా వుండింది, దానిని స్వాధీనం చేసుకొని లెవల్ చేసి బోర్స్ వేసి నీటి వసతి కల్పించుకుని చేయడము అయింది. కొంత మందకొడితనంగా నడుస్తున్నదని ప్రభుత్వం గుర్తించి కేంద్ర ప్రభుత్వం, సీడ్స్ ఫార్మ్ అధికారులతో చర్చించి యిది సరిగా నిర్వహించబడడం లేదని స్టేటు సీడ్స్ ఫార్మ్ కార్పొరేషన్ ఆధీనములోకి యివ్వాలని కేంద్ర ప్రభుత్వముతో సంప్రదింపులు జరుపుతున్నాము.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు —ఈ ఫార్మ్‌లో మినిమం వేజెస్ యాక్టును వయలేట్ చేశారని మినిస్టరుగారు చెప్పే ఫ్యాక్ట్సునుబట్టి తెలుస్తున్నది. లేబరు మినిస్టరుగారికి రెఫర్ చేయవలసిన అవసరం లేదు సెంట్రల్ గవర్నమెంటు అయినాసరే పర్సన్ ఆఫ్ ది యాక్టు కొరకు యిట్ యీజ్ ఎ పర్సన్. వారు వయలేట్ చేయడం అనేది బ్యాడ్ ఎగ్జాంపుల్. అటువంటిది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అవసరం, అలా తీసుకుంటారా?

శ్రీ జె. చొక్కారావు :—వయలెట్ చేశారని చెప్పడం సమంజసముగాదు. మినిమం వేజెస్ యాక్టు ఒక్కొక్క ఏరియాలో ఒక్కొక్క విధంగా వుంది, ఆ యాక్టును వయలెట్ చేశారని గౌరవ సభ్యులు చెప్పడంగాని ప్రభుత్వ పక్షాన చెప్పడంగాని సరైనదిగాదు.

శ్రీ వి. బి తిరుమలయ్య (వికారాబాద్) :—మనము విదేశాల నుండి విత్తనం తెప్పించుకుంటున్నాం మూడు సంవత్సరాలు అయింది, దానివల్ల లాభ నష్టం ఏమిటో చెప్పకుండా మంత్రిగారు ఎగవేస్తున్నారు. దానిని చెప్పాలని కోరుతున్నాను

శ్రీ జె. చొక్కారావు :—దానిగురించి యిదివరకే సమాధానం చెప్పాను

## SHIFTING OF OFFICE OF NATIONAL SEEDS CORPORATION FROM VIJAYAWADA

25—

*47 2 Q—Sri D. Krishna Reddy (put by Sri N. Srinivasulu Reddy):—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Government are aware that the office of the National Seeds Corporation at Vijayawada is being shifted to some other place,

(b) if so, the reasons therefor; and

(c) whether the state Government will prevail on the Central Govt. not to shift the said Corporation from Vijayawada in view of the Central location and also for its agricultural importance?

Sri J Chokka Rao .—(a) On enquiry, the National Seeds Corporation informed that there was a proposal some time back to shift the office from Vijayawada to Hyderabad Government were not informed officially about this proposal.

(b) The following are the reasons put forth by the National Seeds Corporation.

(1) With the expansion of activities of the National Seeds Corporation, it has become necessary to have close liason with the Department of Agriculture.

(2) To maintain close contact with Seed Certification Agency and All India Coordinated Projects of Rice and Sorghum and A.P. Agricultural University and also with the Headquarters Office, New Delhi.

(c) The matter was immediatly taken up by the Chief Minister with the Union Minister for Agriculture and as a result the Government of India reexamined the issue in consultation with the National Seeds Corporation and decided to retain the Regional Ocffie at Vijayawada

(ఎ) దర్యాప్తు చేసిన మీదట జాతీయ విత్తనాల కార్పొరేషన్ కొంత కాలం క్రిందట కార్యాలయాన్ని విజయవాడ నుండి హైదరాబాదుకు మార్చాలనే సంకల్పం వుండేదని తెలియపరిచింది.

(బి) జాతీయ విత్తనాల కార్పోరేషన్ యీ దిగువ తెలిపిన కారణాలు తెలియజేసింది:

1. జాతీయ విత్తనాల కార్పోరేషను కార్యకలాపాల విస్తరణ దృష్ట్యా వ్యవసాయ శాఖతో సన్నిహిత సంబంధం కలిగి వుండటం.

2. విత్తనాల సర్టిఫికేషను ఏజెన్సీతోను, బియ్యం, జొన్నలకు సంబంధించిన అఖిలభారత సమన్వయ ప్రాజక్టులతోనూ, ఆంధ్ర ప్రదేశ వ్యవసాయ విశ్వవిద్యాలయముతోను, క్రొత్త ఢిల్లీలోని ప్రధాన కార్యస్థానపు కార్యాలయముతో కూడా సన్నిహిత సంబంధం కలిగివుండటం

(సి) ముఖ్యమంత్రిగారు యీ విషయాన్ని గురించి వెంటనే కేంద్ర వ్యవసాయ మంత్రితో సంప్రదించారు. దాని ఫలితంగా భారత ప్రభుత్వం, జాతీయ

విత్తనాల కార్పొరేషనుతో సంప్రదించి ఈ విషయాన్ని తిరిగి పరిశీలించిన మీదట విజయవాడలోనే ప్రాంతీయ కార్యాలయాన్ని కొనసాగించాలని నిర్ణయించింది

శ్రీ సి. వి. కె. రావు :—విజయవాడలో ప్రాంతీయ కార్యాలయము అన్నారు, అది స్పష్టంగా అర్థం కాలేదు నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ యితర ప్రాంతాలకు షిఫ్టు చేయాలనే ప్రపోజలు వుండినదా ? ముఖ్యమంత్రిగారు జోక్యం కలుగజేసుకొని విజయవాడలో వుంచాలని అనుకుంటారా ? లేకపోతే బ్రాంచి పెట్టాలని అనుకుంటున్నారా ?

శ్రీ జె. చొక్కారావు —ఉన్న బ్రాంచీని వుంచేలా నిర్ణయం జరిగింది

RESEARCH SCHEME ON DRY FARMING

26—

*5354 Q Sri M Nagi Reddy (Put by N Srinivasul Reddy) :— Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the Indian Council of Agricultural Research propose to start a Research Scheme on 'Dry Farming' in Ananthapur district;

(b) if so, when, and

(c) whether the details of the scheme will be placed on the Table of the House ?

Sri J Chokka Rao :—(a) The Indian Council of Agricultual Reseach has already sanctioned a Center under "All India Coordinate Research project for Dryland Agriculture at Agricultural Research Station, (DF) Ananthapur "

(b) This scheme is functioning from October, 1970.

(c) This details of the scheme are placed on the Table of the House.

DETAILS OF THE INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH SCHEME

PLACED ON THE TABLE OF THE HOUSE ANSWER 'C' TO L. A. Q. NO. 5354 (STARRED)

DETAILS OF THE ALL INDIA COORDINATED RESEARCH PROJECT FOR DRYLAND AGRICULTURE AT ANANTAPUR

The All India Coordinated Research Project for Dryland Agriculture is in progress at Agricultural Research Station (Dry Farming) Anantapur since 1970 with the objectives of developing a suitable technology for dryland farming.

A OBJECTIVES —

The following are the objectives of the Project

1 Assessment of different crops for their ability to utilise the available soils moisture.

2 Studies on the possibilities of crop substitution and elasticity in the use of crop resourcss so as to arrive at the most suitable and remunenative crop for the drylands.

3 Studies to arrive at the best crop sequence, relay cropping pattern or crop mixture so as to maximise the returns from a unit area

4. Studies on crop geometry to arrive at the optimum plant density for maximising yield

5 Fertiliser use in dryland agriculture

6 Studies on mulching practice in drylands to assess its effects on soils mositure conservation, soil physical properties and crop yield

7. Studies on effects of deep tillage to increase water intake rate and moisture storage capacity of soil and the efficiency of stored moisture for crop production.

8. Studies on techniques of water harvesting from interplots as well as water shed

B. STAFF.—

The sanctioned staff for the Centre at Anantapur are given below·—

| S No. | Designation | No of posts. | |
|---|---|---|---|
| (1) | (2) | (3) | |
| 1. | Chief Scientist (1100-1400) | 1 | |
| 2. | Agronomist (700-1250) | 1 | |
| 3. | Agricultural Engineer (700-50-1250) | 1 | *For 1970-71 posts |
| 4. | Soil Physicist (700-50-1250) | 1 | have been provided |
| 5. | Plant Breeder (700-50-1250) | 1 | for 6 months only. |
| | | | The post of Senior |
| 6. | Senior Research Assistant (325-15-475-20-575) * | 4 | Research Assistants |
| 7. | Senior Metrolotigical Assistant (325-15-475-20-575) * | 1 | (2) Laboratory - Attendant (1) |
| 8 | Research Fellows (Rs. 300/- consolidated.) | 4 | Fieldman (1) Peon (1) and |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 9 | Overseer (150-5-175-6-205-EB-7-240 | 1 | Research Fellow have been included from 1971-72 |
| 10. | Mechanic (150-5-175-6-205-EB-7-240) | 1 | |
| 11. | Fieldman (110-3-131-1-156-EB-4-175)* | 4 | |
| 12 | Laboratory Attendent (75-1-85-2-95)* | 4 | |
| 13 | Head Clerk (210-10-290-15-320-EB-15-425) | 1 | |
| 14 | Typist (110-3-131-4-144-EB-175-5-180) | 1 | |
| 15 | Stenographer (210-10-270-15-300-EB-15-20-530) | 1 | |
| 16 | Store-keeper (110-3-131-4-155-EB-4-175-5-180) | 1 | |
| 17 | Tractor Driver (110-189) | 1 | |
| 18 | Peons (70-1-80-EB-1-85) | 2 | |

C FINANCIAL IMPLICATIONS —

The financial estimates as sanctioned for the scheme for the period 1970-71 to 1973-74 are given below;—

| | Rs in lakhs |
|---|---|
| Pay and allowance | 5 07 |
| Travelling Allowances . | 0 19 |
| Lab. contingencies. .. | 0 58 |
| Cultivation charges | 0 55 |
| Miscellaneous contingencies | 0 19 |
| Non-Recurring equipment | 0 20 |
| Total Rs. | 6 78 |

---

(ఎ) భారత వ్యవసాయ పరిశోధన మండలి అనంతపురములోని వ్యవసాయ పరిశోధన కేంద్రములో అఖిల భారత మెట్ట సాగు సమన్వయీకృత పరిశోధన ప్రాజెక్టు క్రింద యిదివరకే ఒక కేంద్రాన్ని మంజూరు చేసింది

(బి) ఈ పథకము 1970 అక్టోబరు నుండి పని చేస్తున్నది

(సి) పథకము వివరాలు సభా సమక్షములో వుంచబడ్డాయి.

శ్రీ అనంత వెంకటరెడ్డి (అనంతపూర్) :—అధ్యక్షా, ఆ డ్రైఫార్మ్ రైతులకు ఉపయోగపడేట్లు ప్రభుత్వం ఆదేశాలు యిస్తుందా?

శ్రీ జె. చొక్కారావు :—రైతులకు ఉపయోగపడలేదు అంటే యిదివరకు ఆ కేంద్రములో ఏవైతే పరిశోధనలు చేశారో వాటివల్ల కొన్ని ఫలితాలు వచ్చి నట్లు మాకు రుజువు అవుతున్నది ఎక్కువ పరిశోధనలు జరిపి ఎక్కువ ఫలితాలు రావడానికి యింకా కొంత కాలం పడుతుంది. ఇప్పటికి పరిశోధనలవల్ల వచ్చిన ఫలితాలవల్ల సజ్జ హెచ్ 3 అనే దానికి వర్షాలు ఆలస్యముగా వచ్చినా సెప్టెంబరులో కూడా యీ విత్తనాలు వేసినా కొంత మంచి పంట వస్తుందని ఫలితాలు కూడా
9-00 a.m. కనబడినవి. మొదట వర్షాలు పడి పంట వేసిన తరువాత వర్షాలు లేక తరువాత వర్షాలు పడినా-పోత పువ్వు సమయములో పడినా, మంచి పంట వస్తుందని ఫలితాలు కనబడినవి. అలాగే వేరుశనగ బదులు లేట్‌గా సేద్యం చేయడానికి పొద్దుతిరుగుడు విత్తనం వేశినా ఫలితాలు బాగా ఉన్నాయి. 1972-73 లో వర్షాలు తక్కువగా ఉన్నప్పటికి మొదటి వర్షం నుంచి పెసర, పొద్దు తిరుగుడు పండించారు. ఫలితాలు బాగా ఉన్నాయి. జొన్న యస్ 12 బదులు జి 1 విత్తనం వేస్తే ఫలితాలు కూడా బాగానే ఉన్నాయి ధాన్యం పశుగ్రాసం కూడా ఫలితాలు ఎక్కువగా వచ్చాయి. ఇంకా ఎక్కువ ఫలితాలు తేవడానికి పరిశోధన చేయాలి.

శ్రీ సి. వి. కె. రావు :—యీ కో-ఆర్డినేటెడ్ రిసెర్చి ప్రాజక్టు ఇందులో ఉన్న అబ్జక్టివ్స్ ఏమిటో మంత్రిగారు ఎక్స్‌ప్లయిన్ చేయాలి. అబ్జక్టివ్ 4 ప్రకారంగా "Studies on crop gametry to arrive at the optimum plant density for maximising yield" అని ఉంది ఎంతవరకు ఇది సాధించారు? ఆ ఉద్దేశం కొంచెం విశదపరచాలి.

శ్రీ జె. చొక్కారావు :—దిగుబడి పెంచడానికి మొక్కకు మొక్కకు మధ్య ఎంత దూరం ఉండాలి, సాలుకు మధ్య వెడల్పు ఎంత, అనేది ఉంది. జతసాలు అనేది దగ్గరగా దగ్గరగా ఉంచితే 11 శాతం పంట పెరిగింది.

శ్రీ సి. వి. కె. రావు :—నేను అడిగింది ఒకటి వారు వేరే చెప్పారు. నేను నాలుగవ ఆ అబ్జక్టివ్ గురించి అడిగితే వారు మూడు గురించి చెప్పారు

శ్రీ జె. చొక్కారావు :—నాలుగు గురించే చెప్పాను.

శ్రీ సి. వి. కె. రావు :—వారు క్రాపు సిక్వెన్స్ గురించి చెప్పారు. నేను జామిట్రి గురించి అడిగాను.

మిస్టర్ స్పీకర్ :—అదంతా ఎవరికి అర్థంకాదు లెండి

శ్రీ డి. వెంకటేశం :— మంత్రిగారు అకాల వర్షాలున్నప్పటికి ఎక్కువ ఫలితాలు రావడానికి పరిశోధన చేస్తున్నారన్నారు యీ జాగ్రఫికల్ కండిషన్స్ ప్రకారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే ఫలితాలు బాగుంటాయో సర్వే ఎక్కడయినా చేశారా?

శ్రీ జె. చొక్కారావు :—రిసెర్చి దానికి సంబంధించినదే. వర్షాలు తక్కువగా వచ్చినా ఏ విత్తనం వేయాలనే దానికే యీ ప్రాజక్టు.

శ్రీ డి. వెంకటేశం :—రైతులకు తెలియపరచడానికి స్టాఫ్‌ను వేసి ఆయా ప్రాంతాలకు విత్తనాలు సరఫరా చేయిస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—ఫలితాలు చూచి ప్రతి సంవత్సరము రెండు వేల ఎకరాలు చొప్పున నాలుగు సంవత్సరాలు ఒక ప్రాంతం తీసుకుని పది ఎకరాలు ఉన్న రైతుకు విత్తనాలు కాని, ఎరువులుకాని ఫెస్టిసైడ్సు గాని సబ్‌సిడి ఇచ్చి ప్రతి సంవత్సరము మొదటి సంవత్సరం 50 శాతం రెండవ సంవత్సరం 25 శాతం చొప్పున ఇస్తూ వచ్చే సంవత్సరం రెండు వేల ఎకరాలు తీసుకుని యీ రకంగా ఎనిమిది వేల ఎకరాలు నాలుగు సంవత్సరాలలో ఆయా ప్రాంతాల ఫలితాలు చూస్తారు. పాలట్ ప్రాజక్టు ద్వారా ప్రత్యేక సిబ్బంది ద్వారా పనిచేస్తున్నారు.

శ్రీ పి రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) —పరిశోధనకు ఉన్న ఎక్స్‌టెన్షన్ స్టాఫ్ తక్కువగా ఉన్నారు. పంచాయితి రాజ్ క్రింద ఉన్న స్టాఫ్‌ను రిశర్చికి అటాచ్ చేస్తారా వారు రైతుల వద్దకు వెళ్లి చెప్పేటట్లుగా చూస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—యీ ప్రాజక్టు ఎక్స్‌టెన్షనుకే పంచాయితిరాజ్ సిబ్బంది కాని అగ్రికల్చరల్ డిపార్టుక్రింద ఉన్న సిబ్బంది కాని రిసర్చికి సంబంధించి కో-ఆర్డినేషన్ ద్వారా ఎక్కువ ఫలితాలు తేవడానికే ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ వై వెంకట్రావు (వేమూరు) :—డ్రై ఫార్మింగులో ఉన్న విధానాల వలన తక్కువ ఎరువులలో ఎక్కువ ఫలితాలు రావచ్చును. ఆ విధానాలు రైతులకు తెలియచేయడానికి యీ ఎక్స్‌టెన్షన్ ద్వారా ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జె. చొక్కారావు .—యీ ప్రాజక్టు ఏరియాలో సబ్‌సిడి ఇస్తున్నారు. ప్రాజక్టు లేని ప్రాంతాలలో కూడ డిపార్టుమెంటు సిబ్బందిగాని పంచాయితి సమితి సిబ్బందికాని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ వై. వెంకట్రావు :—డ్రై ఫార్మింగులో కొన్ని ప్రాక్టిసెస్ ఉన్నాయి. దానివల్ల తక్కువ ఎరువులతో ఎక్కువ ఫలితాలు వస్తున్నాయి రైతులకు యీ విషయం ఎక్స్‌టెన్షన్ ద్వారా తెలియచేస్తారా ?

శ్రీ జె చొక్కారావు :—తక్కువ ఎరువులతో ఎక్కువ ఫలితాలు వచ్చాయి. ఇరిగేటెడ్‌లో కూడ జిల్లాలో యీ సంవత్సరం చేశారు

శ్రీ బి బసప్ప (ఉరవకొండ) :—యీ విధానం రైతులకు ప్రచారం చేయడానికి బుక్‌లెట్స్ పంచి కరపత్రాల ద్వారా ప్రచారం చేయిస్తారా ?

శ్రీ జె చొక్కారావు —కరపత్రాల ద్వారాను, రేడియో ప్రసారం ద్వారాను ప్రచారం చేస్తున్నారు.

శ్రీ సి, హెచ్ పరశురామనాయుడు .—యీ ప్రాజక్టువలన సత్‌ఫలితాలు ఎక్కువగా ఉన్నాయనేది చాలా వరకూ తెలుసు. మా శ్రీకాకుళం వైజాగు జిల్లాలలో డ్రై ఏరియా ఉంది. అచటి వాతావరణము ప్రకారంగా ఆ ప్రాంతాలలో కూడ ఒక స్టేషను ఏర్పాటు చేసినట్లతే యీ డ్రై ఫార్మింగువలన సత్‌ఫలితాలు రావడానికి అవకాశాలు ఉన్నాయా లేదా అనేది రిశర్చి చేయిస్తారా ?

శ్రీ జె. చొక్కారావు:—రాష్ట్ర ప్రభుత్వం డ్రై ఫార్మింగు రిసర్చి స్టేషనులు ఎక్కువ చేయాలని ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు బాగా రావాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తూంది యీ వారంలో శ్రీ పిండేగారు వస్తున్నారు. యీ విషయాలు చర్చిస్తాము.

### DROUGHT STRICKEN AREA IN ANDHRA PRADESH

27—

*5545 Q—Smt J.Eshwari Bai (put by Sri N Srinivasul Reddy)—Will the Minister for Revenue be pleased to state

the number of districts and taluqs declared drought-stricken in Andhra and Telangana regions for the current year and the relief measures undertaken and the amounts sanctioned?

*The Minister for Revenue (Sri P. Narasa Reddy) —

No district or taluk either in Andhra or Telangana regions has been declared as drought stricken. Due to untimely and uneven south west monsoon rains, some areas of Srikakulam, Visakhapatnam and East Godavari districts of State were affected by drought A total amount of Rs 49 29 lakhs for Relief works, Rs. 10 50 lakhs for Drinking water, and Rs 17 00 lakhs for disbursment of Distress Taccavi loans has been sanctioned to Srikakulam, Visakhapatnam and East Godavari Districts Besides an amount of Rs. 23 71 lakhs for relief works and Rs 13 50 lakhs for provision of drinking water purposes has been authorised from the plan provisions of some Heads of Departments, for immediate execution of works with a view of providd urgent relief to the agricultural labourers affected in those areas.

9-10 a.m. Sri C V K Rao—At one stage I have got your notice that the information on a matter like that shall be put on the Floor of the House Some lakhs have been spent here and there If that is the position, it is better the Minister concerned gives us a note on that

Mr Speaker— Wherever it is necessary, it is made

Sri C V K. Rao—I crave your permission The Government is.

Mr Speaker—Normally the Minister decides either to place it on the Table of the House or answer it as far as possible.

Sri C V K. Rao—They want to avoid to furnish much information with the fear that they may be cornered Let them place on the Table of the House some note

Sri A. Sreeramulu—What is the basis on which an area is declared as drought affected area? Is it the rainfall? If it is the rainfall, how many inches? How does the Government proceed?

Sri P. Narasa Reddy.—There is no hard and fast rule about the drought affected areas Wherever rain is so insufficient that the seedlings will not come, when there is no dry crop at all and where there is no drinking water, there the Government fixes. There is no yardstick

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—అధ్యక్షా, మొన్న 25 వ తేదీన జరిగి నటువంటి నెల్లూరు జిల్లా పరిషత్తు సమావేశంలో డిస్ట్రిక్టు స్టాటిస్టికల్ ఆఫీసరుగారు ఒక రిపోర్టు పెట్టారు. ఈ సంవత్సరం 60% వర్షపాతం తగ్గిందని — అందువల్ల నాన్ డెల్టా ఏరియాలో ఉన్న పైరు అంతా ఎండిపోయిందని చెప్పారు కాబట్టి నెల్లూరు జిల్లా విషయం మంత్రిగారు ఏమి చెబుతారు ?

శ్రీ పి. నరసారెడ్డి —అధ్యక్ష మహాశయా, నెల్లూరు జిల్లాలో వర్షాభావం ఏమీ తగ్గినట్లు లేదు కోస్తల్ జిల్లాలలో అక్టోబరు 1974 లో యాక్చువల్ రెయిన్ ఫాల్ 250.3 మిల్లీమీటర్లు. నార్మల్ 184 ఉంటే 250. నవంబరులో 50 వచ్చింది. నార్మల్ 160 ఉండాలి. డిశంబరులో తగ్గిందనేమాట వాస్తవం. నెల్లూరు జిలాలో ఖరీఫ్ పంట ఫిబ్రవరి వరకు జరుగుతుంది. డిశంబరు, జనవరిలలో కొంత వర్షం తగ్గినందువల్ల ఇటువంటి అనుమానం వస్తుంది. కాని పంట దెబ్బతినలేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —నేను గవర్నమెంటు డాక్యుమెంట్సు చూసి చెబుతున్నాను ప్రతి మెంబరుకు రెవ్యూ పంపించారు. అధ్యక్షా, తమరు కూడా అందులో మెంబరు. ఆ రోజున తమరు వెళ్ళారో లేదో నాకు తెలియదు వారు ఇచ్చిన రెవ్యూలో క్లియర్ గా ఉంది— 60% తక్కువ ఉంది ఈ సంవత్సరం అని దీనివల్ల నాన్ డెల్టా ఏరియాలో మొలకొలుకుల సాగు ఎండిపోయింది ఫిల్టర్ పాయింట్సు క్రింద ఉన్నవి తప్ప. కాబట్టి మీరు కలెక్టరుగారికి ఫోసుచేసి రిపోర్టు తెప్పించుకుని, వెంటనే యాక్షను తీసుకోవచ్చు డ్రింకింగు వాటర్ కు కూడా ఇబ్బందిగా ఉన్నది. నేను జిల్లా స్థాయిలో ఉన్నటువంటి నివేదికను చెబుతున్నాను. మీరుకూడా వెంటనే ఆ నివేదిక తెప్పించుకుంటారా ?

శ్రీ పి. నరసారెడ్డి —డ్రింకింగువాటర్ సమస్య గురించి డబ్బు కొరతలేదు. **For drinking water, we have placed as much money as the Collectors required.** ఎక్కడ కొరత ఉంటే అక్కడ తక్షణమే చర్య తీసుకుంటారు. పంట దెబ్బతింది, అసలు పంట అక్కడ లేదంటే **Collector usually take immediate action on that. If it is not so, we will take necessary steps.**

శ్రీ పి. శ్రీరామమూర్తి :— శ్రీకాకుళం జిల్లాలో అక్టోబరు నెలలో బాగా వర్షాలు పడడం వాస్తవం మన ముఖ్యమంత్రిగారు కూడా ఆ జిల్లా పర్యటన చేయడం జరిగింది. అక్టోబరు నెలలో ట్రాన్స్‌ప్లాంటేషను చేస్తే డిశంబరులో కాప్ కట్ చేస్తే ఏ విధంగా పంట వస్తుందనే విషయం పరిశీలన చేసి ఇప్పుడు ఉన్న రిలీఫ్ మెజర్సును ఇంక్రీజు చేసి జిల్లాలో కరువు కాటకాలను తట్టుకునేట్లు చేస్తారా ?

(శ్రీ) పి నరసారెడ్డి —సాధారణంగా ఖరీఫ్ క్రాప్ కట్ చేసే సమయంలో We do not usually send grains for Fair Price Shops in that season. In February and March we shall supply. అలాంటి కొరత వచ్చినప్పుడు ఫెయిర్ ప్రయిస్ షాప్సుకు తగు మొత్తాలు పంపిస్తాము.

(శ్రీ) అనంత వెంకటరెడ్డి :—అనంతపురం జిల్లాలో అనంతపురం తాలూకా, కళ్యాణ దుర్గ్, రాయదుర్గం తాలూకాలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. 4 అణాలు, 3 అణాలు పంటలుకూడా పండలేదు. ఈ విషయం రెవిన్యూ మంత్రి గారికి, అగ్రికల్చరల్ మినిస్టరు గారికి ముఖ్యమంత్రిగారికి మా జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. కలెక్టరు రిపోర్టులు ఇప్పటికి వచ్చాయో లేవో తెలియదు. అని తెప్పించుకొని అక్కడి రైతులకు రెమిషను ఇచ్చే ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) పి నరసారెడ్డి ·— గౌరవ సభ్యులు చెప్పినది నిజమే. అక్కడికి వెళ్ళినప్పుడు వారు, ఇతర పెద్దలందరూ అక్కడ వుండే వాస్తవాలను చెప్పారు డ్రాట్ గా పరిగణించే స్థితిలేదు. It is no doubt true that the crops have been affected. But it cannot be said that the drought is prevailing

(శ్రీ) పి బసప్ప —నేను కలెక్టరుగారికి చెప్పడమే గాకుండా కళ్యాణదుర్గ్ రాయదుర్గం, ఉరవకొండ ప్రాంతమంతా చూపించాను అప్పుడు వారు ఇక్కడ కరువు ఉందని ఒప్పుకున్నారు ఇక్కడ కరువు పనులు, ఫెయిర్ ప్రయిస్ షాప్స పెట్టించడానికి కృషి చేస్తామని వారు అన్నారు. ఆ రిపోర్టు ఏ మైనా ప్రభుత్వానికి వచ్చిందా ? రాకపోతే దానిని తెప్పించుకొని అక్కడ సదుపాయాలు కల్పించేందుకు ప్రయత్నం చేస్తారా ?

P. Narsa Reddy.—Usually for dry crops we don't give remission కాని అక్కడ ప్రత్యేక పరిస్థితి ఉందని గౌరవసభ్యులు సెలవిచ్చినట్లు, there are some areas, wherein even dry crops have failed. The Collectors were asked to assest and send necessary information for taking action.

(శ్రీ) కె. (శ్రీ)హరినాయుడు :— అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో కొన్ని తాలూకాలలో నీటి బావులలో త్రాగేందుకు కూడా నీళ్లు లేవు. ఈ మధ్య రెవిన్యూ మంత్రిగారు వచ్చినప్పుడు వారికి చెప్పడం జరిగింది ఇప్పుడు డ్రింకింగ్ వాటరుకు డబ్బు యిస్తున్నారని మంత్రిగారు చెప్పారు. కాని కలెక్టరుగారిని అడిగితే డబ్బు లేదని అంటున్నారు కాబట్టి ఆ బావులన్నింటికి డబ్బు అలాట్ చేస్తారా ? నా నియోజక వర్గంలో కూడా త్రాగడానికి నీళ్లు లేవు, కాబట్టి ఆ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా డిక్లేర్ చేస్తారా ?

Sri P. Narsa Reddy.—The Collector, Chittoor has been directed to take up drinking water programme urgently. డబ్బు కొరత అనేది లేదు. వేరే ప్రోగ్రామ్స్ కొన్ని పనులు కల్పించాలి అంటే వాటి కొరకు ఎస్టిమేట్స్ తయారు చేయించాలి. దానికి అలస్యం అవుతుంది. డ్రింకింగు వాటరుకు డబ్బు కొరత ఉందంటే మేము శాంక్షను చేస్తాము.

శ్రీ డి వెంకటేశం — ప్రస్తుత సంవత్సరానికి ఆంధ్ర ఏరియాలో కాని తెలంగాణా ఏరియాలోకాని క్షామ ప్రాంతంగా ఏది పరిగణించలేదని అన్నారు. అక్టోబరు, నవంబరు మాసాలలో వర్షాలు పడ్డాయని అన్నారు ఖరీఫ్ సీజను అంటే ఎప్పుడు స్టార్ట్ అవుతుంది? అక్టోబరు నవంబర్‌లలో వర్షాలు పడితే ఖరీఫ్ సీజను అవుతుందా? అక్టోబరులో వర్షం పడింది అంటే – వర్షాపాతాన్ని ఆధారంగా చేసుకొని యార్డ్‌స్టిక్‌గా పరిగణిస్తారా? అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను బట్టి డ్రౌట్ ప్రాంతంగా డిక్లేర్ చేస్తారా? ఎప్పుడో వర్షం పడితే అది క్షామ ప్రాంతం కాదని అంటారా?

శ్రీ పి నరసారెడ్డి — డ్రౌట్ ప్రాంతంగా డిక్లేర్ చేయాలంటే నార్మల్ రెయిన్‌ఫాల్ 10%, 12% ఉంటే మేము కన్సిడర్ చేస్తాం If there is scarcity of drinking water I will sanction money సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసాలలో కుంభవర్షాలు కురిసి అన్ని టాంకులు నిండిపోయాయి జూన్‌లోకాని జూలైలోకాని వర్షాలు రాలేదు అది వాస్తవం దానివల్ల రైతాంగానికి కొంత ఇబ్బంది కలిగింది పంటలు దెబ్బతినవచ్చును. అంతవరకు అంగీకరించవచ్చు. కాని డ్రౌట్ అనడానికి వీలులేదు

శ్రీ పి. జనార్థనరెడ్డి — అధ్యక్షా, మంత్రిగారు అసలు ఇందుకు యార్డుస్టిక్స్ లేవని చెప్పారు. వర్షానికి వర్షానికి మధ్య రెండు మూడు నెలలు గావ్ వస్తే — మొత్తం క్రాప్ ఫెయిల్ అవుతుంది. క్రాప్ రెయిన్‌ఫాల్ మీద ఆధారపడి వుంటుంది. రైతులు గగ్గోలుపడిపోతున్నారు ఇప్పటికైనా మంత్రిగారు ఇందుకు కొంత యార్డుస్టిక్ ప్రిపేర్ చేయాలని కోరుతున్నాను. క్షామ ప్రాంతాలుగా డిక్లేర్ చేసే విషయంలో పొలిటికల్ ప్రెషర్స్ పని చేస్తున్న వేమోననిపిస్తున్నది. తెలంగాణా ప్రాంతం హుజూరాబాద్‌లో ఇప్పటికీ ఇబ్బందులు వున్నవి. కాబట్టి ఇందుకు కలెక్టర్స్‌పై ఆధారపడకుండా — డ్రాట్ రిలీఫ్ బోర్డు ఏర్పాటు చేయటానికి ప్రయత్నం చేస్తారా? 9 20 a.m.

శ్రీ పి నరసారెడ్డి :— ఇప్పటికే అనేక బోర్డ్స్ ఉన్నవి. మళ్లీ డ్రాట్ రిలీఫ్ బోర్డ్స్ అవసరం లేదు. The normal rainfall in Telangana region has been 540 M.M. as against 700 M·M from June to September. During October, for a normal expectancy of 57 M.M., we had a shower of 238 M.M. In November it was 10 M.M. డిశంబరులో లేదు.

How can we say there is drought in Telangana?

శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) .— అధ్యక్షా. అవసరమైనప్పుడు వర్షం లేకపోవటం, అవసరమైనప్పుడు ఎక్కువ వర్షం కురవటంవల్ల అది క్షామానికి ఎక్కువ దోహదం చేస్తున్నది ఈ లెక్కన పరిశీలన చేసి విశాఖజిల్లాను క్షామ ప్రాంతంగా ప్రకటించటానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి నరసారెడ్డి :— లేదండి.

శ్రీ వి. పాలవెల్లి :— అసలు మంత్రిగారు అక్కడి పరిస్థితులు తెప్పించుకొని ఆలోచన చేయండి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, తెలంగాణాలో ఎన్ని ప్రాంతాలు కరువు ప్రాంతాలుగా గమనించారు? కలెక్టర్స్‌నుండి ఏమి రిపోర్ట్స్ వచ్చాయి? ఎల్లారెడ్డి, మద్నూర్‌లో వర్షాలు లేకుండా ఉన్నవి. వాటి విషయంలో మీరు ఎంతవరకు ఆలోచించారు?

Sri. P. Narsa Reddy :—Except a few northern coastal districts. నార్తరన్ కోస్టల్ జిల్లాలలో తప్ప-మన స్టేటులో ఇంకెక్కడా కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేయలేదు. వేరే జిల్లాలలోకంటె నిజామాబాద్ జిల్లాలో వర్షాలు కొద్దిగా బాగానే వున్నవి మద్నూర్‌లో—few milli metres less than what was normal. It cannot be said..

Sri C. V K Rao :—Sir, East Godavari is here and he has not given any information about it

Mr. Speaker .—He has given everything.

RICH COPPER DEPOSITS AT AKIPOD RAJAMPET TALUK

28—

* 4953 Q—Smt K Prabhavathamma (Rajampet) :—Will the Minister for Excise be pleased to state:

(a) whether it is a fact that rich copper deposits are found near Primary Health Centre area of Akipod Rajampet taluk, Cuddapah district during geological servey,

(b) if so, whether the Government are taking up drilling operations there,

(c) what are the other places in our State where rich copper deposits are found, and

(d) what are the steps taken by the Government to deposit them?

The Minister for Excise (Sri V. Purushothama Reddy) :—

(a) No Sir.

(b) Does not arise.

(c) The main deposits of copper in Andhra Pradesh are of Agnigundala in Guntur District, Mailaram of Khammam District and Zangamrajupalle in Cuddapah District

(d) The Agnigundala Copper deposits have been handed over to the Hindustan Copper Limited for exploitation. The other deposits are in various stages of detailed proving.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్):— అధ్యక్షా, అగ్నిగుండాలలో ఎంతమంది పనిచేస్తున్నారు? అది ఎంతమంది పనిచేయటానికి ఉద్దేశించబడింది? అక్కడ లేబర్‌ను తక్కువ పెట్టటంవల్ల సరిగా పని జరగటంలేదనే సంగతి మంత్రి గారి దృష్టికి వచ్చిందా

శ్రీ వి పురుషోత్తమరెడ్డి.— అది సెంట్రల్ గవర్నమెంటుది. మనకు సంబంధించింది కాదు.

శ్రీ కె రంగదాసు :—అదీ సెంట్రల్ గవర్నమెంటుదె అయినంతమాత్రమున మనం పట్టించుకొనే అవసరం లేదా? మన రాష్ట్రానికి రావలసిన రాయల్టీకి నష్టం వచ్చే పరిస్థితి ఉన్నప్పుడు పట్టించుకోనక్కరలేదా?

శ్రీ వి పురుషోత్తమరెడ్డి: — అక్కడ కాపర్ తీయటంలేదు లెడ్ తీస్తున్నారు

శ్రీ కె. రంగదాసు :—కాపర్ మైన్స్ తీస్తున్నారు మేము అక్కడకు వెళ్ళి విచారిస్తే —ఆ మేనేజ్ మెంట్ వారు లేబరుకు సక్రమంగా ఫెసిలిటీస్ ఇవ్వటం లేదని, తగినంత లేబరును ఇవ్వటంలేదని, ఆ కారణంచేత అక్కడ పని కుంటుబడుతున్నదని, పని నెగ్ లెక్ట్ చేయబడుచున్నదని అక్కడివారు చెబుతుంటే-మన ప్రభుత్వంవారు ఏమి తెలియనట్లుగా ఉంటే ఎట్లా? అక్కడనుండి ఇన్ ఫర్ మేషిన్ తెప్పించుకొని మంత్రిగారు ఇకనైన తగిన శ్రద్ధ తీసుకొని దానిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి.— ఇంతకు ముందుకూడ శ్రద్ధ తీసుకొంటున్నాము. ఇపుడు మీరు మా దృష్టికి తీసుకు వచ్చిన దానినిబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటాము.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—అధ్యక్షా, ప్రభుత్వం ఏ ఏ ప్రాంతాలలో మినరల్ సర్వే చేయించారు? అక్కడ ఏమైన ఖనిజాలు దొరికేటట్లుగా రిపోర్ట్సు వచ్చాయా వస్తే ఆ రిపోర్ట్సు మాకు అందజేస్తారా?

శ్రీ వి పురుషోత్తమ రెడ్డి:—నేను చెప్పాను, కదా నేను చెప్పిన ఆ స్టేర్ లోనే ఉంది

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—కడపటి జిల్లాలో జగమారజావల్లిలో రాగి నిక్షేపాలు ఉన్నవని, చాలాకాలంగా దాని సర్వే జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇంకా అక్కడ ఫలితాలు అందనట్లు కనిపిస్తున్నది. అక్కడ ఏమి జరుగుతున్నదో చెప్పగలరా?

శ్రీ వి. పురుషోత్తమరెడ్డి:—అక్కడ కూడ ప్రయత్నం చేస్తాము

MINERAL SURVEY IN SRIKAKULAM DISTRICT

29—

*4978 Q — Sarvasri Ch Parasuram Naidu and P Sriramurthy — Will the Minister for Excise be Pleased to state

(a) whether a thorough mineral survey of Srikakulam District took place,

(b) whether there are considerable deposits of Mica, graphite, manganese etc. still to be explored in the district; and

(c) the steps the Government propose to take exploit the full mineral resources of the district?

Sri V Purushothama Reddy.— (a) No sir, Out of the total area of 8700 Sq. Km. of the District an area of 4495 Sq Km has been geologically mapped and the mineral potential evaluated.

(b) The total manganese ore available in the District would be about 0.6 million tonnes. Graphite and mica occurrences may not be economically workable.

The Geological Survey of India and the State Department of Mines and Geology are having their annual field programmes to investigate the mineral deposits of the District

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు·—అధ్యక్షా, సర్వే కొంత భాగము చేశామన్నారు. మిగతా ఏరియాకూడ సర్వే వేగంగా పూర్తిచేయటానికి ఏర్పాటు చేస్తారా? ఈ మాంగనీస్ అయినా పూర్తిగా ఎక్స్‌పోరు చేయడానికి యాక్షన్ తొందరగా తీసుకొంటారా?

శ్రీ వి పురుషోత్తమ రెడ్డి.— తీసుకొంటాము.

శ్రీ పి. శ్రీరామ్మూర్తి·—శ్రీకాకుళంజిల్లాలో మాంగనీస్ తప్ప గ్రాఫైట్ మైకా—ఎకనమికల్లి వర్కబుల్ కాదని మంత్రిగారు తెలియజేశారు కురుపాంలో రుబీ షైప్ అని మైకా ఉంది. అది కొంతవరకు మైనింగ్ చేయటం జరిగింది. కేసరి హిల్స్‌లో గ్రాఫైడ్ 95 పర్సెంట్ ఉంది కాబట్టి ప్రభుత్వం మరొకసారి పరిశీలన చేయించి అక్కడ ఉన్నటువంటి ఖనిజాలు బయటకు తీయటానికి ప్రయత్నం చేస్తారా?

9-30 a m శ్రీ వి పురుషోత్తమ రెడ్డి —కురుపాం మైకా యున్నది గాని ఉండవలసిన దాని కన్న తక్కువ గ్రేడ్ కాబట్టి వర్కబుల్ కాదని చెప్పాను.

శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—ఏరియా చెప్పారుగాని ఏ యే తాలూకాలో సర్వే జరిగింది. ఏ తాలూకాలో ఏమి దొరికింది?

శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి —అది లేదు.

LOCATION OF MEDIUM-SHIP–BUILDING YARD AT KAKINADA

30—

*5491 Q.— Sri Nallapareddi Srinivasul Reddi —Will the Minister for Fisheries and Ports be pleased to state

(a) whether a medium-ship-building yard willbe located at Kakinada under private sector,

(b) If so, when it will be completed;

(c) the names of the share holders,

(d) what is the capital investment,

(e) what is the production capacity; and

(f) the number of persons to whom employment facilities can be provided?

The Minister for Fisheries and Ports (Sri D. Muniswami).—(a) Yes Sir A boat building yard (Trawlers etc) is being set up under private sector by M/s East Coast Boat Builders and Engineers Limitted, in Kakinada,

(b) The company expects that it will be completed by June/July 1975 provided there is no hold-up in the supply of Cement and Electricity,

(c) The allotments of shares is reported to be still in process. As per the prospects of the firm, the names of the Directors are:

1 Sri D B. Parthasaradhi,
2. Sri V. Nanjappa,
3. Sri K P Ramsami,
4. Sri Raghavendra Singh,
5. Sri T.N Viswanatha Reddy,
6. Sri B V. Subramanyam,
7. Sri H Sambamurthy,
8. Sri A.W Delima,
9. Sri C H. Kelapan,
10. Sri G.V. Apparao

(d) The authorised share capitals of the firm is reported to be Rs. 25,00,000/—.

(e) The company is planning to build two to three medium vessels per annum besides small craft as per their version.

(f) Approximately 200

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఈ కంపెనీకి ఎటువంటి సహాకారం అందచేయబోతున్నారు? విద్యుచ్ఛక్తి విషయంలో, సిమెంటు సరఫరా విషయంలో ఇంకా అన్ని రకాలుగా ఏ రూపంలో వారికి సహాకారాలు అందజేయబోతున్నారు?

శ్రీ డి. మునుస్వామి:—ఇదివరకు ప్రభుత్వం వీరికి 9 ఎకరాలు 6 సెంట్స్ భూమి లీజ్‌గా యిచ్చినది. మిగతా విషయాలలోకూడ ప్రభుత్వం తోడ్పడడానికి సిద్ధంగా యున్నది.

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి.—ఇప్పుడు ఈ షిప్ బిల్డింగ్ యార్డే కాకుండా కాకినాడ పోర్టుకూడ డెవలప్ చేస్తామని వాగ్దానం చేయడం, ఇప్పుడు వెనక్కు పోవడంవల్ల కాకినాడలో పెట్టాల్సిన ఫర్టిలైజర్ ఫ్యాక్టరి, బ్రిటిష్ కొలాబరేషన్ వారుకూడ వెనక్కు వెళ్ళారు దానిని గురించి కేంద్రప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నారా?

శ్రీ డి. మునుస్వామి·—మన ఎదుట ఉన్న ప్రశ్న with regard to the private sect(r of East Coast Building. గౌరవ సభ్యులు కాకినాడ పోర్టు గురించి, ఫర్టిలైజర్ ఫాక్టరి గురించి అడిగారు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే చెప్పిస్తాను,

శ్రీ సి వి కె. రావు·—ప్రైవేటు సెక్టార్ లో షిప్ బిల్డింగ్ యార్డు కాకినాడలో కట్టాలని చూస్తున్నారు పెద్ద మనుష్యులకు రాజకీయాలకు సంబంధం యున్నదా? అక్కడ కాకినాడలో ప్రభుత్వ పక్షంలో షిప్ బిల్డింగ్ యార్డు యున్నదిగదా? దానిని అభివృద్ధి చేయాలనే దృక్పథం ప్రభుత్వానికి ఎందుకు లేదు? కోఆపరేటివ్ లైన్‌లో అక్కడ పనిచేసే వర్కర్స్‌తో ఏర్పాటుచేసి షిప్ బిల్డింగ్ యార్డు కట్టినట్లయితే పేదవారికే అవకాశాలు ఉంటాయి. అది మానివేసి కాపిటలిస్ట్ యార్డుగా చేయదలచుకొన్నారా?

శ్రీ డి. మునుస్వామి,— ప్రభుత్వం యిప్పుడు పరిశ్రమలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశ్యంతో ఈ కంపెని వారికి అగ్రిమెంట్ యిచ్చారు వీరికి రాజకీయాలకు సంబంధం యున్నదా అనే విషయం సభ్యులకు తెలుసును గాని అటువంటి విషయం ఏమి లేదు. కోఆపరేటివ్ సెక్టార్ లో ఏదైనా ఏర్పాటు చేస్తారా అనే విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు అటువంటిదివస్తే ఏర్పాటు చేస్తాము

Sri C.V K. Rao —Why not the Government give facilities to Co-operative Ship Buildings Yards? There is already a State Ship Building Yard

Mr Speaker —This is a Boat Yard not a Ship Yard It is a medium ship building yard.

Sri D Munuswamy·—When such question comes befoie the Government, we will certainly take action

Sri A. Sriramulu —Government has decided to set up a Fisheries Corporation Why not this Boat Building be entrusted to this Corporation instead of to a private enterprise?

Sri D. Munuswmy —It is a separate question

## MATTER UNDER RULE 341

*re*: DAMAGE TO CROPS IN KALWAKURTHY TALUQ ABOUT TO HAIL STORM.

Sri S Jaipal Reddy.—I would like to draw the attention of Hon', ble Minister about the tragedy that took place in Kalwakurthy Tq.-Talakondapalli Village On the night of 23 rd of this month, this tragedy occured. The hail storm uprooted the trees and took many lives of sheeps and goats The storm was as powerful that no tree was left in the village It caused a loss of Rs 5 lakhs worth of crops in that village.

The castor crop that was sown on an area of 150 acres was also completely damaged resulting in a loss of Rs. 2 lakhs. The paddy which was sown over an area of 250 acres was also completely damaged

resulting in a loss of Rs.2 lakhs Commercial crops like groundnut, caster, wheat etc. were also damaged Apart from this, 105 sheeps and goats were killed due to that hail-storm. Mostly Harijans and other backward class people were affected I suggest to Government to take up relief measures immediatly on a very large scale I also suggest to Government to consider cash grants to the Harijans for building their huts and purchasing their sheeps and goats I urge the Government to supply hi-breed seeds to the affected ryots in the area I also urge the Government to postpone all kinds of collections including land revenue This village is in complete starvation. I lastly request the Government to consider providing foodgrains on a large scale basis to this village which is almost all, on the verge of starvation

*Sri P Narasa Reddy (The Minister for Revenue) — There was a hailstorm in Talakondapalli village Kalwakurthi taluk, Mahaboobnagar District on 23-1-1975 between 7-30 P M for about 30 minutes Huts numbering 400 were reported to have been affected due to the hailstorm Some trees were uprooted due to heavy gale Four persons are reported to have sustained injuries Damage to the Zilla Parishad High School and a private dairy farm have been reported.

2 The calamity occured in a radius of about one mile, covering fields of Talakondapally village alone and affected standing crops such as castor, wheat, groundnut and transplanted paddy fields and resulted in injuries of four person, death of approximately 80 to 100 goats and sheep and destruction of standing crops which were ready for harvest

3 Relief measures

The Tahsildar, Mahaboobnagar has been asked to allot adequate quantity of rice to the Fair Price Shops of the Village for issue of rich to the poor and the needy persons

The Collector has taken necessary action to issue instructions to Veterinary and Public Health authorities to take all preventive steps against spread of disease.

Detailed assessment of house damage is being made by the Collector, Mahaboobnagar to grant relief.

The Collector is also gathering particulars to send proposals to Government for remission of Land Revenue wherever crops have been damaged

The Collector, Mahaboobnagar has sanctioned monetary relief for the injured persons due to hailstorm ranging from Rs. 50 to Rs. 100/-

Sri S. Jaipal Reddy — I suggest that the Government should give cash grants to the Harijans who lost their huts and to those who lost their sheep Secondly I also urge upon the Government to take up relief works in that area so that the poor people may be employed

Sri P Narasa Reddy — So far as the compensation for goats and sheep is concerned, we would ask our Harijan Development Corporation to give them some money to those villagers so that they can carry on their vocation. So far as drought relief works are concerned, we are expecting the report from the Collector To what extent relief works must be granted, the Government will consider

## POINT OF INFORMATION

### *re*: Policy Statements by Ministers outside when the House in Session.

Sri C V K Rao — As this Session is a very important one, as this is going I want to raise one thing I have given a notice of privilege that while the Session is going on, any policy statement, any important announcement is to be made before this House You know, the other day, the Minister for Revenue has made an announcement. If there is any policy to be undertaken by the Government, the Ministers who are responsible to this House have got to announce it on the Floor of the House They cannot go about in the country or in the city announcing policy matters to belittle the significance and the importance of this House, The Chief Minister the Minister for Industries have announced about the industrial policy in the State and about the relationship between the States and the Centre Sir, it is reported in the Press. I brought it to your notice and I also pointed out that it amounts to a breach of privilege and unless expeditious action is taken finally, each Minister will go round in the city and make announcements of policies. That will not be good for this House Therefore, you can call for the statement from the Ministers concerned. Then, why I raised this breach of privilege is that they may not repeat it because they have been repeating it time and again.

Mr. Speaker .—I am seized of the matter and I will look into it.

## PAPER LAID ON THE TABLE

### NOTIFICATIONS ISSUED UNDER SUB-SEC. (1) OF SEC 9 OF THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION ACT 1963

Sri J. Chokka Rao (Minister for Agriculture & Transport):—Sir, I beg to lay on the Table under sub section(2) of section 9 of the Andhra Pradesh Motor Vehicles Taxation Act, 1963, a copy in each of the notifications issued in the following G.Os. under sub-section (1) of section 9 of the said Act.

| S No | G O Rt. No. & Date | Date of publication in the Andhra Pradesh Gazette |
|---|---|---|
| 1. | 1897 Home (Tr. II) dated 10th July, 1974 | 25th July, 1974 |
| 2. | 1952 Home (Tr II) Dated 17th July, 1974. | 1st August, 1974 |
| 3 | 2225 Home (Tr II) Dated 13th August, 1974. | 5th September, 1974 |
| 4. | 2355 Home (Tr II) Dated 2nd September, 1974 | 19th September, 1974 |

Mr Speaker —Paper laid on the Table.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా, విన్నటి రోజున తమరు ఒక రూలింగ్ 9-40
ఇచ్చారు. యీ ప్రభుత్వ ఆర్డర్సు విషయములో ఆర్డరు యిచ్చినప్పుడే హౌస్‌లో పెట్టాలని, ఈ లోగా హౌస్ మీట్ అయినది. కావి ఆవిధంగా వారు హౌస్ మీట్ అయినప్పటికి, పెట్టలేదు అవి చెయ్యలేదు సరి గదా, అప్పు అయిన తరువాత కూడా పెట్ట లేదు. ఇది క్లియర్‌గా తమ రూలింగ్‌కు వయొలేషన్, నిన్న తమరు తిరిగి రూలింగ్ యిచ్చినప్పటికి వారు జాగ్రత్త తీసుకోన క్కఱ లేదా?

Mr. Speaker —I have told them that it is desirable to place all these things.

Sri A. Sriramulu:—Atleast with a word of regret that could have been placed because there is delay

Mr Speaker —The Hon'ble Minister will look into it and see that it would not recur.

శ్రీ సి. వి. కె. రావు:—మీరు అంతా సైన్ టెక్నికాల్టిలోకి వెడితే ఎట్లా, మేం కాస్త బండ మనుషులం.

Mr. Speaker —It need not be stated, it can be understood.

## PAPER LAID ON THE TABLE IN PURSUANCE OF RULE 359 OF THE ASSEMBLY RULES

Sri A. Shanker Reddy (Secretary, Legislature) —Sir, I beg to lay under rule 359 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradeh Legislative Assembly a copy of letter No Rs 1/47/74-B dated 19th September, 1974 from the Secretary-General, Rajya Sabha together with a copy in each of the following —

1. The Constitution (Thirty-sixth Amendment) Bill, 1974 as introduced in Lok Sabha
2. Proceedings of Lok Sabha
3. The Constitution (Thirty-sixth Amendment) Bill, 1974 as passed by the Lok Sabha.
4. Proceedings of Rajya Sabha
5. The Constitution (Thirty-sixth Amendment) Bill, 1974 as passed by both the Houses of Parliament

Mr Speaker —Paper laid on the Table.

(Mr. Deputy Speaker in the Chair)

## NON-OFFICIAL RESOLUTION

RE CONSTRUCTION OF FILM STUDIOS BY GOVERNMENT IN HYDERABAD AND TIRUPATHI (withdrawn)

Sri Nallapareddi Sreenivasul Reddy — Sir, I beg to move

"That this House recommends to the State Government to take steps to construct its own film studios in Hyderabad and on the Hills of Tirupathi and also pursuade the film producers and actors who are in Madras, to construct some film studios in Hyderabad and on the Hills of Tirupathi and to see that the Telugu Actors and actresses have settled permanently in Hyderabad and Tirupathi, in order to develop the film industry in Andhra Pradesh."

Mr. Deputy Speaker —Resolution moved.

శ్రీ సి వి. కె రావు— అధ్యక్షా, దీనికి మేము అమెండుమెంట్సు ఎప్పుడు యివ్వాలి ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి—వారు మాట్లడేటప్పుడే అమెండుమెంట్సు పెట్టవచ్చు.

శ్రీ సి, వి. కె. రావు—అధ్యక్షా, మా ముందు యీ తీర్మానాన్ని ప్రతిపాదించారు. మా గౌరవ మిత్రులు చాలా స్టడీ చేసి వుంటారు యీ విషయాన్ని-

యాక్టర్స్, యాక్ట్రెసెస్ గురించి, మాకు అమెండుమెంట్సు యివ్వడానికి టైము వుండాలిగదా?

Sri Nallapareddi Srinivasul Reddy —The Hon'ble member can move the amendments at the time of his speech

Sri C V K. Rao —What about the other members being made known of the amendments? They must also know what an amendment is before they support or oppose

Mr Speaker —You can move your amendment

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసల్‌రెడ్డి — అధ్యక్షా, ఇప్పుడొక చిక్కు సమస్య వచ్చిందండి. నేను చెప్పే ఉపన్యాసం వినడానికి దానికి సంబంధించిన మంత్రిగారు లేరు. The concerned Minister is not on the Floor of the House

Sri G Rajaram —We will make a note of it and pass it on

Sri A Sriramulu —It is better the Minister concerned is present.

Mr Deputy Speaker —The other Minister are taking note of it

Sri C. V. K. Rao :—It is not like that It is a very important thing. He has got to sit here when the mover is moving the motion and explaining the position

Sri A. Sriramulu —Is it running the Government by proxy?

Mr Deputy Speaker — With my permission, the concerned Minister has gone to the Council

شرستی .جے ایشوری بائی - یہہ طریقہ بہت برا ہے - ہر وقت یہاں ہوتا رہتا ہے - .جب ایک رزولیوشن موو کرتے ہیں تو منسٹر کو یہاں رہنا چاہئے - را.جہ رام صاحب کہتے ہیں ''میمن ہوں نا،، اون سے کیا مطلب-

شری .جی را.جہ رام - ''میرے سے مطلب نہیں ہے ؟ ،، -

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో సినిమా పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం తగినంత ప్రోత్సాహం యివ్వడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి దాదాపు 19 సంవత్సరాలైంది. ఇంతవరకూ ప్రభుత్వం సినిమా పరిశ్రమకు తగినంత ప్రోత్సాహం యివ్వలేకపోయింది ఆంధ్రప్రదేశ్‌లో సినిమా టికెట్సు అమ్మి ప్రజానీకం నుంచి వసూలు చేసిన డబ్బంతాకూడా మదరాసు పట్టణానికి పంపించేస్తున్నాం. సినిమా పరిశ్రమంతా మదరాసులోనే కేంద్రీకృతమై పోయింది ఆంధ్ర ప్రదేశలోని పేద ప్రజానీకాన్ని దోచి తమిళనాడుకు పంపించి మదరాసు పట్టణంలోనే సినిమాలు నిర్మించడం జరుగుతున్నది అక్కడ నిర్మించిన చిత్రాలను ఆంధ్ర ప్రదేశలో ప్రదర్శించి యిక్కడ ప్రజానీకం నుండి డబ్బు వసూలు చేయడంజరుగుతుంది. సినిమాలుతీయడానికి మనడబ్బు మదరాసులో వెచ్చించడం 9.50 a.m.

జరుగుతున్నది. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం కలుగుతుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో సినీపరిశ్రమకు ప్రభుత్వం ఏలాంటి ప్రోత్సాహం చేయనందువల్లనే యిటువంటి దుస్థితి ఏర్పడిందని మనవి చేస్తున్నాను. సినీ కళాకారులను ఇక్కడకు ఆకర్షించడానికి అవకాశంలేకుండా చేసింది యీ ప్రభుత్వం. అక్కినేని నాగేశ్వర రావు మున్నగువారంతా కూడా మదరాసులోనే స్థిరనివాసం ఏర్పాటుచేసుకొన్నారు. నాగేశ్వరరావుగారు హైదరాబాదు వచ్చినతరువాత కనీసం ఇక్కడ ఒక సారథీ స్టూడియోలోనైనా చిత్రాలు నిర్మించటానికి అవకాశం కలిగింది. లేకపోతే ఆ సారథీ స్టూడియోకూడా బీడుపడిపోయి ఉండేదేమో. నాగేశ్వర రావుగారిని ఆ విషయంలో తప్పకుండా అభినందించి తీరాలి. కేవలం ఒక్క నాగేశ్వరరావుగారినే కాదు, తెలుగు సినీ రంగంలో వున్న నటీనటులనందరిని కూడ ఆంధ్ర ప్రదేశ్ ఆకర్షించగలిగితే బాగుంటుంది. కేవలం హైదరాబాదు నగరంలోనే కాకుండా తిరుపతి కొండమీదగాని, విజయవాడ, వైజాగువంటి పట్టణాలలో కూడ వీలున్నంతవరకూ, ప్రయివేటు రంగంలోకాని, ప్రభుత్వ రంగంలోకాని స్టుడియోలను నిర్మించి యీ సినిమా పరిశ్రమను ప్రోత్సహించడం ఎంతైనా సమంజసంగా వుంటుందని మనవి చేస్తున్నాను ప్రభుత్వం స్టుడియోలు, లాబొరేటరీలు నిర్మించగలిగితే వీటిని సినిమా తీసేవారికి అద్దెకు యిచ్చి డబ్బు చేసుకోడానికి కూడ అవకాశం ఉంటుంది. సినిమా నిర్మాతలు ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చి సినిమాలు తీయడానికి కూడ వీలుంటుంది. ఇటువంటి యిన్సెంటీవ్స్ కలగిస్తేనే యితర రాష్ట్రాలలో సినిమాలు తీసేవారు మన ఆంధ్ర ప్రదేశ్‌కు రావడానికి అవకాశం ఉంటుంది. ఇన్సెంటీవ్స్ కల్పించే విషయంలో భాగ్యనగరులో తీసే సినిమాలకు లక్ష రూపాయలు సబ్సిడీగా యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఆ సబ్సిడీ ముందుగా యివ్వడం లేదు. పూర్తి అయిన తరువాత యివ్వడమో లేక యిన్‌స్టాల్‌మెంటు పద్ధతిలో యివ్వడమో జరుగుతోంది. ఆ సినిమాలు తీసినప్పుడు ఔట్‌డోర్‌లో ఎక్కడ తీసినా—అవి ప్రయివేటు స్థలాలైనా. ప్రభుత్వ స్థలాలైనా—ఆ స్థలాలు గలవారినుంచి అనుమతి పొందారా లేదా అనేది చూచి అనుమతి పత్రం చూపించితేనేగాని సబ్సిడీ మంజూరు చేయడానికి లేదు. అట్లా అనుమతి పత్రాలు పొంది రావడానికి సినిమా రిలీజు అయిన తరువాత కొన్ని సంవత్సరాలు పట్టుతుంది. సినిమాలు తీసుకోడానికి అయా వ్యక్తులు ఓరల్‌గా పర్మిషను యిస్తారు. ప్రభుత్వం సబ్సిడీ యిచ్చేటప్పుడు ఓరల్ పర్మిషను పనికిరాదు, ఆ చిత్ర నిర్మాణంలో ఔట్‌డోర్ షూటింగ్సు జరిపిన స్థలాలు— అవి ప్రయివేటు వ్యక్తులవైనా, ప్రభుత్వానివైనా, ప్రభుత్వ సంస్థలవైనా— వాటి అధినేతలనుంచి అనుమతి పత్రాలు తీసుకరండి అని ఆదేశించడం వల్ల యీ సబ్సిడీ వారికి ముట్టడంలో ఆలస్యం జరుగుతున్నది. అందువల్ల, నిర్మాతలు చిత్రాలు తీయడం పూర్తయిన తరువాత ప్రింట్సు తీసే స్టేజిలో కూడా డబ్బు లేక నిలిచిపోయే దుస్థితి ఎర్పడుతున్నది తరువాత హైదరాబాదులో సెన్సారు బోర్డు లేదు హైదరాబాదులో తీసిన చిత్రాలు కూడా మదరాసుకు తీసుకువెళ్లి, సెన్సారు బోర్డుకు తమ చిత్రం చూపించి వారి అనుమతి తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

అందువల్ల హైదరాబాదులో ఒక సెన్సారు బోర్డును ఏర్పటు చేసుకోగలిగితే బాగుంటుంది కేంద్రంతో సంప్రదించి, అనుమతి తీసుకొనిగానీ, లేకపోతే కేంద్రం చేతనే యిక్కడ ఒక సెన్సారు బోర్డును ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది ప్రతి రాష్ట్ర కేంద్రాలలో కూడా ఒక సెన్సారు బోర్డు ప్రారంభించ గలిగితే సమంజసంగా ఉంటుంది అట్లాచేస్తే ప్రతి రాష్ట్రంలో కూడా సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయడానికి అవకాశం ఉండేది, ఇప్పుడు హైదరాబాదులో సారథి స్టుడియోలో నిర్మించే చిత్రాలు కూడా—యిక్కడ కలర్ లేబరేటరీలు లేక పోవడం వల్ల మళ్లా మదరాసుకే తీసుకువెళ్లవలసి వస్తున్నది. రాఫిలిమును తీసుకువెళ్లి మదరాసులోనే డెవలప్ చేసుకోవలసిన దుస్థితి యీనాడున్నది ఈ దుస్థితిని నివారించాలంటే హైదరాబాదులోనే కలర్ లేబరేటరీలు కూడా ప్రయివేటు రంగంలోనో, ప్రభుత్వ రంగంలోనో నెలకొల్పుకొనవలసి వుంటుంది. తిరుపతిలో కొండమీద స్టుడియోలు నిర్మించుకోవచ్చు. దీనికి ప్రభుత్వము ముందుకు రాలేకపోయినా తిరుపతి తిరుమల దేవస్థానం ట్రస్టుబోర్డును ప్రోత్సహించి, కొండ మీద స్టుడియోలు నిర్మించుకోగలిగితే అది మదరాసుకు సమీపంగా కూడ ఉంటుంది. నటీనటులు యిక్కడ స్థిరనివాసం ఏర్పాటుచేసుకొంటే మంచిదే ఒక వేళ వారు అందుకు నిరాకరించినా తిరుపతి మదరాసుకు సమీపంగా వుంటుంది కాబట్టి మదరాసునుంచి వారు వచ్చి వెళ్లడానికి అవకాశం ఉంటుంది తిరుపతి దేవస్థానం వారికి డబ్బువుంది, కోట్లాది రూపాయలు బ్యాంకులలో మూలుగుతున్నాయి. సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయడానికి దేవస్థానం ట్రస్టుబోర్డు వారిని పిలిపించి, సంప్రదించి ప్రోత్స ంచినట్లయితే, వారు డబ్బు వెచ్చించితే దానిమీద వారికి ప్రతిఫలం కూడా వుంటుంది మనవి చేస్తున్నాను. ప్రభుత్వం తప్పకుండా యీ విషయంలో టి టి. డి వారిని సంప్రదిస్తుందను కొంటున్నాను. హైదరాబాదులో ఉంటున్న సారథీ స్టూడియో మాత్రమే కాకుండా బ్రహ్మానంద చిత్రపురిలో ఎన్. టి రామారావు గారు ఒక స్టూడియో ప్రసాద్ గారు ఒక స్టూడియో నిర్మాణం ప్రారంభించారు 7-8 సంవత్సరాల క్రిందటనే. దురదృష్ట వశాత్తు మధ్యలో నిలచిపోయాయి. ప్రభుత్వం వారిని వెంటనే ప్రోత్సహించి పిలిచి సంప్రదించి వాటి నిర్మాణం పూర్తి చేయించగలిగితే బాగుంటుంది. ఆ రెండు స్టూడియోలతోనే సంతృప్తి చెందకుండా హైదరాబాదులోను ఆంధ్ర ప్రదేశ్‌లోని ఇతర నగరాలలోను ప్రభుత్వ రంగంలోను ప్రవేటు రంగంలోను స్టూడియోల నిర్మాణం వెంటనే జరగాలని సూచన చేస్తున్నాను కేవలం హైదరాబాదులో తెలుగు సినీమాలు నిర్మించడమే కాకుండా వీలుంటే హైదరాబాదులో హిందీ సినీమాలు నిర్మించడానికి హిందీ ఫిలిం ప్రొడ్యూసర్లకు ఏదైనా ఇన్‌సెంటీవ్స్ చూపించి ఆకర్షణ కలిగించి వారు కూడా హైదరాబాదుకు వచ్చి హిందీ సినీమాలు తీసే అవకాశం కల్పిస్తే హైదరాబాదు సినీమా పరిశ్రమకు కేంద్రంగా తయారవుతుంది భారత దేశానికి హైదరాబాదు నడిబొడ్డులో ఉంది. అన్ని రాష్ట్రాలనుంచి ఇక్కడకు వచ్చి సినీమాలు తీయడానికి ఆకర్షణలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుతం సినిమా కళాకారులెవ్వరికి శాసన పరిషత్తులో ప్రాతినిధ్యం 10-00 a.m

లేదు. కల్పించి ఉంటే బాగుండేది సినీమా పరిశ్రమను గురించి వారు క్షుణ్ణంగా తెలిసిన వ్యక్తులు నటీ నటులు కాని నిర్మాతలు కాని టెక్నిషియన్లు కాని ఎవరి నుంచైనా శాసన పరిషత్తుకు ఒక్కరినైనా గవర్నరుగారు నామినేట్ చేసి ఉంటే బాగుండేది రాబోయే కాలంలోనైనా 1976 జూన్‌లోనైనా అటువంటి కార్యక్రమం జరిగితే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఏమీ చేయకపోయినా పలువురికి ఇస్తూంటారు పద్మశ్రీలు మొదలైనవి ప్రభుత్వం అండదండలున్న వారికి బిరుదులు దక్కుతూంటాయి నిజమైన కళాకారులుగా ఉండేవారికి అటువంటివి పొందడానికి నోచుకోడం లేదు. ఎప్పుడో కొంతమందికి ఇచ్చారు ఈ సంవత్సరం కాని గత రెండు సంవత్సరాలుగా కాని ఇటువంటివి కనిపించడం లేదు. ఎక్కువ మానిటరీ బెనిఫిట్ లేకపోయినా వారిని ప్రోత్సహించడానికి ఇటువంటివి చేయగలిగితే బాగుంటుందని సూచిస్తున్నాను. హైదరాబాదులో తీసే చిత్రాలకు మద్రాసులో కంటె ఎక్కువ ప్రొడక్షన్ కాస్ట్ అవుతున్నదని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చే లక్ష రూపాయలు నటీ నటులను టెక్నిషియన్లను దర్శకులు వగైరాలను విమానాలలో మద్రాసునుంచి హైదరాబాదు రప్పించడానికే కాక వారిని పెద్ద హోటల్సులో పెట్టి వారికి కావలసిన వస్తువులు సరఫరా చేయడానికే సరిపోవడం లేదని అంటున్నారు చిన్న నిర్మాతలకు సబ్సిడీగా ఇచ్చే లక్ష రూపాయిలకంటె వీటి నిమిత్తం ఇంకా ఎక్కువ ఖర్చు అవుతున్నదని చెబుతున్నారు మద్రాసులో కంటె హైదరాబాదులో ఫిలిం ప్రొడక్షన్‌కు ఎక్కువ ఖర్చు కావడం ఎంతవరకు వాస్తవమో ప్రభుత్వం పరిశీలన చేయాలి. మద్రాసులో నిర్మాత ఒక ఆఫీసు పెట్టుకోడం తప్పడం లేదు. నటీ నటులతో సంప్రదించి వారిని కుదుర్చుకుని కాల్ షీట్స్ తీసుకుని వారిని విమానాలలో తీసుకువస్తూ కథ నడపాలంటే లక్ష రూపాయిల కంటె అధికంగానే అవుతుంది అందువల్ల మద్రాసులోనే ఎందుకు చిత్రాలు తీయకూడదనే భావం నిర్మాతలలో కలుగుతున్నది ఏ రూపంలో దీనికి మంచి సదుపాయాలు కల్పిస్తారో ఆలోచించాలి ఈ తీర్మానానికి పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం ఎవరు సవరణలు ప్రతిపాదించినా నేను అంగీకరిస్తాను ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను

శ్రీ సి. వి కె. రావు :—అధ్యక్షా, శ్రీనివాసులు రెడ్డిగారు ప్రతిపాదించిన అనధికార తీర్మానానికి నేను ఒక సవరణ ఇచ్చి ఉన్నాను అది ఈ విధంగా ఉంది.

Sir, I beg to move: In the Non-official Resoultion No. 1, after the words "own film studios" add the following:

"Cinema star training centres and create its own cinema stars both men and women".

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ సి. వి. కె రావు :—అంటే ఫిలిం స్టూడియోలనే కాకుండా ప్రభుత్వం వారు స్వంత ఫిలిం స్టూడియోలు కట్టడమే కాకుండా ప్రభుత్వం వారియొక్క స్వంత స్టార్స్‌ను తయారుచేసే ట్రైనింగ్ సెంటర్సు మరియు ఆడవారు, మగవారు

ప్రభుత్వం వారి యొక్క స్వంత యాక్టర్లుగా తయారుచేసే కార్యక్రమం కూడా ఉండాలి. మిగతా దానికి నాకు అభ్యంతరం లేదు నా సవరణపై కొంచెం మాట్లాడుతాను సినిమాలకు మించిన ఆకర్షణీయమైన వస్తువు దేశంలో మరొకటి లేదు దీని తదుపరి రాజకీయాలు వస్తాయి నా అనుమానం ఏమిటంటే మొదటి స్థానంలో సినిమా వస్తుందా, లేకపోతే రాజకీయ వేత్తలె ఆక్రమిస్తారా అనే అనుమానం నాకు ఉంది సినిమా వారి కంటె రాజకీయ వేత్తలే మొదటి స్థానంలో పెడితే బాగుంటుందని నాకు తట్టింది రంగారెడ్డిగారు దీనిని రేకవ్ చేసారు. సినిమా వారి కంటె రాజకీయ వేత్తలకు మొదటి స్థానం ఇస్తే సినిమా వారి చెప్పు చేతలలో అభివృద్ధి కావడానికి తమకు ఒక ఆయవు పట్టుగా ఉండడానికి ఉపయోగ పడుతుందని భావిస్తున్నాను సినిమాలు అభివృద్ధి చేయడం చాలా సమంజసమని మిత్రులు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. స్టూడియోలు కట్టడం కష్టంకాదు కట్టవచ్చును కట్టడాలు కట్టడానికి మనకు ఉన్నంత పేరు దేశంలో ఎవరికి లేదు. కట్టడాలకు కావలసిన హంగామా కూడా కావాలి. స్టూడియో కట్టిన తరువాత అందులో నటించే వారు మద్రాసు నుంచో బొంబాయి నుంచో తెచ్చుకునే బదులు మనమే నటీ నటులకు శిక్షణ ఇస్తే మంచిది అంటున్నాను. ఈ మధ్య కర్మ కాలి సినిమా యాక్టర్లు ఎట్లా చేస్తారో నేను చూడడం తటస్థించింది వారికి ఒరిజినాలిటీ ఉండనే ఉండదు నలభై సార్లో ఏభై సార్లో బొమ్మలు తీసి తదుపరి అందులో చక్కగా ఉండే వాటిని తీసుకుని అది మాత్రమే మనకు చూపిస్తారు ఈ ఎడిటింగ్ అనేది క్రొత్త విషయం ఎటువంటి ఒరిజినాలిటీ లేని మనిషిని తీసుకువచ్చి అందం చందం, మాటా గీటా——

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు :—గీటా అంటే ఏమిటి ?

శ్రీ సి. వి. కె రావు .—నుదుట ఉన్న గీత మేకప్ పరశురామ నాయుడు గారికి మంచి తెలుగు తెలుసు. మేకప్ ఎవరు వేయాలి ? పౌడరు, ఇతర సింగారాలు ఎవరో చేయవలసి ఉంటుంది. ఒరిజినాలిటీ ఉంటే సినిమా ఫెయిల్ అవుతుంది సినిమా విజయం కావాలంటే ఒరిజినాలిటీ లేని మనుష్యులు ఉండాలి. రాజకీయ వేత్తలు కూడా అంతే అనుకోండి.

శ్రీ సి హెచ్ పరశురామనాయుడు —రాజకీయ వేత్తలలో రావుగారు కూడా ఇంక్లూడ్ అవుతారు ?

శ్రీ సి వి. కె రావు .—దురదృష్ట వశాత్తు నేను పొలిటీషియన్ను కాను. అందుచేత సినిమా స్టార్స్‌కు ట్రైనింగ్ సెంటర్సు పెట్టడం మంచిది అనుకుంటాను. స్వంత సినిమా స్టార్స్‌ను పెట్టుకుంటే మరీ మంచిది.

సొంత సినిమా స్టార్సును తయారు చేసుకుంటే మరీ మంచిది. చాలమంది ఉన్నారు ఆంధ్రప్రదేశ్‌లో అందుకు తగిన మనుష్యులు ఉన్నారు. వారిని పిలిచి స్టార్సుగా తయారుచేయటానికి ప్రభుత్వం పూనుకోవలసి ఉంటుంది. ప్రభుత్వం పూనుకుంటే జరగనిది అంటూ ఏమి ఉండనే ఉండదు. రంగారెడ్డిగారు సినిమా ఫీల్డులో 10-10 a.m.

ప్రవేశించారు. మంత్రి అయిన తరువాత క్రొత్త కార్యాలు చేస్తున్నారనుకున్నాము. మొట్టమొదట రంగంలో ప్రవేశించారు. చాలా శ్రద్ధతీసుకునేటట్లున్నారు. అందుగురించే మంత్రి అయినారేమో అనుకున్నాను అయితే వారికి ఒక లక్ష రూపాయలు ఆదాయం యిస్తేసరిపోదు. లక్షరూపాయలు సముద్రములో నీటి బొట్టులా ఉంటుంది. వారికి కొన్ని కోట్ల రూపాయలు యివ్వాలి సినిమా పరిశ్రమ అభివృద్ధి చేయాలంటే చాలాకోట్లు యివ్వవలసి వుంటుంది. ఎక్కువ డబ్బు యివ్వాలని కోరుతున్నాము ఈ తీర్మానంలో అది లేదు. స్టుడియోస్‌కట్టడంతో పాటు ట్రెయినింగ్ సెంటర్స్ కూడ ఏర్పాటు చేయాలి. సినిమా స్టార్సుకి కూడ ట్రెయినింగ్ యివ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలి. అందుగురించి ఒక మంత్రిపదవి యివ్వడం మంచిదని భావిస్తున్నాను. దానిలో అపోజిషన్‌నుంచి ఒకరిని ప్రపోజు చేయదలచుకున్నాను ఇదులో అపోజిషను ట్రెజరీ బెంచెస్ అనే తేడా లేదు శ్రీనివాసుల్ రెడ్డిగారిని ప్రపోజు చేయదలచుకున్నాను ఎంతో సౌమ్యమైన మనిషి అంతటి సౌమ్యమైన మనిషి మా సైడున ఎవరూ లేరు.

Sri Ch Parasurama Naidu —Sir, he is casting aspersion against all of us He is saying that, Sri Srinivasul Reddy alone as soumyam

Sri C V K Rao —Somebody can compete with Sri Srinivasul Reddy But then he will be with opposition He has decided to be with us It is fit and proper and I hope the Government will consider favourably I am putting it as a proposal I am not quoting it as an amendment because if the Government refused it, it affects our prestige If the Government accepts this proposal along with our resolution, this particular proposal also may be taken With these few words, I close.

Sri P. Narasa Reddy —Sir, I could not catch his point Does the Member mean that he wants Mr. Srinivasul Reddy to be trained as actor or take him as Minister for Cinema affairs?

Sri C. V K Rao·—Sri N Srinivasul Reddy is a born actor. But he is a fitting Minister also Therefore, I am prompted to suggest thing I hope the Government will favourably consider, that aspect,

శ్రీ పి పుల్లారెడ్డి (గద్వాల్) —అధ్యక్షా, ఈ రోజులలో చలనచిత్ర పరిశ్రమ చాలా ప్రాముఖ్యంగా దేశం అంతటా వ్యాపించి ఉంది. శ్రీనివాసుల్ రెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానం చాలా చక్కగా ఉంది సి వి.కె. రావుగారు దానికి కొన్ని అమెండుమెంట్సు యిచ్చినా ఆ అమెండుమెంట్సు కూడా చాల వరకు ఒప్పుకోతగినవేనని మనవిచేస్తున్నాను. అయితే శ్రీనివాసుల్ రెడ్డిగారు సూచించిన విషయాలలో కొంత మార్పుకూడా చేయవలసిన అవసరం ఉంది. ఈ పరిశ్రమ మన హైదరాబాదులో హైదరాబాదునుంచి మారి ఆంధ్రప్రదేశ్ అయిన తక్షణమే మదరాసులో ఉండిన మన తెలుగు సినిమా యాక్టర్సు అంతాకూడా వచ్చి

హైదరాబాదు విశాలాంధ్రకు కేంద్రము కనుక తెలుగుదేశానికి నడిగడ్డ కనుక యిక్కడనే ఉండిపోవాలని విశ్వప్రయత్నం చేసినారు. ప్రఖ్యాత నటులు ఎన్ టి రామారావుగారు గాని నాగేశ్వరరావుగారు గాని తక్షణమే యిక్కడకు రావడం స్టూడియోస్ ఎక్కడ కట్టాలి ఏ విధమైన ఫెసిలిటీస్ లభిస్తాయని అనుకోవడం జరిగింది. నాగేశ్వరరావుగారు యిక్కడ ఉండిపోయారు. ఎన్. టి రామారావుగారు సుమారు కోటిరూపాయలు విలువచేసే ఒక ఎస్టేటు ఏర్పాటు చేసుకుని యిక్కడే ఉండిపోవాలని సంకల్పించుకున్నట్లు కూడా దానివల్ల అర్థమౌతున్నది. కాని కారణాంతరాలవల్ల ఈ పరిశ్రమగురించి ప్రభుత్వం చొరవ తీసుకుని దాని విషయంలో ఏమి చేయాలని ఆలోచన రాకముందే తెలంగాణా ఉద్యమం ఆంధ్ర ఉద్యమం రావడం ఈ విషయాలలో కాస్త వెనకపడడం ఈ సినిమా తారలు అంతా వారివారి నటనాకౌశలంతో పరిశ్రమలో లాభం పొందదలచుకున్నందువల్ల లాంగ్ వెయిటింగ్ సాధ్యంకాదని డిస్కరేజి కావడం తరలిపోయి మదరాసులోనే ఫిలిం షూటింగుకు అన్ని సౌకర్యాలు ఉండడంచేత చేయడం జరిగింది. ప్రభుత్వం మొదటినుంచి దీని విషయంలో సంకల్పించడం జరిగింది కొంచెం వెనుక ఉన్నామని చెప్పడంలో తప్పు ఏమీలేదు. శ్రీనివాసుల్ రెడ్డిగారు హైదరాబాదులో తిరుపతి హిల్సులో ఫిలిం స్టూడియోస్ కట్టాలన్నారు తిరుపతి హిల్సుకి వచ్చే అసంఖ్యాకమైన యాత్రికులకు అనుకూల వసతులు కల్పించడం కష్టంగా ఉంది. అది పవిత్ర స్థలం. దానిని కమర్షియల్ యూజ్ చేయడం సమంజసం కాదు. మనకు చాలా ప్రదేశాలున్నాయి. విజయవాడ గుంటూరు మధ్య గాని, విశాఖపట్టణం భీమునిపట్టణం మధ్యగాని అనంతగిరి కొండల మీదగాని లేకపోతే మహబూబ్‌నగర్ జిల్లాలో అమరాబాద్ కొండలమీదగాని ఏర్పాటు చేస్తే చక్కగా ఉంటుంది అంతే కాక దీనికొరకు ప్రత్యేకంగా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని ఫిలిం స్టూడియోస్ కట్టడము, ప్రొడ్యూసర్స్‌ను ఎంకరేజ్ చేయడం ఫిలిం తీయడాన్ని ఎంకరేజ్ చేయడం ట్రెయినింగు యివ్వడం దానికి సంబంధించిన టెక్నికల్ అభివృద్ధి జరపడం గురించి ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది. ఇప్పుడే సి వి. కె రావుగారు చెప్పినట్లు దీనికి చాలా సరియైన మంత్రిగారు రంగారెడ్డిగారు పోర్టుఫోలియో హ్యాండిల్ చేస్తున్నారు కనుక తప్పనిసరిగా న్యాయం జరుగుతుందనే విశ్వాసం వెలిబుచ్చారు. శ్రీనివాసుల్ రెడ్డిగారు శారన్ యాక్టరు అన్నారు. ఆయన ఒకరేకాదు ఇక్కడ భీముని వేషం ఘటోత్కచుని వేషం బ్రహ్మాండంగా వేయగలిగిన రంగదాసుగారు ఉన్నారు వారి పేరు చెప్పడం మరచిపోయినారు మాతో విడిగా మాట్లాడినప్పుడు ఎంత సౌమ్యంగా మాట్లాడినప్పటికి అసెంబ్లీలో లేచి మాట్లాడేటప్పుడు భీకరాకారం దాల్చి బ్రహ్మాండమైన ఉపన్యాసాలు చెబుతూంటే వారి బ్రహ్మాండమైన యాక్షను విస్మరించి సి. వి. కె. రావుగారు రంగదాసుగారిని ఎందుకు రికమెండ్ చేయలేదో అర్థం కావడంలేదు దీని అభివృద్ధికొరకు ఫిలిం యిండస్ట్రీ డెవలప్‌మెంటు కార్పొరేషను రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పి దానిద్వారా ఇటువంటి విషయాలు మేము తప్పనిసరిగా ఆలోచన చేస్తామని మంత్రిగారు యింతవరకు

చెప్పడం జరిగింది కనుక నేను శ్రీనివాసుల్ రెడ్డిగారితో మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటుంది. సెపరేటు యిండస్ట్రి ఏర్పాటుచేసి కార్పొరేషను పెట్టి డబ్బు యిచ్చి దానిద్వారా సర్వవిధాలా చలన చిత్ర పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో ముందుకు వచ్చేటట్లు మన తెలుగు యాక్టర్సు టెక్నీషియన్సు డైరెక్టర్సు తమిళనాడునుంచి యిక్కడకు వచ్చేటట్లు అకర్షించాలి. హైదరాబాదు తెలుగుకుమాత్రమే స్థానంకాదు ఇది కాస్మాపాలిటన్ సిటీ. ఇక్కడ హిందీ, ఉర్దూ, మహారాష్ట్రి, కన్నడ భాషలు మాట్లాడేవారున్నారు. ప్రముఖమైన పట్టణం ఇక్కడకూడా దానియొక్క అభివృద్ధి జరగడం చాలా సమంజసం. కాబట్టి దీని విషయంలో కార్పొరేషనుపెట్టి దానిలో శ్రీనివాసుల్ రెడ్డిగారిని డైరెక్టరుగా సభ్యునిగా వేసి బాగా ఆలోచనచేసి దీనివిషయం అభివృద్ధి చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం యిదే సంకల్పంలో ఉన్నదృష్ట్యా తీర్మానం ప్రతిపాదించడం సమంజసం కాదు అని మనవిచేస్తున్నాను.

10-20 a.m. శ్రీ వి. పాలవెల్లి :—అధ్యక్షా, కళలేని మనిషి జీవితము కాంతిలేని సూర్యగోళము వంటిది. ఒక జాతియొక్క ఆశానిరాశలు, ఆనంద నిర్వేదాలు, సంతోష సంతాపాలు ఆ జాతియొక్క సంగీత సాహిత్యాది కళల ద్వారా వ్యక్తమవుతూ వుంటాయి. సంగీత సాహిత్యాది కళలు ప్రస్తుతము విస్తృతముగా చలన చిత్రాల ద్వారా జాతిని ప్రభావితము చేస్తూ వుంటాయి. అటువంటి సాంస్కృతికమైన చలన చిత్ర పరిశ్రమ యితోధికముగా అభివృద్ధి చెందడము చాల అవసరము మిత్రులు శ్రీనివాసులు రెడ్డిగారు ప్రతిపాదించిన తీర్మానము కేవలము శ్రీనివాసులు శ్రీనివాసుని సన్నిధానములో వుండాలనే కోరికను తెలియచేస్తున్నది ఇంత పక్షపాతము పనికిరాదు. అది పవిత్ర నిలయము. అటువంటి పునీత ప్రదేశములో, హెచ్చుమంది యాత్రికులు ప్రార్థనలు చేసుకొనే ఈ స్థలములో ఈ పరిశ్రమను నెలకొల్పి ఆ వాతావరణమును కలుషితము చేయడము ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నాను తప్పకుండా ఈ చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలి. మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయములో హెచ్చు ఆదాయము చలనచిత్ర పరిశ్రమద్వారానే వస్తున్నది. ఈ ఆదాయమును సక్రమముగా రాబట్టుకొనడానికి ప్రభుత్వము యోచన చేయాలి ప్రభుత్వానికి చెందవలసిన ఆదాయము ప్రభుత్వానికి చెందకుండా అనేకచోట్ల అనేక అక్రమ పద్ధతుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. వాటిని అరికట్టవలసిన అవసరము ఎంతైనా వుంది. విభిన్న సంస్కృతుల బాదు ఈ హైదరాబాదు ఇక్కడ పెట్టాలనే కోరడము సమంజసము. అయినప్పటికి మిత్రులు పుల్లారెడ్డిగారు చెప్పినట్లు ఆంధ్రదేశములో అనేకమైన స్థలాలు వున్నాయి చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి అనువైన ప్రదేశాలు చాల వున్నాయి. ఒకప్పుడు విశాఖపట్టణములో సినీ టోన్ పెట్టి కొన్ని చిత్రాలను తీశారు అందువల్ల తిరుపతి విషయము విస్మరించి యితరచోట్ల అభివృద్ధిచేస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. సాంకేతిక శిక్షణ, ఉన్నతస్థాయిలో నటీనటులను తయారుచేసి, వారికి అవకాశము కల్పించిన ఉత్తమముగా వుంటుందని అభిప్రాయపడుతున్నాను. ప్రభుత్వము దీనిని విస్మరించలేదు. బెజవాడపోయే దారిలో బ్రహ్మానందరెడ్డి చిత్రపురికి విశాలమైన

ప్రదేశమును ప్రభుత్వము ఏర్పాటు చేసినది ఔత్సాహికముగా ముందుకువచ్చి ఇక్కడ చిత్రాలను తీస్తున్నవారికి మన ప్రభుత్వము లక్ష రూపాయలు సబ్సిడీ రూపములో యిస్తున్నది. ప్రభుత్వమే స్టూడియోలను నిర్మాణముచేసి అందులో పాల్గొనే ఏర్పాటు కావాలని కోరడము ఎంతవరకు ఉచితముగా వుంటుందనేది నా అనుమానము. ప్రభుత్వము అనేక కార్యక్రమాలను చేపట్టవలసివుంది. ధనాభావమువల్ల చేయలేక ప్రతిపక్షముల విమర్శలను స్వీకరిస్తు వుంటుంది. ఆ కార్యక్రమాలకే ధనము చాలని పరిస్థితులలో దీనికి ప్రత్యేకించి ఎక్కడనుంచి డబ్బును తీసుకురాగలుగుతాము ? అందువల్ల ఆర్థిక దృష్ట్యా ఆలోచించాలి. పుల్లారెడ్డిగారు చెప్పినట్లు ఈ పరిశ్రమ అభివృద్ధికి కార్పొరేషన్‌ని ఏర్పాటుచేసి తద్వారా అభివృద్ధి చేయాలనే సంకల్పముతో ప్రభుత్వము వుంది. కనుక ఈ తీర్మానము అవసరము లేదు కనుక మిత్రులు దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ పి జనార్ధనరెడ్డి:—అధ్యక్షా, తిరుపతి కొండలపైన సినీ స్టూడియోను కట్టాలని శ్రీనివాసులరెడ్డి గారు తీర్మానము తెచ్చారు. పాలవెల్లిగారు చెప్పినట్లు తిరుపతి దేవుని సన్నిధిలో కట్టడమంటే కొంచెము అసభ్యముగా వుండవచ్చు ఈ రోజులలో చాల అసభ్యకరమైన చిత్రాలే ఎక్కువగా తయారవుతున్నాయి అభ్యంతరకరమైన కారెక్టర్స్ కల చిత్రాలను చూసి యువతరము చెడిపోయే ప్రమాదము ఏర్పడినది. పెద్ద దేశమైన ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతినే వారు ఎందుకు కోరుతున్నారో తెలియదు. దానిలో కూడ తిరుపతి దేవుని ఫండ్సుతో కట్టాలని తమ ఉపన్యాసములో చెప్పియున్నారు. అది కూడ అసమంజసము ఆ ఫండ్సుని మతాభివృద్ధికి చేయవలసినదే ఇప్పటికే అనేక విద్యా సంస్థలపైన ఖర్చు చేస్తున్నారు. దేవుని డబ్బు మతాభివృద్ధికి ఖర్చు చేసుకొనే డబ్బు వేరే విధంగా ఖర్చు చేయడము మంచిది కాదు. చలన పరిశ్రమాభివృద్ధికి నటీనటుల అవసరము కూడ ఉంది. అందువల్ల కళాకారులను, సాంకేతిక నిపుణులను, లలిత కళలను పోషించే కళాకారులను తయారుచేసే సంస్థలు వుండడము చాల అవసరము. బ్లాకు మనీ కోసము ఈ మధ్య చాల దాడులు జరిగినవి. చాలమంది కళాకారుల ఇళ్ళలో లక్షల రూపాయల బ్లాకు మనీ పడి వుంది. ప్రభుత్వము కూడ ప్రతి సినీ యాక్టరు పైన కన్ను వేసి వుంటుంది అటువంటి పరిస్థితిలో వారిని ప్రోత్సహించాలనడము సమంజసము కాదు. నేను యిచ్చే అమెండుమెంటును వారి తీర్మానమునకు యాడ్ చేయాలని కోరుతున్నాను. That this House also recommends to nationalise the Film Industry at the earliest.' అని కలపాలని కోరుతున్నాను ఈ చలన చిత్ర పరిశ్రమ కొద్దిమంది పారిశ్రామిక వేత్తల చేతులలోనే వుంది. కులాలే కాదు, గ్రూప్స్ కూడ పని చేస్తున్నవి. నైపుణ్యము గల, చక్కగా యాక్టుచేయగల వారికి కూడ పరిశ్రమలోకి వెళ్ళడము కష్టమయిపోయింది. పూనా ఇన్‌స్టిట్యూట్‌లో అనుభవముపొంది వచ్చిన వారిని కూడ ఖాతరు చేయడము లేదు. అన్‌ఎంప్లాయిమెంటు దూరము కావాలన్నా, మోనోపలీ దూరము కావాలన్నా, ప్రభుత్వానికి డబ్బు రావాలన్నా, మన రాష్ట్రములో

ఫిలిమ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందాలన్నా ఈ చలన చిత్ర పరిశ్రమను జాతీయము చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నా సవరణను శ్రీ శ్రీనివాసులరెడ్డిగారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, శ్రీనివాసులరెడ్డిగారు తెచ్చిన తీర్మానమును బలపరుస్తున్నాను. ఇక్కడ ఫిల్మ్ స్టూడియోలను కట్టడము మంచిదే దానివల్ల కొంత నిరుద్యోగ సమస్య తీరుతుంది మునిసిపాలటీలకు పన్నులు వస్తాయి సినీతారలు వుంటారు. మద్రాసులో వుండుటవల్ల వారు కట్టే ఇన్‌కమ్ టాక్సు అంతా ఆ గవర్నమెంటుకే పోతున్నది ఇక్కడ వుంటే మన ప్రభుత్వానికే వస్తుంది. ఇప్పుడు వచ్చే తెలుగుగాని హిందీ ఫిల్ములు చాల అసహ్యముగా వుంటున్నవి. సెన్సారు బోర్డు ఎట్లా పాస్ చేస్తున్నదో తెలియదు సినిమా చూసి దొంగతనము ఎట్లా చేసినది నేర్చుకొని దొంగతనము చేసినట్లు డక్కన్ క్రానికల్ పత్రికలో ఆ మధ్య వచ్చినది మంచిని నేర్చుకొనే విధంగా సినిమా వుండాలని మనవిచేస్తున్నాను

10-30 a. m. హైద్రాబాదులో కట్టాలన్నారు బాగానే వుంది. ఫిలిమ్‌లాండు అంతా కమ్మ వారి డామినేషన్ వుంది. యింకొకరిని రానివ్వరు రామారావు, నాగేశ్వరరావు ఎంత వయస్సు వచ్చినా వారే ఉంటున్నారు. కాని వేరే వారిని రానివ్వరు సినిమా వారు చెప్పటం వల్లనే యీ విషయం నాకు తెలిసింది హైదరాబాదు నుండి నాగేశ్వరరావు అనే ఆయన ఏవో వేషాలు వేసే వారు, అక్కడ యితరులను ఎంకరేజ్ చెయ్యటం లేదు. ఈనాడు హైదరాబాదులో పెట్టాలని అంటున్నారు సంతోషమే. నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందను కొంటున్నాను. పాగా పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణా ఎజిటేషన్ వల్ల వారు భయపడి రాలేదని చెప్పారు. వీరి బిజినెస్‌కు ఎజిటేషనుకు సంబంధం ఏమిటి? తెలంగాణా ఎజిటేషన్ పడుకొన్నదని అనుకోకూడదు. మళ్ళీ లేస్తుందని హెచ్చరిస్తున్నాను అలాగే ఆంధ్ర ఎజిటేషన్ పోయిందనుకొ కూడదు మళ్ళీ వస్తుందని మర్చిపోకూడదు సినిమా స్టార్స్‌కు డబ్బు సంపాదించటమే కాని ఆంధ్ర తెలంగాణా లతో సంబంధం లేదని చెబుతున్నాను. సినిమా కళాకారులను తయారు చేయటానికి బొంబాయి, పూనాలలో ఇన్స్టిట్యూషన్స్ వున్నాయి. ఇక్కడ కూడా స్థాపిస్తే ఇక్కడి వారికి అవకాశం దొరుకుతుందని మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను

శ్రీ సి.హెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, ఎన్ని విధాల యోచించినా యీ తీర్మానాన్ని ఆమోదించటానికి నాకు అంగీకారము కుదుర లేదు. మొట్టమొదట విషయం సినిమా అభివృద్ధి నిమిత్తం యీ సంస్థను ఇక్కడ నిర్మాణం చేయాలని కోరారు. అభివృద్ధి అనేమాట వివాద గ్రస్తమైనదిగావుంది. సినిమా పరిశ్రమ తీరుతెన్నులు, దాని పోకడ చూస్తే సమాజం అభివృద్ధి పడుతున్నది అనుకొన్నంత పొరబాటు మరొకటి లేదు. సమాజాన్ని ఎంత పాడుచేయాలో, ఎన్ని తప్పుడు త్రోవలు త్రిప్పాలో అంతా చేస్తున్నది దీనిలో రుజువు కావా లంటే వీధులలో అంటించే వాల్ పోస్టర్లను చూస్తే చాలు. అవి చూస్తే మనసు

ఏమవుతుందనేది చెప్పటం దుర్భరం అటువంటి పరిశ్రమను మనం ప్రోత్సహించాలా? ఇది పరిశ్రమా? ఇది కళాపోషణా? యీనాడు సినిమా పరిశ్రమ అన్ని విధాలా యువకులను పాడుచేస్తున్నది. బ్రోతల్ హౌస్ కంటే అధ్వాన్నంగా తెరపైన కన్పిస్తారు, వారిని సోషల్ క్రిమినల్స్ క్రింద ట్రీట్ చేసి శిక్షించాలి.

శ్రీ పి జనార్ధనరెడ్డి — బ్రోతల్ హౌస్ మాదిరిగా వుంటున్నాయని అన్నారు. మీరు సినిమా చూశారా?

**Sri Ch. Parasurama Naidu**·—Mr. Janardhan Reddy can accompany me and then he will be enlightened. సినిమాలో పడకగదులు ఎలా వుంటున్నాయో నేను చెప్పాలా? ఇది పరిశ్రమగా నడవదు. ఏ పరిశ్రమ అయినా ప్రజలను అభివృద్ధి పర్చేదిగా, ప్రజల మనస్థత్వాన్ని పెంచేదిగా వుండాలి కాని యీ సినీ పరిశ్రమ చెడుగా వుంది. సినిమా పరిశ్రమ అభివృద్ధి కావాలనే అభిప్రాయంలో బేధాభిప్రాయం లేదు కాని ఎలా అభివృద్ధి చేయాలనేది నేను ఇది వరలో కొన్ని సూచనలు చేశాను కాని నేను ప్రతిపాదించిన తీర్మానాన్ని దురదృష్టవశాత్తూ ప్రభుత్వం అంగీకరించలేకపోయింది సినిమాలు తీయటానికి సబ్సిడీలు ఇస్తున్నారు. అటువంటప్పుడు యువకులను పాడు చేసే సినిమాలు తీయవద్దని చెప్పే బాధ్యత మన మీద వుంది గోడల మీద ప్రదర్శించే బొమ్మలు యువకులను పాడు చేస్తున్నాయి సినిమాలు క్వాలిటేటివ్ గా వుండాలి నేను ఒక మిత్రుడితో సినిమాకు వెళ్లి వస్తున్నాను రెస్పాన్సిబుల్ హై ప్లేస్ లేడి ఆమె భర్త సినిమా నుండి వస్తూ పిల్లలకు ఈ సినిమా చూపిస్తే నేను ఒప్పుకోను అని చేప్పటం నేను విన్నాను ప్రభుత్వం సినిమాలకు సబ్సిడి ఇచ్చి యువకులను పాడు చేసే విధానాన్ని ప్రోత్సహించడం తగదని మనవి చేస్తున్నాను శ్రీనివాసులు రెడ్డిగారు తిరుపతిలో కూడా ఏర్పాటు చేయాలని చెప్పారు ఇక దేముడి చుట్టూ గాక వీరి చుట్టూ ప్రజలు చేరితే ఏదో చక్కగా తయారవుతుంది తిరుపతి ప్రతిభ ఏమిటి? విశాఖపట్టణంలో 30 సంవత్సరాల క్రితం గొట్టిముక్కల జగన్నాధరాజు గారు సీతమ్మధార దగ్గర జయప్రద అనే సినిమాను ఐడియల్ గా తీశారు. తిరుపతిలోనే స్టోర్స్, స్టూడియోస్ అంటే వారు మద్రాసులోనే వుంటారు, హైదరాబాదుకు రారు మద్రాసులో అన్ని వున్నాయి, ఖుషీగా వుంటారు, 10-40 a.m.
అందుకని ఆ ప్రతిపాదన సరైనటువంటిది గాదు. అసలే డబ్బు చాలని పరిస్థితిలో మనము వున్నాము ఆ స్కీము కావాలి, యీ ప్రాజక్టు, యీ రోడ్ కావాలి అంటేనే మంత్రిగారు డబ్బు లేదంటారు ఆ పరిస్థితిలో యీ సినిమా పరిశ్రమకు కోటానుకోట్లు వినియోగించుమని చెప్పడం సమంజసమైన విషయం గాదు. డబ్బు వుంటే మా వరహాలగడ్డ స్కీము వుండిపోయింది, ఇరిగేషన్ మంత్రిగారు చేస్తామని వాగ్దానాలు చేస్తున్నారు గాని చేయడంలేదు, అటువంటి దానికి ఖర్చు పెట్టాలి. కాని యీ పరిశ్రమకు వినియోగించకూడదు క్రీడా రంగములో కళా రంగములో ఎందరో మహానుభావులు ఎంతో డబ్బు పెట్టి లాభాలు సంపాదించి ప్రజలను నాశనం చేయడానికి కారకులు అవుతున్నారు. ఇంకా కానీ ఖర్చుపెట్టవలసిన అవసరము లేదు ఆర్థిక మంత్రిగా వున్న రంగారెడ్డిగారు యీ డబ్బు దాని క్రింద పోకుండా ఆపవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, మా మిత్రులు పరశురామనాయుడు గారికి ఏ ఫిల్మ్ ఆదర్శించి చిత్తువత్తు అయింది తెలియదు మొత్తం మీద నగ్నంగా ప్రదర్శించబడే చిత్రాలు సెన్సార్ బోర్డు తీసివేయబడేటట్లు రంగారెడ్డిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. స్టూడియోస్ విషయములో శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పారు అవి బొంబాయి మదరాసు నగరాలలో బాగా అభివృద్ధిలోకి వచ్చి ఆ రాష్ట్రాలు బాగా డబ్బు సమకూర్చుంటున్న విషయం గౌరవ సభ్యులకు తెలుసు మన ప్రాంతపు యాక్టర్సు కూడా ఆ స్టూడియోస్‌లో పని చేసి కొంత డబ్బు గడిస్తున్నారుతప్ప తద్వారా మన రాష్ట్రానికి డబ్బు ఏమి రావడం లేదు ఒక్కొక్కరికి ఒక అభిప్రాయం వుంటుంది ఈ రాష్ట్రములో ఒకరు ఫిల్ము తీయకూడదు అంటే మిగతా వారు తీయాలనే వారు వున్నారు కాని సినిమాలలో అశ్లీలమైన పోర్షన్స్ లేకుండా చూడవలసిన బాధ్యత సెన్సార్ బోర్డు మీద వుంటుంది. ఆ మేరకు ప్రభుత్వం కూడా, ఒకవేళ అలాంటివాటికి సెన్సార్ బోర్డు పర్మిషన్ యిచ్చినా, అది కాదని ఆ పోర్షన్స్ తీసివేయబడేట్లు చూడాలి సినిమాలు లేకుండా చేయడం సబబు అయింది గాదు. హైదరాబాదులో ఒక స్టూడియో వుండినది. రెండు మూల పడినవి. బ్రహ్మానందరెడ్డిగారి టైము నుండి ఎంకరేజ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి. స్టూడియోస్‌కు స్థలానికి కొంత డబ్బు యివ్వడం అయింది. అయినా ఏ కారణంచేతనోగాని హైదరాబాదు ఆకర్షించబడడంలేదు. మదరాసు స్టూడియోస్ వారు మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వచ్చి హైదరాబాదుకు వచ్చి సినిమాలు తీస్తున్నారు గత పర్యాయం శాసనసభలో చర్చకు వచ్చింది. నీడలేని ఆడది అనే సినిమా తీసినప్పుడు మద్రాసులో ఏ గవర్నమెంటు హాస్పిటలు గూడా ఫిల్ము తీయడానికి అవకాశం యివ్వకపోతే మన గాంధీహాస్పిటలు అధికార వర్గం ఆ అవకాశం యిచ్చి అది తీసేట్లు చేశారు. మన రాష్ట్రంలో మంచి పట్టణాలు వున్నవి మంచి సీనరీ వుంది. సముద్రప్రాంతాలు వున్నవి, బీచులు వున్నవి ఇతర రాష్ట్రాలలో ఏ సౌకర్యాలు, అవకాశాలు వున్నవో అవి అన్ని మన రాష్ట్రంలో వున్నప్పటికి స్టూడియోస్ పెట్టడానికి ఏమి యిబ్బంది ఏర్పడుతున్నదో దానిగురించి ప్రభుత్వం ఆలోచన చేసి యిక్కడ ఎక్కువ స్టూడియోస్ పెట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను ప్రత్యేకించి యీ శాఖను చేపట్టిన మంత్రిగారు కళాప్రపూర్ణుడు. వారికి తెలియని విషయం లేనేలేదు, వారు తలుచుకుంటే మదరాసు యాక్టర్సును అమాంతంగా బిల్డింగ్సుతో సహా తీసుకువచ్చి హైదరాబాదులో పెట్టగలరు కాబట్టి వారు యీ విషయంలో శ్రద్ధ తీసుకోవాలి. ఫైనాన్సు, యీ శాఖ రెండు వారి చేతిలోనే వున్నవి. కాబట్టి ముఖ్యమంత్రిగారిని కేబినెట్‌ను ఒప్పించి కొంత డబ్బు పెట్టి ఎరవేసి లాక్కోవాలి. ఇది బిజినెస్‌కు సంబంధించిన వ్యవహారం పది లక్షలు ఖర్చు పెడితే పది కోట్లు సంపాదించేగలిగే యిండస్ట్రీ. దీనిమీద డబ్బు ఖర్చు పెడితే వేస్టు అనుకోరాదు. హైదరాబాదు ఆ పరిశ్రమకు అన్నివిధాల అనుకూలమైన ప్రదేశం. కనీసం, అయిదారు స్టూడియోస్ అయినా హైదరాబాదులో ఏర్పడేట్లు చూడవలసిన

వలసిన బాధ్యత మంత్రిగారి మీద వుంది. మనం పేపర్లలో చూస్తూవుంటాము, మిత్రులు చెబుతూ వుంటారు, సినిమాలు చూచిన తరువాత వాటిలో యాక్టు చేయాలనే వుద్దేశంతో కొందరు యువతీ యువకులు మద్రాసు వెళ్ళుతూవుంటారు. వెళ్లినవారిలో 99 శాతం మంది నిరాశతో వాపసు వస్తూవుంటారు కొంత నష్ట పడి వస్తారు. అది అంతా వివరించి చెప్పవలసిన అవసరంలేదు మొత్తానికి కొత్తగా యాక్టర్సు కావాలనుకునేవారికి అవకాశం లేకుండా పోతున్నది ఇప్ప టికి 50, 60 ఏండ్లు వున్నవారు హీరోలు. హీరోయిన్స్ పాతిక ఏ డ్ల పాత్రి లను వేసి రసికులను ఆనందపరిచే సినిమాలను తీస్తున్నారు తప్ప కొత్త వారికి అవకాశం లేకుండా పోతున్నది. మన రాష్ట్రంలో కొత్త నటీనటులు చక్కగా పాట పాడేవారు వున్నారు ప్రభుత్వం కొత్త స్టూడియోస్ ఏర్పాటుచేసి అలాంటివారికి అవకాశం కల్పించేట్లు చూడాలని కోరుతున్నాను ఈమధ్యన హైదరాబాదులో స్త్రీలు ఒక కమిటీని ఏర్పాటుచేసి బజార్లలో హోటల్స్‌లో ప్రదర్శింపబడే అశ్లీల సినిమా పోస్టర్సును తీసివేయాలని ఆందోళన చేస్తున్నారు ఈ విషయం శాసనసభలో కూడా ప్రతిసారి చర్చకు వస్తున్నది అయినా ఎక్కడ చూచిన పది పోస్టర్సులో 5 అశ్లీల పోస్టర్సు కనబడుతున్నాయి అలాంటి వాటిని తీసివేయడానికి మున్సిపలు కార్పొరేషన్ వారుగాని ప్రభుత్వంగాని ప్రయత్నం చేయడంలేదు వాటిని నిషేధించాలి. ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకొని అలాంటి పోస్టర్సు వేయకుండా చూడాలి మన దేశంలో అలాంటి ప్రదర్శన సహించరాని విషయం

ఒక వేళ ఇంగ్లీషు ఫిలిములలో ఉంటె ఉండవచ్చు ఆ దేశ వాతావరణా 10.50.a m.
నికి సరిపడవచ్చు కాని మన ప్రాంతంలో అటువంటివి వేయడం మంచిదికాదు. మిత్రులు హైద్రాబాదు కాని తిరుపతి కాని అనువయిన స్థలాలన్నారు. తిరుపతి మాత్రం సపోర్టు చేయవలసిన ప్రదేశం కాదు. అక్కడ మాత్రం స్టూడియో పెట్టవద్దు హైద్రాబాదులో పెట్టడానికి మంత్రిగారు ప్రయత్నం చేసి మద్రాసులో తెలుగు నటీనటులను ఆకర్షింపచేసి ఇక్కడనే స్టూడియో ఏర్పాటు చేస్తారని తిరుపతి మాత్రం ఇందునుంచి తీసివేస్తారని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జి. కమలాదేవి (పామర్రు) · —అధ్యక్షా, శ్రీ శ్రీనివాసుల్ రెడ్డి గారు ప్రతిపాదించిన ఫిలిము ఇండస్ట్రి అంప్రూవ్ చేయాలని ఉంది. కాని ఎక్కడ ఆ ఫిలిము ఇండస్ట్రీ పెట్టాలన్నప్పుడు తిరుపతి హిల్స్ అన్నారు వారు. అది మాత్రము బాగుండలేదు తిరుపతి హిల్స్ చాలా పవిత్రమయిన క్షేత్రము. ఆ దేవుని దర్శనానికి దేశం నలుమూలల నుంచి ప్రజలు వస్తారు భక్తితో దేవుని పూజిస్తారు అక్కడ యీ ఇండస్ట్రీ పెట్టినట్లయితే అక్కడ అశ్లీల సంఘటనలు జరిగే అవకాశం ఉంది ఏక్టరులు మంచివారయినప్పటికి ఆ పవిత్ర క్షేత్రము యొక్క శాంక్టిటి పోతుంది దేవస్థానం ఫండ్సు అనేకమయిన సంస్థలకు పురాతన కల్చర్సుకు, పురాతన దేవాలయాలకు అవి అభివృద్ధి చేయడానికి ఇస్తున్నారు. బ్యాంకులో మూలధనంగా మూలగడం లేదు. బ్యాంక్సుకూడ యీ డబ్బును కుటీర పరిశ్రమలకు చిన్నతరహా పరిశ్రమలకు ఇస్తున్నారేకాని ఏమీ దుర్వినియోగం చేయడం

లేదు. సద్వినియోగం చేస్తున్నారు. తిరుపతి హిల్స్ డిలిట్ చేసి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడయినా సరె యీ ఇండస్ట్రీ పెట్టండి ఆ ప్రాంతాలవారు అభివృద్ధి చేయడానికి దోహదమవుతుందని మనవిచేస్తూ శలవుతీసుకుంటున్నాను.

*శ్రీ జి సూర్యనారాయణ (పాయకరావుపేట) :—అధ్యక్షా, ఫిలిము పరిశ్రమ అభివృద్ధి గురించి శ్రీ శ్రీనివాసుల్ రెడ్డిగారు ప్రతిపాదించారు. మంచి ఉద్దేశంతోనే ప్రతిపాదించారు అయితే తిరుపతి అనడం బాగుండలేదు. తిరుపతి పవిత్రమయిన క్షేత్రం అక్కడ మాత్రము యీ ఫిలిము పరిశ్రమ నెలకొల్పరాదు. ఫిలిము పరిశ్రమ అంటె రకరకాలయిన కళాకారులు వస్తారు రకరకాలయిన ఫిలిములు తీస్తారు పవిత్ర క్షేత్రము వద్ద ఇటువంటి ఇండస్ట్రీ పెట్టడం మంచిదికాదని మనవి చేస్తున్నాను. పెద్దలు చెప్పినట్లుగా యీ ఇండస్ట్రీకి ఆదాయం బాగా వస్తుంది. జాగ్రత్తగా ఆదాయవ్యయాలు పరిశీలిస్తూండాలి ఎందుకంటె ఇప్పుడు ప్రపంచ మహాసభలు జరుగుతాయి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు అరెంజిమెంట్సుకే రెండులక్షలు రూ లు ఖర్చుచేస్తారు నటీనటులు రావాలంటె అయిదారు లక్షలు ఖర్చు అవుతుంది ఇటువంటివి తగ్గించాలి. కళాకారులు రావాలి కాని దానిపయిన డబ్బు వృధాగా ఖర్చు అవుతుంది కళకు ప్రభుత్వం డబ్బు ఖర్చు చేస్తున్నారు. సిబ్బంది ఖర్చు కొంచెం తగ్గించాలి నాగార్జునసాగరుడాములో హోటలు ఉంది దానిపయిన ఆదాయం 12 వేల ఖర్చు 15 వేలు అవుతోంది మన నాటక థియేటర్సుకుకూడా డబ్బుబాగానే వస్తుంది రవీంద్రభారతిలో ఆదాయంవస్తుంది. కాని ఇబ్బంది హెచ్చుగా ఉన్నది వారిక్రింద ఖర్చు ఎక్కువ అవుతోంది ప్రభుత్వముకు ఆదాయం రావాలంటె సిబ్బందిపయిన ఖర్చు తగ్గించాలి. ఇక సినిమాలలో ప్రేమకలాపాలు, దొంగతనాలు, హెచ్చుగా ఉంటూండడంవలన బాలబాలికలు చెడిపోతున్నారు ఇటువంటివి సెన్సారుబోర్డువారు జాగ్రత్తగా పరిశీలిస్తూండాలి. తిరుపతికి బదులుగా మా విశాఖపట్టణంలో యీ ఫిలిం స్టుడియో పెడితేబాగుంటుంది. విశాఖపట్టణమునకు ప్రాచీన చరిత్ర ఉంది అక్కడ సముద్రము కొండలున్నాయి విజయినగరం, వైజాగు, శ్రీకాకుళం జిల్లాలలో కళాకారులు హెచ్చుగా ఉన్నారు విజయనగరం కళాపోషకమయిన పట్టణం, విజయనగరంవారే సినిమాకాళారులు హెచ్చుగా ఉన్నారు. కాబట్టి వైజాగు విజయనగరం ప్రాంతాలలో యీ స్టుడియో స్థాపించాలనికోరుతున్నాను. ఇక ఎప్పుడు సినిమాలలో ముద్దులుపెట్టుకోవడం జేబులు కొట్టడం, మర్డరులు చేయడం లాంటి కథలేకాని పౌరాణికమైన పురాతన కథలు రావడంలేదు. జనంపూర్వము పురాణం చదివినా, తోలుబొమ్మలు ఆడించినా రామాయణంచదివినా తెల్లవారెసరికి వర్షంపండుతుందని నమ్మేవారు అలాగేవర్షాలు పడేవి. శ్రీ రంగారెడ్డిగారు కళాకారులు కాబట్టి నవీన పద్ధతిలో యీ ఇండస్ట్రీ నెలకొల్పిప్రోత్సాహిస్తారని నమ్ముతున్నాను. సురభి కంపెనివారు

11.00 a. m. విజయనగరంవారె. అటువంటి 50 కుటుంబాలు విజయనగరంలో ఉన్నారు. రోజూ బేరాలు ఉండవు విజయనగరంలో 50 కుటుంబాల కళాకారులుఉన్నారు. వాళ్లకు థియేటర్ ఒకటి కట్టిస్తే బాగుంటుంది. 50 కుటుంబాలవారు ఎక్కడైతే ఉంటారో

అక్కడ వారికి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీసు పెడితే నాటకాలు లేనప్పుడు వారు జీవించడానికి అవకాశం ఉంటుంది. అలాగ చేస్తే వారు బాగు పడతారు ఆ విధంగా ఆ కళాకారులు బయట ప్రాంతాలకు వెళ్లకుండా జీవనోపాధి కల్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను మన సెన్సార్ బోర్డులో అనుభవం ఉన్న వారిని వేయాలని కోరుతున్నాను. మన రంగారెడ్డిగారు దానికి చక్కటి వాతావరణం తీసుకొని వస్తారని ఆశిస్తున్నాను తిరుపతిలో స్టూడియో కట్టాలని ప్రతిపాదించారు. ఆ తిరుపతికి బదులు విజయనగరం, విశాఖపట్టణం ఆ ప్రాంతంలో కడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అక్కడ గవర్నమెంటు భూములు కూడా ఉన్నాయి. అక్కడ కడితే ప్రభుత్వానికి పెద్దగా ఆదాయం కూడా వస్తుంది నటీమణులకు, నటీనటులకు చాలా ఆస్థిపాస్తులు ఉన్నాయి కాబట్టి వారిని మనం ప్రోత్సహించనక్కర లేదు. బీభత్సులు అయిన కళాకారులకు ఆ సహాయం చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందులకు తమకు నా అభివందనములు తెలుపుకుంటూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎమ్ ఓంకార్ —అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈనాడు ఉన్నటువంటి సినీమాల పరిస్థితి చాలా వివరంగా వివరించారు ఏదైనా ఒక నిర్వివాదాంశం ఆర్థిక వ్యవస్థనుబట్టి కళలు కాని చరిత్ర కాని సంస్కృతి కాని ఉంటుంది. ఈనాడు గౌరవ సభ్యులు ఏవైతే అవాంఛనీయ విషయాలు ఉంటున్నాయని అంటున్నారో అవి అన్నీ కూడా ఈ కుళ్ళిపోయిన బూర్జువా సమాజపు లక్షణాలు తప్ప ఇంకేమీ కావని మనవి చేస్తున్నాను అసలు కళలను ప్రోత్సహించవలసిన అవసరం చాలా ఉన్నది. వాస్తవాన్ని చెప్పాలంటే ప్రజల జీవితాన్ని ప్రతిబింబించేదే కళ. అందుచేత కళ లేకుండా మానవ జీవితం అనేది ఇంతవరకు లేదు ఇకముందు కూడా ఉండదు. సినీమాలు కూడా కళలో ఒక భాగం కాబట్టి వాటిని తప్పని సరిగా ప్రభుత్వం ప్రోత్సహించాలి ప్రజలు తప్పకుండా పోషించుకుంటారు. మనం చూస్తూనే ఉన్నాము అభ్యుదయ ఫిలిమ్సు ఉన్నాయి. మనసులు మారాలి, అల్లూరి సీతారామరాజు, భూమి కోసం, శాంతి, రక్తకన్నీరు మొదలైనవి ఉన్నాయి ప్రజలు జీవితాన్ని ఒక మేరకు ప్రతిబింబించే ఫిలిమ్సు ఉండేవి. ఈనాడు సెన్సార్ బోర్డు అధికారంలో ఉన్నటువంటి బూర్జువా భూస్వామ్య వర్గాల ఈ ప్రభుత్వం తమ వర్గ ప్రయోజనాలకు దెబ్బ తగులుతుందనే దృష్టితో వాటిని సరిగా అనుమతించక పోవడం, అనేక కత్తిరింపులు చేయడం జరుగుతున్నది వీటి మూలంగా లక్షల కొలది, కోట్ల కొలది పెట్టుబడి పెడితే పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో రాదో అనే భయంతో అటువంటి అభ్యుదయ ఫిలిమ్సుకు ప్రోత్సాహం లేదనేది మనం స్పష్టంగా చూస్తున్నాము ఈనాడు ఫిలిమ్సు అనేటటు వంటిది పరిశ్రమలో ఒక భాగం కాబట్టి ఈఫిలిం పరిశ్రమను పారిశ్రామికాభివృద్ధి కోసం అప్రయత్నం చేసే మనం అన్నివిధాలుగా ప్రోత్సహించవలసి ఉన్నది తప్పనిసరిగా దీనిని ప్రోత్సహించాలి. తెలుగు జాతి బాగా అభివృద్ధి చెందిన జాతులలో ఒకటి చరిత్ర కాని, సంస్కృతి కాని మహోన్నతంగా వృద్ధి చెందిన విషయం అందరికి తెలుసు. సినీ పరిశ్రమ కేంద్రం మద్రాసులో ఉండిపోయింది. దానికి అనేక

కారణాలుఉన్నాయి ఆ కేంద్రాన్ని మద్రాసునుంచి హైదరాబాద్ కుతరలించుకొని రావాలంటే ఒక వాస్తవాన్ని గమనించవలసి ఉంటుంది. మళ్లీ తెలంగాణాలేస్తుంది అని ఈశ్వరీబాయిగారుఅన్నారు ఆంధ్ర గోబ్యాక్, గోంగూరగోబ్యాక్ అన్న తరువాత ఇంకెవ్వరు వస్తారు. ఏవరు పోతారు? ఇది చాలా దురదృష్టకరమైన పరిస్థితి. తెలుగు జాతిలో ఉన్నటువంటి చీలికలు దానిని అనుసరించి ఒకరికి వ్యతిరేకంగా అరవడం వల్ల ఇతర పరిశ్రమలకు కూడా ఆటంకం కలిగింది. దీనివల్ల ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి కూడా ఆటంకం కలిగిందని మనం గమనించాలి. భవిష్యత్తులో అటువంటివి రాకుండా తెలుగు జాతి అభివృద్ధి కాపాడుకోవాలి. బిజినెస్ కోసం వచ్చే వారికి ఆంధ్ర ఏమిటి, తెలంగాణా ఏమిటి అని అతి తేలిక మాటలు ప్రయోజనం కాదు. తెలుగు జాతి సమైక్యతను ఎంత ఎక్కువగా కాపాడుకుంటే అంత ఎక్కువగా ఈ పరిశ్రమ అభివృద్ధి కావడానికి భౌతిక పునాది ఏర్పడుతుంది. పెట్టుబడి పెట్టేదానికి కాని ఇక్కడకు వచ్చే దానికి కాని విశ్వాసం కలుగుతుందని నేను మనవిచేస్తున్నాను ఇక్కడ స్టుడియోలు ఉన్నప్పుడే ఆ పరిశ్రమ అభివృద్ధి అవుతుంది వారు హిందీ, తెలుగు, కర్నాటక, మళయాళం, తమిళం మొదలైన ఫిలిమ్సులో ప్రదర్శించేవారు ప్రత్యేకంగా హైదరాబాద్ లో ఎంతవరకు ఉంటారనేది వేరేవిషయం. ఇక్కడ స్థానికంగా తెలుగు దేశంలో పుట్టి, పెరిగినటువంటి వారు నలుగురురికి తెలియకుండా ఉన్నటువంటి కళాకారులు ఉన్నారు వారికి ప్రోత్సాహం లేక రాణించడంలేదు. ఈనాడు అనేక మంది ఈ తారాగణానికి మించినటువంటివారు తెరమందుకు రానటువంటివారు మన తెలుగు దేశంలో ఉన్నారని దృష్టిలో ఉంచుకోవాలి స్టూడియోలు ఎక్కడ ఉండాలనే వివాదంలోకి నేను పోను. హైదరాబాద్ రాజధాని కాబట్టి స్పష్టంగా హైదరాబాదులో అనేక అవ
11-10a.m. కాశాలు ఉంటాయి. ఇదివరకు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలం నుండి ఇక్కడ ఫిలిమ్ తీసినవారికి 50వేల రు లు చొప్పున ఇచ్చేవారు ఇపుడు ఆ సబ్సిడీ లక్ష రు.లకు పెంచారు. అయితే ఇట్లా ఇవ్వడానికి నేను వ్యతిరేకము కాదు అయితే మనము ఇచ్చే డబ్బు సద్వినియోగం అయ్యేటట్లు, అది ఇక్కడ పెట్టుబడిగా నిలిచేటట్లు ఉండాలని నా భావము, మనం పెట్టే పెట్టుబడి తిరిగి మనకు ఉపయోగపడేవిధంగా, ఇక్కడ స్థిరంగా నిలబడేవిధంగా ఉండాలని నా ఉద్దేశ్యము. ప్రయివేట్ వారు హోటల్స్ పెట్టడానికి బ్యాంకులు అప్పులు ఇస్తున్నట్లుగా, మన రాష్ట్రింలో ఇక్కడ ఫిలిమ్ స్టూడియోల నిర్మాణానికికూడ అప్పులిచ్చే విధంగా చేయవచ్చును. ఏ మైనప్పటికి—మొత్తముమీద ఇక్కడ ఫిలిమ్ పరిశ్రమాభివృద్ధికి చర్యలు తీసుకోవలసిన అవసరము, బాధ్యత యీప్రభుత్వముమీద ఉన్నదని మనవిచేస్తున్నాను. ఈ ఫిలిమ్ సెన్సార్ బోర్డు హైదరాబాదులో ఉండితీరాలి తెలుగుఫిలిమ్స్ సెన్సార్ చేసే అధికారులు తెలుగువారే ఉండాలితప్ప ఇంకొకరు ఉండటానికి వీలులేదు ఆ సెన్సార్ బోర్డు స్థానం ఇంకొకచోట ఉండటానికి వీలు లేదు. ఆ బోర్డుకూడ మన స్టేటులోనే హైదరాబాద్ లో ఉండాలని, ఆవిధంగా చేస్తే ఇక్కడ ఫిలిమ్ పరిశ్రమ అభివృద్ధి కావడానికి బాగా దోహదము కలుగుతుందని మనవిచేస్తున్నాను మనము మన శాసనసభలో ఆర్థిక విషయాలు

రాజకీయ విషయాలేకాకుండా, కళలుగురించి కూడ చర్చించటము చాలా ముదావహామైన విషయము ప్రపంచముయొక్క అభివృద్ధిగమనంతో— ముఖ్యంగా ఆర్థిక రంగంలో వస్తున్నటువంటి మార్పులననుసరించి సాంఘిక, కళా రంగాలలో మార్పులు వస్తూవుంటాయి ఆ మార్పులకు ప్రభుత్వం అడ్డుతగులుతుంటే—ఆ ఫలితాలను కుంటుపరచినట్లు అవుతుంది. అభ్యుదయ ఫిలిమ్స్‌ను, అభ్యుదయ రచనలను, అభ్యుదయ సాహిత్యమును ప్రోత్సహించవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద ఉంటుంది ప్రభుత్వం దానికి అడ్డుపడితే— అభ్యుదయం అభివృద్ధి కుంటుపడుతుంది అది సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను ఎవరైనా పొరపాట్లు చేస్తే—ఆ పొరపాట్లకు సంబంధించినంత వరకు వారిని శిక్షిస్తే బాగుంటుంది ప్రభుత్వము సోషలిజం గురించి చెబుతున్నది. అయితే సోషలిస్ట్ భావాలు కలిగిన అభ్యుదయ భావాలు కలిగిన రచయితలను కళాకారులన–వారికి మార్క్సిస్ట్ భావాలు నక్సలైట్స్ భావాలు కలవారని చెప్పి-విచక్షణ చూపి, వారిని డిటెన్షన్‌లో పెట్టటంగాని, వారిని కష్టాలపాలు చేయటంగాని, వారి ఆఫీసును దగ్ధము చేయటంగాని, వారి సాహిత్యాన్నే నిషేధించటంగాని–ఇది కళలను పోషించే చర్య మాత్రము కాదని చెబుతున్నాను వారు ఏదైనా తప్పు చేస్తే—చట్టప్రకారము వారిపై చర్య తీసుకోండి వారు ఎవరినైనా కొడితే—ఆ కొట్టినందుకు వారిని శిక్షించండి అంతేగాని–నీకు యీ అభిప్రాయాలు ఉన్నవి, నిన్ను అణచివేస్తాను — అనిచెప్పి, చర్యలు తీసికొనే ప్రభుత్వము ఇంతవరకు ప్రపంచములో ఏదీ నిలువ లేదు చరిత్రలో ఆ ప్రభుత్వాలన్ని పతనమైపోయినవి ఈ ప్రభుత్వము కూడ అటువంటి చర్యలే తీసుకొంటే—యీ ప్రభుత్వానికి కూడ అదే గతి పడుతుందని తెలియజేస్తున్నాను ఇవాళ మన శాసనసభలో యీ తీర్మానము తీసుకువచ్చినందుకు, దీనిపై సమగ్ర చర్చ జరుగుతున్నందుకు నా ఆనందాన్ని తెలియచేస్తూ. ప్రభుత్వము యీ సినిమా రంగాన్ని ప్రోత్సహించవలసిన బాధ్యత తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Sri M. Yellappa in the Chair)

శ్రీ పి శ్రీరామూర్తి —అధ్యక్షా, గౌ. నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. చాలామంది సభ్యులు యీ సినిమా ప్రొడక్షన్‌లో ఉన్నటువంటి అవకతవకలు గురించి, కొన్ని అసభ్యకరమైన విషయాలు గురించి విమర్శించటం జరిగింది. అయితే మద్రాసు రాష్ట్రాన్ని, మన రాష్ట్రాన్ని పోల్చి చూస్తే-మద్రాసు రాష్ట్రములో ప్రజల మీద హెచ్చు పన్నుల భారం లేకుండా, రైతు మీద వ్యవసాయపుపన్ను అన్నది లేకుండా, మద్యపానాన్ని గూడా నిషేధించి తద్వారా వచ్చే 50 కోట్ల రులు కూడ విడిచిపెట్టుకొని అక్కడి ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నారు. దానికి కారణము-అక్కడ ప్రభుత్వము యీ సినిమాలు, యీ సినిమా స్టూడియోల వల్ల వస్తున్న రాబడియే నని మనవి చేస్తున్నాను కాబట్టి మన ప్రభుత్వము మన రాష్ట్రములోనే యీ సినిమాపరిశ్రమను అభివృద్ధి చేసి, ఇక్కడే స్టూడియోలు అభివృద్ధి చేస్తే-మన రైతులపైన, ప్రజలపైన పన్నుల భారం తగ్గించటానికి అవకాశం ఉంటుంది, మన ప్రభుత్వము

యీ సినిమా పరిశ్రమకు ఏదో సహాయం చేస్తున్నామనే సంతృప్తి పడటముతప్పితే మన రాష్ట్రములో సినిమా పరిశ్రమాభివృద్ధికి సరైన శ్రద్ధ చూపిస్తున్నారనే విశ్వాసం నాకు మాత్రం లేదు ప్రస్తుతం గౌ రంగారెడ్డిగారు యీ శాఖకుమంత్రులుగా వచ్చారు వారికి విషయాలన్నీ చక్కగా బాగా తెలుసు. వారు తప్పకుండా మన రాష్ట్రంలో కొన్ని స్టూడియోలు పెట్టించి, తద్వారా మన ప్రభుత్వానికి ఆర్థికాభివృద్ధి సమకూరుస్తారనే విశ్వాసం నాకు ఉంది అసభ్యకరమైన సినిమాలు కొన్ని తీయటం జరుగుతున్నది సెన్సార్ బోర్డ్ వారు అటువంటి వారికి 'ఏ'సర్టిఫికేట్ ఇస్తున్నారు ఎ—అంటే ఎడల్ట్స్ మాత్రమే చూడాలి అంటారు. కాని ఆ సినిమాలు చూసేది స్త్రీలు, పిల్లలే చూస్తున్నారు. అది చాలా అనర్థాలకు దారి తీస్తున్నది. సాంఘిక ప్రయోజనాలు ఉండే చిత్రాలకు, మైథలాజికల్ చిత్రాలకు ప్రజలకు విజ్ఞానం పెంపొందించే చిత్రాలకు ప్రభుత్వం ఒక లక్షయేకాదు, మూడు లక్షలు సబ్సిడి ఇచ్చినా ప్రయోజనం ఉంటుంది మన స్టేటులో తీసిన చిత్రానికి లక్ష రూపాయలు సబ్సిడీ ఇస్తామంటే—చిన్న యాక్టర్సుతో ఒకటి రెండు లక్షలతో సినిమా తీసి, 4 లక్షల రూపాయలు డబ్బు చేసుకొంటున్నారు మనం ఇచ్చే సబ్సిడీ ప్రజలకు ఉపయోగపడేటట్లు చేయాలి శ్రీనివాసులు రెడ్డిగారు తిరుపతిలో స్టూడియో కట్టించాలని చెప్పారు అక్కడ భగవంతుడు అనేవాడు ఉన్నాడు అనేకమంది ప్రజలు అక్కడకు వెడుతున్నారు. ఈనాడు తిరుపతిలో స్టూడియో లేకపోయినా, అక్కడ ఆ ప్రాంతంలో చాలా సినిమాలు తీస్తున్నారు తిరుపతి దేవుడికి సంబంధించి-శ్రీ వేంకటేశ్వరవైభవం-అని ఒక చిత్రం తీసి, కొద్ది లాభంతో అమ్మితే-ఆ చిత్రంద్వారా లక్షల రూపాయలు సంపాదించుకొన్నారు వారు తిరుపతి దేవుని ప్రక్కనే స్టూడియో కట్టాలని చెప్పలేదు. అక్కడ 15 మైళ్ళ విస్తీర్ణముగల కొండ ఉంది అక్కడే ఎక్కడో ఒకచోట స్టూడియో కట్టాలని చెబుతున్నారు పూర్వము ఫిలిమ్స్ మద్రాసులో బొంబాయిలో ఉండే స్టూడియోలలో తీస్తూ ఉండేవారు ఇపుడు అవుట్ డోర్ షూటింగ్స్‌తో తీస్తున్నారు. అయితే దానివల్ల కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది. అందువల్ల వారు ప్రజలతాలుకు డబ్బు-బ్లాక్ మనీ ఖర్చుపెట్టి చేస్తున్నారు. బ్లాక్ మనీ తీసుకొంటున్నారు కాబట్టి అటువంటి అవకాశం లేకుండా ప్రభుత్వము మన రాష్ట్రములో హైదరాబాద్‌లో గాని, మరెక్కడైనాగాని ఎక్కువగా స్టూడియోలు కట్టటానికి ప్రాముఖ్యత ఇచ్చి, ప్రభుత్వం—యీ సినిమా మంచిది, ప్రజల విజ్ఞానానికి ఉపయోగపడుతుంది-అనుకొనే ఫిలిమ్‌కు ఒక లక్ష కాదు, 4, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఎంకరేజ్ చేయటానికి ప్రయత్నించాలని కోరుతూ శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

11-20 a.m.

శ్రీ వి బి తిరుమలయ్య:— అధ్యక్షా, మన రాష్ట్రంలో స్టూడియోలు నిర్మించే విషయంలో శ్రీనివాసులురెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానమును బలపరుస్తున్నాను ఇపుడు సినిమా స్టూడియోలు మద్రాసులో ఉన్నందువల్ల —మన డబ్బు అంతా కూడ మద్రాసుకు పోతున్నది. కాబట్టి ఫిలిమ్ స్టూడియోలు మన రాష్ట్రంలో

ఏర్పాటు చేయటానికి తగిన శ్రద్ధ మన గౌరవ మంత్రిగారు తీసుకోవాలి. వారికి చాలా అనుభవం ఉంది. మన రాష్ట్రంలో స్టూడియోలు పెట్టి అభివృద్ధి చేస్తే— మద్రాసుకు పోయే డబ్బు మనకు మిగులుతుంది. మనం ఎన్నో సినిమాలు తీస్తున్నాము. ఆ డబ్బు అంతా మద్రాసుకు ఎగుమతి అవుతున్నది. ఆ స్టూడియోలు మన రాష్ట్రంలో పెట్టుకొంటే ఆ డబ్బు మన గవర్నమెంటుకే వస్తుంది.

అందుగురించి దీనిని మన రాష్ట్రంలో పెట్టినట్లయితే గవర్నమెంటుకు డబ్బు వస్తుంది ఆ డబ్బుతో ఏదైనా పనులు చేసుకోడానికి అవకాశం కలుగుతుంది. శ్రీరాములుగారు చెప్పినట్లుగా కొన్ని లక్షల రూపాయలు యిచ్చి దానిని అభివృద్ధి చేసినట్లయితే దానిపైన మన రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. ఈ హౌస్‌లో అందరు దానిని బలపరుస్తున్నారు కాబట్టి వెంటనే అందుకు చర్య తీసుకొని తొందరలోనే మినిష్టర్ గారు దానికి డబ్బు యిచ్చి దానిని నెలకొల్పుతారని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రం వెనకబడి పోయింది కొంతమందికి యిక్కడ అవకాశం దొరుకుతుంది. చదువుకొని పాటలు, ఆటలు నేర్చిన వారికి అవకాశం లేకుండా పోయింది. అక్కడ వారినే తీసుకుంటున్నారుగాని మన రాష్ట్రంలో వారిని తీసుకోవడంలేదు. మన రాష్ట్రంలో నెలకొల్పినట్లయితే మన రాష్ట్రంలో కొంతమందికి అవకాశం కలుగుతుంది అభివృద్ధి చెందుతారు కొంతమంది పాటలు ఆటలు నేర్చిన వారు ఉన్నారు కనుక దానికి ప్రాముఖ్యత యిచ్చి గవర్నమెంటు చేపట్టినట్లయితే గవర్నమెంటుకు లాభం ఉంటుంది, వారికి కూడ ఒక విధంగా ఎంప్లాయిమెంట్ ఉంటుంది. దీనిని బలపరుస్తూ యింతటితో విరమించుకుంటున్నాను. 11-20 a.m.

శ్రీ సి పి హెచ్ రామజోగయ్య (పాలకొల్లు) :—అధ్యక్షా, శ్రీనివాసులు రెడ్డిగారు చిత్రపరిశ్రమకు సంబంధించి ఒక రిజల్యూషన్ తీసుకువచ్చి ప్రభుత్వం వారికి ఈ పరిశ్రమ గురించి సభ్యుల యొక్క అభిప్రాయాలు తెలియపరిచే అవకాశం యిచ్చినందుకు వారికి నేను ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ రిజల్యూషన్‌లో ప్రభుత్వం హైదరాబాద్‌లో గాని తిరుపతిలో గాని స్వంత స్టూడియో నిర్మాణం చేయాలని కోరినారు. దానిపై కొంతమంది సభ్యులు మాట్లాడుతూ తిరుపతి చాల పవిత్రమైన ప్రదేశం అని, అక్కడ ఈ కలుషితమైనటువంటి చిత్ర నిర్మాణం సరైనది కాదని మనవి చేశారు చిత్ర పరిశ్రమ కలుషితమైన పరిశ్రమ అనే అభిప్రాయం సరైనది కాదని మనవి చేస్తున్నాను. మన రాజకీయ వేత్తలకన్న చిత్ర పరిశ్రమలో కారెక్టరు ఉన్నటువంటి వ్యక్తులు చాలమంది ఉన్నారని మనవి చేస్తున్నాను. కాబట్టి కలుషితం అనే పేరుతో ఏ ప్రదేశం అనే నిర్ణయం తీసుకోవడం సరైనది కాదు. ఎక్కడ వాతావరణం ఉన్నది, ఎక్కడ అవకాశం యున్నదనే దృష్టితో మాత్రమే చేపట్టాలని మనవి చేస్తున్నాను. పూర్వం హైదరాబాద్ ఫిలిం స్టూడియో నిర్మాణానికి మంచి వాతావరణం కలిగి యున్నది. గతంలో నేను చెప్పలేనుగాని ఈ మధ్య ప్రాంతీయ విభేదాలు విడివి పెట్టి ఖచ్చితంగా ఈ రాష్ట్రం ఏక రాష్ట్రంగా ఉంటుందని అభిప్రాయం చిత్ర పరిశ్రమలో ఉండే పెద్దలందరికి కలగడం ఒక కారణం గతంలో వలె కాకుండా ప్రస్తుతం ఈ యిన్‌ఫర్మేషన్ పోర్టుఫోలియో ఒక సీనియరు సభ్యుడు ముఖ్యంగా ఫైనాన్సు పోర్టుఫోలియో కూడ చేతిలో కలిగిన సభ్యుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారి చేతిలో ఈ పోర్టుఫోలియో ఉండడం రెండవ

కారణం అని మనవి చేస్తున్నాను. ఈ సినిమా పరిశ్రమ శ్రీనివాసులు రెడ్డిగారు ఉదహరించినట్లుగా మద్రాసు నుంచి ఆర్టిస్టులను తీసుకువచ్చి హైదరాబాద్‌లో మకాం చేయించినంతమాత్రాన సినిమా పరిశ్రమ హైదరాబాద్‌లో అభివృద్ధి చెందదు. దానికి కారణం సినిమా తీసేవారు ఆర్టిస్ట్స్ కాదు ప్రొడ్యూసర్సు ప్రొడ్యూసరును మద్రాసు నుంచి తరలించి హైదరాబాద్‌లో సినిమాలు తీసే అవకాశం కలిగించిన నాడే ప్రతి ప్రొడ్యూసర్ హైదరాబాద్‌లో సినిమా తీయగలని ఆర్టిస్టులను టెక్నీషియన్స్‌ను మద్రాసులో ఉండే వారందరిని హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఏర్పడుతుంది హిందీ చిత్రాల తరువాత ఎక్కువ చిత్రాలను నిర్మించినటువంటిది మన తెలుగు చిత్ర పరిశ్రమ. ఎక్కువమంది ప్రొడ్యూసర్స్ తయారై ఎక్కువ చిత్రాలను తెలుగులో నిర్మించగలుగుతున్నారు. వీరు నిర్మించిన చిత్రాలలో నూటికి 90 చిత్రాలు ఫెయిల్యూర్ అవడం వల్ల యివ్వాళ తీసినటువంటి ప్రొడ్యూసర్ మరో చిత్రం నిర్మాణం చేయడానికి జంకి నష్టపడి యింటికి వెళ్ళే పరిస్థితులు ఉన్నాయి. దానికి కారణం మద్రాసులో ఉండే స్టూడియో రేట్స్. మద్రాసులో దీనికి కావలసిన పరికరాల రేట్స్‌కు సంబంధించిన రేట్స్ ఎక్కువ కావడం వల్ల ప్రొడ్యూసర్ నిర్మాణం చేసే చిత్రానికి ఎక్కువ పెట్టుబడి అవుతున్నది. రెండవది, ఎక్కువ పెట్టుబడితో నిర్మించిన చిత్రం ఎగ్జిబిటర్సు. థియేటర్స్ ద్వారా ఎగ్జిబిట్ చేసినప్పుడు థియేటర్స్ యజమానులు వారి యొక్క లాభాల నిమిత్తం ప్రభుత్వానికి యివ్వవలసిన ఎక్కువ సేల్స్‌టాక్స్ ప్రొడ్యూసరుకు యివ్వవలసిన షేరు యివ్వకుండా ఎగ్జిబిటర్స్ యొక్క మేనేజ్‌మెంట్ దొంగిలించాలనే ఉద్దేశంతో ఇక్కడ ఎక్కువ ఫ్రాడ్ చేయడంవల్ల ప్రభుత్వానికి సేల్‌టాక్స్ రావడం లేదు. ప్రొడ్యూసరుకు రావలసిన షేరు రావటంలేదు. ఆ విధంగా ప్రొడ్యూసరుకు రాబడి తగ్గిపోతున్నది. పెట్టుబడి మద్రాసులో ఎక్కువ యున్నది. ఏ ప్రొడ్యూసరుకు అయినా చాల తక్కువ పెట్టుబడితో సినిమా తీసే అవకాశం కలిగించినప్పుడే హైదరాబాద్‌లో ఈ పరిశ్రమ అభివృద్ధి అవడానికి అవకాశం యున్నది ఈ నాడు హైదరాబాద్‌లో ఒక స్టూడియో యున్నది. లేబరేటరి యున్నది కాని కావలసిన ఫెసిలిటీస్ లేవు ఇవన్నీ క్రియేట్ చేయడం గురించి పిడతల రంగారెడ్డిగారు దానికి కావలసిన మూలధనాన్ని సృష్టించి, దీనికి ఒక కార్పొరేట్ బాడి ఏర్పాటు చేసి ఈ పరిశ్రమ అభివృద్ధిలోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నారు, వారిని మనమంతా అభినందించాలి. ప్రైవేట్ యాజమాన్యంలో స్టూడియో కట్టించినంత మాత్రాన, రికార్డింగ్ థియేటరు కట్టించినంతమాత్రాన ప్రొడ్యూసరు తక్కువ ఖర్చుతో సినిమాతీయడము కష్టం. మద్రాసులో గవర్నమెంట్ స్టూడియో, ఒకటి యున్నది అక్కడ కాల్ షీటుకు రు 400 లు తీసుకుంటే ప్రయివేటు యాజమాన్యంలో ఉన్న స్టూడియోలో, వాళ్లంతా ఒక యూనియన్ అయి రు. 1200 లు చార్జి చేస్తున్నారు. ప్రభుత్వం 400 రూపాయలు తీసుకొన్నప్పుడు మెయిన్‌టెయిన్ చేయగలుగుతున్నది. అదే ప్రయివేటు యాజమాన్యంలో కాల్‌షీటుకు 1200 రూపాయలు తీసుకుంటున్నారు. ఇక్కడ ఉన్న సారథి స్టూడియో కూడ వారితో యూనియన్ అయి 1200 రూపాయలు తీసుకుంటున్నారు. అందుచేత ప్రయివేటులో కట్టినా అదే హైరేటు వసూలు చేస్తారు ప్రొడ్యూసరు తక్కువ ఖర్చుతో సినిమా తీసే అవకాశం కష్టం శ్రీనివాసులురెడ్డిగారు చెప్పినట్లు ఇక్కడ స్టూడియో కట్టాల్సిన అవసర

ఎంతైనా యున్నది. తక్కువ ఖర్చుతో తీసే దానికి ప్రభుత్వ స్టూడియో కూడ అవసరమని భావిస్తున్నాను. క్రొత్త ఆర్టిస్టు కొత్త టెక్నీషియన్స్ తయారైనప్పుడు వారికి యిచ్చే రెమ్యూనరేషన్ తక్కువ అయి నుంచి సినిమాలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా ప్రొడ్యూసరకు తక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉంటుంది. క్రొత్త ఆర్టిస్టును క్రొత్త టెక్నీషియన్స్‌ను తయారు చేసే ట్రెయినింగ్ సెంటర్సు పెట్టాల్సిన అవసరం యున్నది.

అధ్యక్షా, ట్రెయినింగ్ యివ్వనక్కరలేకుండానే మనకు మంచి ఆర్టిస్టులు 11-30 a.m.
వున్నారు. మన సి.వి.కె. రావుగారు రాజకీయాలలోకి వచ్చారుగాని, ఆయనే గనుక సినీ ఫీల్డులోకి వెళ్ళి వుంటే మంచి కారెక్టర్ యాక్టరు అయివుండేవారు.

శ్రీ ఎ. శ్రీరాములు — మీ పిక్చరులోకి తీసుకోండి

శ్రీ సి. వి. కె. రావు — ఏ పిక్చరు?

శ్రీ సి. వి. హెచ్. రామజోగయ్య — తీద్దాం, ఇటువంటి ఆర్టిస్టు వుండి కూడా, కొంతమంది భయపడో, కొంతమంది రాజకీయాలలోకి వెళ్ళి, కొంతమంది వ్యాపారాలలోకి వెళ్ళి మనకు కొత్త ఆర్టిస్టు వచ్చే అవకాశం తక్కువయింది. అందు చేత, మనం కొత్త ఆర్టిస్టును, టెక్నీషియన్సును తయారుచేసి, మద్రాసు నుంచి రాక పోయినప్పటికి, హైదరాబాదులో వుండే ఆర్టిస్టు, ఆంధ్ర దేశంలో వుండే ఆర్టిస్టులకు యిక్కడ అవకాశాలు కలుగజేసినప్పుడు, ఒక ప్రొడ్యూసరు తక్కువ రెమ్యూనరేషన్‌తో యిక్కడ ఫిల్మ్ ప్రొడ్యూస్ చేయటానికి వీలవుతుంది. ఒక ప్రొడ్యూసరు తక్కువ ఖర్చుతో ఎట్లా తీసి విడుదలచెయ్యగలడు? అనే దృక్పథంతో ఎటువంటి ఫెసిలిటీస్ యిస్తే తక్కువ ఖర్చుతో ప్రొడ్యూస్ చేయగలడు అనే దృక్పథంతో ఈ ఇండస్ట్రీని అభివృద్ధి చేయడానికి ఆలోచించవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ యస్. నారాయణరెడ్డి (పెనుకొండ) - అధ్యక్షా, సినీ పరిశ్రమను అభివృద్ధి చేయడమంటే స్టూడియోను పెట్టి, మద్రాసునుంచి ఆర్టిస్టును ఎట్రాక్టు చేయడమనే అభిప్రాయంగా వుంది. అయితే, మన రాష్ట్రంలోనే పల్లెపల్లెలోను వాళ్ళను మించిన ఆర్టిస్టు, యాక్టర్సు, సంగీతకారులు వున్నారు. వారికి ప్రోత్సాహం లేకుండా పోయింది. వారిని చేర్చుకునే వారే లేరు. వారిని దగ్గరకు రానిచ్చే వారే లేరు. ఈ సినీ పరిశ్రమను జాతీయం చేసి ప్రభుత్వమే చేపడితేగాని వారికి ప్రోత్సాహం లభించదు. ఈ సినిమా పరిశ్రమ ఇప్పుడు ఏ కొద్దిమంది చేతుల్లోనో వుంది. 20, 30 మంది యాక్టర్సు, ప్రొడ్యూసర్సు - వారే శాశ్వతంగా 20, 30 సంవత్సరాలనుంచి వారి చేతుల్లోనే పెట్టుకున్నారు. దీనివలన ఎవరికి వుపయోగం వుంది? ఎందుకు వారిని మద్రాసు నుంచి యిక్కడికి ఎట్రాక్టు చెయ్యాలి? దానివలన ఎవరికి వుపయోగం? ఎక్కడినుంచో ప్రొడ్యూసర్సును యిక్కడికి ఎందుకు తీసుకురావాలి? వారిని ఎందుకు ప్రోత్సహించాలి? దీనివలన ప్రజలకేమిటి వుపయోగం? దేశానికేమిటి మేలు? మన రాష్ట్రంలో వున్న సంగీతకారులకు, యాక్టర్సుకు, ఆర్టిస్టులకు ప్రోత్సాహం యివ్వాలి; వారిని తయారు చేసుకోవాలి. దీనివలన అనెంప్లాయ్‌మెంటు కూడా చాలవరకు సాల్వ్ అవుతుంది.

అందువలన దీనిని ప్రభుత్వమే చేపట్టి, ఒక ట్రెయినింగ్ సెంటరును పెట్టి, మన రాష్ట్రంలో వుండే అర్హులైన వారికి ట్రెయినింగ్ యిచ్చి, వారిని ఆర్టిస్టులుగా తయారు చేసి, గవర్నమెంటే ప్రొడ్యూసరుగా వుండే పరిస్థితి ఏర్పాటు చేస్తే అప్పుడు అనెంప్లాయ్‌మెంటు ప్రాబ్లం కూడా చాలా వరకు సాల్వ్ అవుతుంది ఇప్పుడు ఈ పరిశ్రమలో ఏ కొద్దిమందో పాతుకు పోయినారు వారి చేతుల్లోనే వుంది ఒక ఫిల్మ్‌లో యాక్టు చెయ్యడానికి ఒక యాక్టరు 30 వేలు కావాలని 40 వేలు కావాలని, 50 వేలు కావాలని డిమాండు చేస్తే యివ్వాలి. దానివల్ల ప్రొడక్షన్ కాస్టు పెరిగిపోతున్నది రేట్లు పెరుగుతున్నవి ; ప్రజలకు వుపయోగం లేదు ఎందుకు ప్రోత్సాహం యివ్వాలి వీరికి? ప్రభుత్వమే చేపట్టి దీనిని అభివృద్ధి చేస్తే బాగుంటుంది ట్రెయినింగ్ సెంటర్లు పెట్టండి; పల్లెపల్లెలలో, వాడవాడలలో వుండే ఆర్టిస్టులకు అవకాశం కలగచేయండి వారికి ప్రవేశం కలగజేయండి వారిని అప్పాయింటు చేయండి. అనెంప్లాయ్‌మెంటు ప్రాబ్లం కూడా సాల్వ్ అవుతుంది ఈ పరిశ్రమపై ఎక్కువ డబ్బు ఇన్వెస్టు చేస్తే లాభం వుంది. ఎవరో ఎక్స్‌ట్రాక్టు చెయ్యడానికి దీంట్లో పెట్టడం కంటే ప్రభుత్వమే ఈ పరిశ్రమను జాతీయం చేసి, ప్రభుత్వమే చేపట్టవలసినదిగా నేను మనవిచేస్తున్నాను

రెండవది, తిరుపతి కొండపైన పెడితే తప్పేమీలేదు. దేవునిపై అక్కడ సినిమా తీశారు అక్కడ మంచి సీనరీసు వున్నాయి ప్రభుత్వం జాతీయంచేసి తిరుపతి కొండపైనగాని, హార్స్‌లీహిల్స్ పైనగాని, హైదరాబాదులో గాని ఎక్కడ అనుకూలంగా వుంటుందో అక్కడ పెట్టి, ఆంధ్ర ప్రదేశ్ నలుమూలలా వుండేవారికి అవకాశం కల్పించి, ఈ పరిశ్రమను అభివృద్ధి చేయవలసినదిగా కోరుతూ విరమిస్తున్నాను.

Sri A. Sriramulu — Mr Chairman, Sir This is an industry which is highly speculative Even if I say it is a gamble, I think I shall not be exaggerating the situation. This is an industry where the black money has a field day It finds a fertile ground And if you want to go into the various aspects of this industry I shall not be dealing with the resolution I have my own ideas about the film industry, how it is progressing, how it is developing, how it is diluting the entire social set up of this country with obscene, abonoxious, sometimes vulgar versions and lot of other things that have gone into this industry

As far as the present resolution is concerned, my friends idea is since the Government has been trying to provide infra-structure material for various industries, constructing a fully equipped modern studio in Hyderabad will certainly go a long way in providing the necessary infra-structure for production of films. Sri Haribabu just now complained that production costs have terribly gone up True, it is because the studio owners have developed a sort of federation It is the duty of the producers also to develop a federation and see that they are able to cope up with the race, the race that is going on If the Government steps in and constructs a studio, I am sure the Government will be in a position to regulate the functioning of this

industry though not to a full extent atleast to a small extent When the government constructs a studio, I suggest the government will have to stipulate certain conditions for leasing out on a concessional rate of rent and they must also prescribe norms for the production of films Because, cinema perhaps is most effective mass medium of communication and the government must certainly make use of the mass medium of communication to spread what exactly the nation believes and to educate the masses towards that particular goal And to that extent the studios may become a small instrument at the disposal of the State to prescribe and the State must prescribe norms and standards for the production of films Ofcourse, the Censor Board is there It is working in a very, very limited atmosphere The values of obscenity are far, far behind the present day requirements The present day requirements are not the ethical standards but the social and political goals The standards will have to be revised and remodelled to suit those goals

So, I fully support this Resolution of my friend The Government should think of constructing one or two fully-equipped studios not one in Hyderabad. It should be like a model studio which the country should feel proud of It should be equipped with the modern and sophisticated equipment After doing that very reasonable rates, of rent should be prescribed for the production of films With these, I support this Resolution 11-40 a m.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి (కిరాపురం):— అధ్యక్షా, కళలను గురించి, సినిమా రంగాన్ని గురించి చర్చించేటప్పుడు సినిమా రంగం ప్రజలకు ఎంతవరకు ఉపయుక్తమైనది. ప్రజలకు ఏవిధమైన లాభాలను చేకూరుస్తున్నది అనేది చూడవలసి వుంటుంది. పూర్వం మహారాజులు కవులను పోషించేవారు; కళలను పోషించేవారు. ఈనాడు మనది ప్రభుత్వం కనుక బహుళార్థసాధకమైన, అభివృద్ధిదాయకమైన కార్యక్రమాలను తీసుకునేటప్పుడు దీనికి సంబంధించి ఒక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి అందులో నిర్ణయాలు తీసుకోవలసిన అవసరమున్నది సినిమాలలోని కొన్ని దృశ్యాలు చూస్తుంటే రాబోయే కాలం వారు మన సాంప్రదాయాలను అనుసరించడానికి ఆచరించడానికి భంగంకలుగుతుంది అనిపిస్తున్నది సెన్సారు బోర్డు ఉన్నది. వారు యీ తప్పును సవరించే బదులు,— ప్రజలు అంగీకరిస్తున్నారు. అటువంటి దృశ్యాలు లేకపోతే సినిమాకు డబ్బులు రావు అని ప్రొడ్యూసర్లు చెప్పడం జరుగుతున్నది. ఇటువంటి సినిమాలు తీసి డబ్బు సంపాదించుకోడానికి అవకాశం యిస్తే మన హిందూ సాంప్రదాయం, ధర్మం ప్రకారం మనం చేరవలసిన గమ్యస్థానం చేరుకోలేము సరికదా వక్రమార్గంలో నడవడానికి తోడ్పడినవారమవుతాము ఇది మనసులో పెట్టుకోవాలి కవుల గురించి ఇంతకుముందు ఓంకార్‌గారు చెప్పారు కవులు వ్రాసినదానిని యీ ప్రభుత్వంవారు పక్షపాతబుద్ధితో, చూడలేనితనంతో చిత్రిస్తున్నారు అంటున్నారు. కవులు కవిత్వం వ్రాసేటప్పుడు దేశాన్ని [illegible] వెళ్ళదలచుకున్నారో, ప్రజలను సాంప్రదాయసిద్ధంగా వస్తున్న

ఆనందాన్ని పొందడానికి ఉపయుక్తమైన సలహా ఏమిటి అనేది ఆలోచించుకొని వ్రాయాలి ఏదో ఒక్క నవల వ్రాసినంత మాత్రాన కవిగా చెలామణి అయ్యేటట్లుకాకుండా, శాస్త్రోక్తంగా, సాంప్రదాయాలకు అనుగుణంగా, ఉత్తమ లక్ష్యాలను సాధించే విధంగా కవిత్వం వ్రాసి ఆనందించవచ్చు నాటకాలకుగానీ, సినిమాలకుగానీ కవులు వ్రాసేటప్పుడు వారికి ఒక గమ్యం, అర్థం వుండాలి. దానిని గమనించి, అర్థం చేసుకొని నటుడు తన పాత్రకు సిద్ధం కావాలి నటుడు కవి అభిప్రాయాన్ని బాగా అర్థం చేసుకున్నవాడై వుండాలి హోటలు సర్వరు వేషం వేయవలసి వుంటుందనుకోండి. నటుడు తానే హోటలు సర్వరును అనుకోగలిగి, మాటలను, చేష్టలను చూపించగలిగినప్పుడే ఆ నటుడు కవి అభిప్రాయాన్ని అవగాహన చేసుకొని నటన చేశాడని అనుకోవలసివుంటుంది. అవగాహనలోపంతో వేషాలు వేయడం జరుగుతూ వుంటుంది నౌకరు వేషం వేసేవాడు సిల్కు చొక్కా వేసుకొని స్టేజి మీదకు వస్తుంటాడు. దాని వల్ల కవి అభిప్రాయానికి కూడా విఘాతం కలుగుతుంది. తెలుగు భాషకు ఇంపు, సొంపు, అందం తేవాలనేది ప్రధాన ఉద్దేశంగా ఉండాలి కొంతమంది నటులు తెలుగు భాషను ఉచ్చారణ చేస్తుంటే వినేవారికి చిక్కు పరిస్థితులు వస్తున్నాయి దీనిని సరి చేసుకోకపోతే యికముందు రాబోయేవారు కూడా ఈ విధంగానే తయారవుతారు రచనకు, భాషకు ప్రాధాన్యత యివ్వాలి ఆ తరువాత, ఈ కళను అభివృద్ధి చేయడానికి మద్రాసా, తిరుపతా, వైజాగా, శ్రీకాకుళమా అనేది చూచుకోవచ్చు. మదరాసులో సినిమా పరిశ్రమకు కావలసిన హంగులన్నీ దొరుకుతాయి. ఆంధ్ర ప్రదేశ్‌కు వస్తే అట్టి హంగులు లేవనే మాట ఉన్నది. కళలద్వారా మనిషికి విశేషమైన మంచిని చేకూర్చాలి. వక్రమార్గాలను అనుసరించే పరిస్థితి వస్తే చాలా తక్కువ స్థాయికి దిగజారిపోవడం జరుగుతుంది. కేవలం డైరెక్టర్సు, నిర్మాతల విషయమే కాకుండా ప్రజలకు జరిగే మేలు ఏమిటని కూడా చూడాలి స్త్రీలు సినిమా చూడలేని విధంగా వేషాలు వేస్తే ఎవరైనా ఎందుకు క్షమించాలి? హిందూ ధర్మము, పూర్వాచారము భగ్నం చేసి సినిమాలు చూపిస్తాము ఏదో చేస్తాము అంటే ప్రభుత్వం డబ్బు ఎందుకు యివ్వాలి? సంఘాన్ని పోషించి రక్షించడానికి, జ్ఞానోదయం కల్పించడానికి, ఈ దేశంలో యిట్లా నడచుకోవాలి, లేకపోతే కష్టం వస్తుంది. ఈ జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పే మాదిరిగా కవులు వ్రాయాలి, సినిమాలు తీసేవారు ఆవిధంగా సినిమాలు తీయాలి. అంతేగాని, దేశం ఎటైనా పోనీ, ప్రజలు ఏమనుకున్నా అనుకోనీ, నాకు డబ్బు రావాలి అనుకొని ఏది కనపడకూడదో అది-రహస్యాలన్నీ సినిమాలు చూపిస్తుంటే మనమంతా ఊరకుంటే ఇంక చేసేదేముంది? ఉదాహరణకు, విద్యారంగం పాడైంది అంటాము. ఎవరివల్ల పాడైనది? కేవలం విద్యార్థుల తల్లిదండ్రులవలననే విద్యారంగం పాడైనదని చెప్పడానికి ఆస్కారం ఉన్నది ఈనాడు తల్లి దండ్రులు తమపిల్లవానికి మంచిమాటలు చెప్పి పాఠశాలకు పంపితే వాడు ఎందుకు పాడౌతాడు? నీకువిద్యచెప్పే గురువు దైవసమానం, వెళ్ళగానే ఆయనకు నమస్కారం చేయి అని చెప్పేతల్లిదండ్రులు వున్నారా యిప్పుడు? పిల్లవాడు బడికి వెళ్ళి ఏమి చేస్తున్నాడో, ఉపాధ్యాయుని అడిగి తెలుసుకొని, విషయాలు గ్రహించుకొని, అవసరమైన సర్దుబాట్లు చేయగలిగిన తల్లిదండ్రులుంటే —— దానికి ప్రభుత్వం దోహదం చేయగలిగితే యావదాంధ్ర ప్రజలకూ శ్రేయోమార్గం వేసి

నటింపచడానికి, క్రమశిక్షణ అలవడడానికి వీలవుతుంది. సినిమా కథ ఏమిటి, ఎట్లా వుంది అనే విషయాలన్నీ చూచిన తరువాతనే అవసరమైతే 1 లక్ష యివ్వాలా, రెండు లక్షలివ్వాలా అనేది చూడాలి. ఈ సెలెక్షన్సు చేయడంలో కూడా పెద్దల సహకారం పొందిన నటులే పైకి వస్తుంటారు. ఎవరి సహకారమో పొందిన రచయితలే పైకి వస్తుంటారు అనేది ఉన్నది బోర్డువారిచ్చిన సలహా మేరకు మంచి పోకడలతో కూడిన రచనలు చేసే కోరిక, స్తోమత, ధైర్యం కవులకు ఉండాలి. నటించే వారికి కూడా యీ లక్షణాలుండాలి. సినిమారంగాన్ని, నాటక కళను ప్రజలకు ఉపయుక్తంగా వుండేవిధంగా తయారు చేయడం ఉత్తమలక్ష్యం ఇది ఒక మద్రాసుకే పరిమితం కాకుండా ఆంధ్ర దేశానికి కూడా తీసుకవచ్చి — — దీనికి కొంత ఖర్చయినప్పటికీ భరించి — — అభివృద్ధికి సహాయపడాలని విజ్ఞప్తి చేస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

* శ్రీ ఎమ్. వి సుబ్బారెడ్డి (నందికొట్కూర్) —అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి ఎన్నో సంవత్సరాలు ఐనప్పటికి సినీమా పరిశ్రమ మద్రాసునే కేంద్రంగా పెట్టుకుని ఆంధ్ర కళాకారులు తమ ప్రతిభా విశేషాలను అక్కడనే చూపిస్తూ మన ప్రభుత్వం ద్వారా సంక్రమించే సంపూర్ణ సహకారాన్ని పొందే అస్కారం లేకుండా పోతున్నది ఆ అవసరాన్ని ఈ నాటికైనా ప్రభుత్వం గుర్తించడం చాలా సంతోషం. ఇందుకై శ్రీనివాసులు రెడ్డి గారు ప్రవేశ పెట్టిన అనధికార తీర్మానంపై సుదీర్ఘమైన చర్చ జరుగుతున్నది. ఇది చాలా ముదావహమైన విషయం. ఆర్థిక శాఖామాత్యులు గౌరవనీయులైన పిడతల రంగారెడ్డి గారు ఈ శాఖను చేపట్టినప్పటినుంచి ప్రత్యేక శ్రద్ధను వహిస్తున్నారు. 11-50 a m
సినీమా ప్రరిశ్రమను అభివృద్ధి చేసి రాష్ట్రంలోని కళా సంపదను ప్రకాశింపచేయడమే కాకుండా దాని ద్వారా సంక్రమించే ఆర్థిక వనరులను అనేక విషయాలను వారు ఆలోచించి దీనిని చేపట్టడం చాలా సంతోషించ తగిన విషయం ఎంతైనా ప్రశంశించ దగిన విషయం వారు ఏ పని తలపెట్టినా పరిపూర్ణత్వం పొందే వరకు ఉపసంహారించుకోరు. వారు ఎటువంటి శక్తి సామర్థ్యాలు, యోగ్యత, నిపుణత కలిగిన వారో తెలిసిన విషయమే. ఫిలిం పరిశ్రమ అనేది ఒక మాస్ మీడియా ప్రపంచ ప్రజాస్వామికాలంలో మన దేశం పెద్ద దేశం. మనం ఆర్థికంగా సాంఘికంగా సాంస్కృతికంగా ఎన్నో రంగాలలో వెనుకబడి ఉండి ఇప్పుడిప్పుడే అభివృద్ధి దశలోనికి వస్తున్నాం. మాస్ మీడియా ఐన సినీమా పరిశ్రమను సక్రమంగా వినియోగించుకుంటేనే మన దేశం ముందుకు పోవడానికి ఆస్కారం ఉంటుంది చైనా వంటి దేశాలలో సాంస్కృతిక విప్లవాన్ని సాధించడానికి సంఘంలో శతాబ్దాల తరబడి పాతుకుపోయిన దురాచారాలను మూఢ విశ్వాసాలను దేశం అభ్యుదయ పథంలో ముందుకు సాగిపోవడానికి అనర్థదాయకంగా ఉన్న విషయాలను పారద్రోలడానికి హింసా పద్ధతులు అవలంభించిన విషయం మనకందరకు తెలుసును శాంతియుతంగా సక్రమమైన పద్ధతులలో ఫిలిం పరిశ్రమను వినియోగించుకోవాలి దేశంలో ఎక్కువగా లాభం సంపాదించే పరిశ్రమ సినీమా పరిశ్రమ, హోటల్సు, రవాణా సౌకర్యాలు కలగించే బస్సులు వంటివి గ్రామాలలోని జనసామాన్యంలో కూడా సినీమా పిచ్చి పెరిగిపోయింది. ఏదైనా చైతన్యం కలిగించి అభ్యుదయకరమైన ఆశయాలు గురించి ప్రేరేపణ

కలిగించడానికి సినిమా మహోత్కృష్టమైన సాధనమని మనవిచేస్తున్నాను. దీనిని సక్రమంగా వినియోగించుకోలేనందుననే దేశం ముందుకు పోలేకుండా ఉంది మనది సెక్యులర్ స్టేటు ప్రజాస్వామికంగా శాస్త్రీయమైన సోషలిజం ప్రతిష్ఠాపన చేయాలి అనుకున్నాం అదే కాంగ్రెసు ప్రభుత్వ ధ్యేయం కేంద్రంలోను అన్ని రాష్ట్రాలలోను కూడా కాంగ్రెసు ప్రభుత్వములే అధికారంలో ఉన్నాయి అభ్యుదయ భావాలతో సాంఘికంగాను సాంస్కృతికంగాను విప్లవం తీసుకువచ్చే ఉద్దేశంతో అధికారంలో ఉన్న పార్టీలపై కాని వ్యక్తులపై కాని సంఘ వ్యతిరేక చర్యలు చేసే ఎవరిపైనైనా కాని కొంత సెటైర్ ఉపయోగించి సినిమా తీసినప్పుడు. దేశ క్షేమానికి సంఘ క్షేమానికి ఆ సినిమా ఉపయోగపడేటప్పుడు, దానిని సెన్సారు చేయకుండా ఉండే విధానాన్ని చేపట్టాలని కోరుతున్నాను. అశ్లీలమైన విషయాలను మూఢ విశ్వాసాలతో కూడుకున్న విషయాలను దేవతలు, దెయ్యాలతోను ఛాందసమైన విషయాలతోను కూడుకుని ఉన్న వాటిని సెన్సారు చేయడం ఆశయంగా పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. అల్లూరి సీతారామ రాజు, తుగ్లక్ వంటి చిత్రాలు సెన్సారుకు గురి ఐనాయని తెలిసినప్పుడు మాలాంటి వారికి బాధ కలిగింది సెన్సారు విషయం తీవ్రంగా భావించాలి. సంఘ ప్రయోజనం కలిగించే చిత్రాలు తీయాలి కాని ప్రేమ కథలు, ప్రజలను రెచ్చకొట్టే సెక్స్ చిత్రాలు తీసినప్పుడు వాటిని సెన్సారు చేయాలని మనవిచేస్తున్నాను నాగార్జునసాగరులో రాజకీయ శిక్షణ శిబిరం జరిగినప్పుడు నేనూ అక్కడ ఉన్నాను సుప్రసిద్ధనటులు, మాజీ పార్లమెంటు సభ్యులు ఐన జగ్గయ్య గారు కూడా వచ్చారు. సామాజిక దృష్టితో మడికట్టుకుని చిత్రం తీస్తే నష్టానికి గురి కావలసి వస్తుందని ఎవరు ఏ వ్యాపారం నిర్వహించినా లాభానికి చేస్తారు కాని నష్టానికి కాదని తాను కూడా సాహసించి చేతులు కాల్చుకున్నానని ఆయన చెప్పారు. రక్త కన్నీరు వంటి చిత్రాలు చూస్తే ఎంతటి ఉత్తేజమైనా కలుగుతుంది అల్లూరి సీతారామరాజు చిత్రం ఇంకా చూస్తున్నారు. అశ్లీలమైన చిత్రాలనే ప్రజలు ఎక్కువగా కోరుతారు అనుకోడం పొరపాటు. నిర్మాతలలో కూడా బలహీనతల వల్ల ఆత్మ విశ్వాసం కొరవడడం వల్ల ఈ విధంగా ఆలోచిస్తున్నారే కాని మంచి చిత్రాలకు డబ్బు రాదని కాదు. ఈ విషయాలు బాగా ఆలోచించి మంచి చిత్రాలను ప్రోత్సహించాలని ఆర్థికమంత్రి గారిని కోరుతున్నాను. ఈ సందర్భంలో హైదరాబాదు. తిరుపతి అని అనేక స్థలాలు గురించి ఆలోచించడం కంటే ఒకేసారి అన్ని చోట్ల కార్యక్రమం నిర్వహించడం సాధ్యం కాదు కనుక హైదరాబాదును కేంద్రంగా పెట్టుకుని దానిని సక్రమంగా నిర్వహించి తరువాత తిరుపతికి కాని, గంట్లాన సూర్యనారాయణ గారు చెప్పినట్లుగా, విశాఖపట్నంలో కాని ఇతర చోట్ల కాని వికేంద్రీకరణచేస్తే బాగుంటుందని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-00Noon శ్రీ బి. బసప్ప :—అధ్యక్షా. ఈ నాడు ఫిలిం యిండస్ట్రీ గురించి మన ఆంధ్ర దేశంలో ఎక్కువ చైతన్యవంతంగా విస్తృతంగా మన ప్రాంతంలో పెంపొందించుకోవలసిన అవసరం ఉందని చాలమంది గౌరవసభ్యులు చాలా ఎక్కువగా మాట్లాడినారు అయితే ఈ ఫిలిం పరిశ్రమ నుంచి ప్రభుత్వానికి కావలసినంత రాబడి వచ్చేదానికి వీలుంది. ఎక్కడ చూస్తే అక్కడ ప్రతి పల్లెలోను

సినిమా అంటే తిండి లేకపోయినా సినిమా మాత్రం చూడాలనే కోరికతో ఉన్న వారిని చూస్తాము ఈ విధముగా ఈ పరిశ్రమ యొక్క పరిస్థితులన్నింటిని ఆలోచించినప్పుడు ప్రజానీకంలో సినీమాలు చూస్తే వచ్చే లాభం కంటే నైతికంగా ఎక్కువ నష్టం కలుగుతుందని మాత్రం గమనిస్తున్నాము. ఎందుకంటే చాల సినీమాలలో చాలా అవినీతికరమైన అక్రమమైన సీన్సు కనిపించే దానిలో కొంతమంది యువతులు యువకులు ఆకర్షించబడి మంచిని గ్రహించకుండా ఉండే సినీమాలు చాలా ఉన్నాయి. నైతిక విలువలు దేశంలో నానాటికి క్షీణిస్తున్న తరుణంలో సెన్సారువారు విచ్చల విడిగా ఎందుకు అవకాశం కల్పిస్తున్నారో అర్థం కాకుండా ఉంది ప్రభుత్వం దీనిని గమనించి అవినీతికి దోహదం లేకుండా సెన్సారు బోర్డు మెరుగవలసిన అవసరం వుంది. దానిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. దేశంలో అవినీతి నానా దశలలో రంగాలలో పెరుగుతున్నప్పుడు నైతిక విలువలు క్షీణించే దశలో సరియైన స్థితికి తీసుకురావడానికి యువకుల శీలాన్ని కాపాడడానికి ఫిలిం సెన్సారు బోర్డులో సరియైన వారిని వేయాలి. అక్రమమైన ధనార్జనాభిలాషకు లోనై సెన్సారు బోర్డు వారు కొన్ని ఫిల్ములను అనుమతిస్తున్నారని చాలా మంది చెబుతున్నారు. మన ప్రాంతంలో చాలమంది సినీమాలలో ప్రవేశించాలనే కుతూహాలం ఉన్నప్పటికి వారికి దోహదం ప్రోత్సాహం చాల తక్కువగా ఉంది. నాటక రంగంలో భావ గర్భితమైన యాక్షను చేసేవారెంతో మంది ఉన్నారు. వారు సినీమా రంగంలో ప్రవేశించడానికి డబ్బుఖర్చు పెట్టినప్పటికి చేరకుండాపోయేది చూస్తున్నాం ప్రభుత్వం అలాంటి వారికి సరియైన అవకాశం కల్పించడానికి బాధ్యత వహించి సినీమా పరిశ్రమ చేపట్టి కార్పొరేషను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. విచ్చలవిడిగా ఈ పరిశ్రమను వదిలివేస్తే చాలా నష్టం వస్తుంది నైతికశక్తి తగ్గిపోతుంది. రంగారెడ్డిగారు ఈ విషయంలో చాలా నేర్పరితనంతో వ్యవహారించారు. సినీమారంగం స్టూడియోస్ తిరుపతిలో పెట్టాలనా లేక హైదరాబాదులో పెట్టాలనా అంటే ఆంధ్ర దేశంలో ఎక్కడ పెట్టినా సరే ప్రజానీకానికి ఆకర్షణీయంగా, లోటుపాట్లు లేకుండా ఒకవిధమైన నీతి నియమాలతో క్రమబద్ధముగా నడిచే పరిశ్రమగా, తయారు చేయాలి ఆంధ్రదేశంలో దీనిని నెలకొల్పేదానికి ప్రభుత్వం తోడ్పడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్షా, ఈ స్టూడియోస్ రాష్ట్రంలోయింకా నిర్మిస్తే బాగుంటుందని అనుకుంటున్నారు కానినాఅభిప్రాయం ఏమిటంటే అసలు రాష్ట్రంలో యిప్పుడున్న స్టూడియోస్‌కే మన ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయలేకుండా పోతున్నది. ఆల్‌మోస్ట్ మూతపడే పరిస్థితిలో ఉన్నప్పుడు క్రొత్త స్టూడియోస్ నిర్మించడం అంటే లేనిపోని ఖర్చే అవుతుంది ఉన్నటువంటి వాటికి సక్రమంగా ఫైనాన్షియల్ ఎయిడ్ యివ్వడంలేదు ఆర్థికంగా సహాకరించాలని ప్రభుత్వాన్ని కోరడం చేస్తాం చేస్తాం అనడం తప్ప చేయడంలేదు. ఈ పరిస్థితులలో క్రొత్త స్టూడియోస్ పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడంగాని ఎన్‌కరేజి చేయడంగాని మంచిదికాదు. ఎగ్జిస్టింగ్ ఇండస్ట్రీకి ఫుల్ సపోర్టు ఇవ్వాలి. ఫుల్‌గా యుటిలైజు కావాలి. అంతేకాని వ్యక్తిగతంగా ఎవరిమీదనో అభిమానంతో

సహాకారం చేస్తామనడం యిప్పుడున్న పరిస్థితులలో సమంజసం కాదు. మంచి పిక్చరు తీయాలని చెప్పడమే తప్ప మంచి పిక్చరు ప్రొడ్యూసుచేసే సినిమా యాక్టర్సు ఆర్థికంగాపడే యిబ్బందులను చూసే నాయకులు మాత్రం చాలా తక్కువగా ఉన్నారు సినిమా యాక్టరు నాగేశ్వరరావుగారు ఒక సన్మానసభలో చెప్పిన విషయం వింటే సిగ్గు అనిపించింది మంచి పిక్చర్సు తీయలేదంటారు కాని మంచి పిక్చర్సు తీయాలనే సంకల్పంతో చక్రవర్తి పిక్చర్సు అని ఆదుర్తి సుబ్బారావు గారితో కలిసి 4 పిక్చర్సు 5 పిక్చర్సు విత్ బెస్ట్ ఆఫ్ మోరల్స్ పిల్లలకు ఎడ్యుకేటివ్‌గా దిద్దే పరిస్థితిలో తీయాలనుకొని ఒకటి, రెండు పిక్చర్స్ తీస్తే ఒక్కొక్క పిక్చరుకు నాలుగున్నర లక్షలు లాస్ వచ్చిందట నిజంగా వారు అనుకున్న నాలుగు పిక్చర్సు తీస్తే 21 లక్షలు లాస్ వచ్చేది ఆదర్శంగా పిక్చర్సు తీసి మోరలిస్టిక్‌గాతీసి ప్రభుత్వాన్ని ఎంటర్‌టెయిన్‌మెంటు టాక్సునుంచి ఎగ్జెంప్షన్ యివ్వాలని కోరితే నిరాకరించింది అన్నారు. ప్రొడ్యూసర్సు మంచి పిక్చర్సు తీయాలంటే వారు చేతులు కాల్చుకుని తీయాలా? ఎందుకు తీయాలని అడుగుతున్నాను. అందుచేత మంచి పిక్చర్సు నీతిదాయకంగా తీసిన పిక్చర్సుకి ఎంటర్‌టెన్మెంట్ టాక్సు నుంచి ఎగ్జెంప్ట్ చేస్తే ప్రొడ్యూసరు మంచి పిక్చరు తీయడానికి ధైర్యం చేయగలుగుతారు ఆ విధముగా చేయడం సమంజసముగా ఉంటుంది స్టేటుగవర్నమెంటు యిన్‌సెంటివ్స్ యివ్వాలి లక్ష రూపాయలు సబ్సిడి యిస్తామంటున్నారు. ఇచ్చేదేదో త్వరగా ఇవ్వాలి లేకపోతే వారు ఎక్కువ వడ్డీకి తెచ్చుకుంటున్నారు ఫిల్మ్‌ఫీల్డులో ఇంటరెస్టు ఎబ్‌నార్మల్‌గా ఉంటుంది. వారు ఎక్కువ వడ్డీకి తెచ్చిన దాని యింటరెస్టు పే చేయడానికే సరిపోతుంది. మదరాసు నుంచి హైదరాబాదు వచ్చే ఎయిర్ ఫేర్సుకే సరిపోతుంది. అందుచేత సరియైన టైములో యివ్వాలి సెన్సారింగ్ ప్రాసెస్‌లో కూడా ఈ మధ్య చాలా అబ్‌సీన్ పిక్చర్సు రావడమే కాకుండా డీగ్రేడెడ్ స్టాండర్డ్సులో పిక్చర్సు వస్తున్నవి. పిల్లల మోరల్ స్టాండర్డు ఎటాక్ చేస్తుంది. సినిమాలవల్ల 17–20 సంవత్సరాల యూత్ పాడవుతున్నారు ఆఫ్టరాల్ దే ఆర్ హ్యూమన్ బీయింగ్స్ సెక్సు పిక్చర్సు ఎక్కువగా చూపిస్తే వారి క్యారెక్టరు డీగ్రేడు కావడానికి స్కోప్ ఉంది కాబట్టి రిజిడ్ పాలసీ తీసుకుని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రికమెండ్ చేసి అబ్‌సీన్ సీన్స్ డిలీట్ చేయడానికి ప్రయత్నం చేయాలి ఈ మధ్య మహిళా మండలివారు ట్విన్ సిటీస్‌లో అబ్‌సీనిటీ భరించలేక అబ్‌సీనిటీ పోస్టర్సు ఉన్న చోట్ల మసి పూసి బ్లాక్ పెయింట్ రాసి తమ ప్రొటెస్టును తెలియచేశారు ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడానికి ప్రయత్నం చేయడం మంచిది

12-10 p m కొత్త స్టూడియోలు కట్టడము ఎంతమాత్రము సమంజసము కాదు. మాగ్జిమమ్ పాయింటు వరకు ఇక్కడున్న స్టూడియోలకు ఆర్థిక సహాయము యిచ్చి ఎంకరేజ్ చేస్తే ప్రస్తుత మన అవసరము తీరేదానికి అవకాశము వుంటుంది. అవసరమైతే వున్నవాటిని ఎక్స్‌పేండ్ చేయవచ్చు. ఆర్టిస్టులు ఇక్కడకు వస్తే బాగుంటుందన్నారు దానికి అభ్యంతరము లేదు వారు ఇక్కడ వుండడానికి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేసి వారు యిక్కడ సెటిల్ అవాలంటే మంచిదే.

స్టూడియోలు కట్టడానికి తిరుపతి బాగుంటుంది అన్నారు. అది ఎంతమాత్రము సమంజసము కాదని నా అభిప్రాయము తిరుమల ఎట్మాస్ఫియర్ చాల పవిత్రమైనది. కొండ పైకి వెళ్లేటప్పటికి ఒకరకమైన ఆధ్యాత్మిక చింతన ప్రతి వారి తోను కలుగుతుంది. అటువంటి చోట స్టూడియోలను కట్టి ఆ ఎట్మాస్ఫియర్ని పొల్యూట్ చేయడము దేవుని దయవల్ల మంచిది కాదని నా అభిప్రాయము.

* పి రంగారెడ్డి —అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీనివాసులురెడ్డి గారు ఈ అనధికార తీర్మాణము ఈ సభముందుకు తీసుకువచ్చి చిత్ర పరిశ్రమ, దానితో పాటు అనేక కళల అభివృద్ధి యొక్క ఆసక్తి ఈ సభలో ప్రస్ఫుటమయ్యేట్లు కల్పించిన ఈ అవకాశమునకు వారిని అభినందిస్తున్నాను దాదాపు 20 మంది గౌరవ సభ్యులు ఈ చర్చలో పాల్గొని చక్కటి, సముచితమైన సలహాలు చేశారు. వారికి కూడా ధన్యవాదాలు చెబుతున్నాను. దీనికి కాకినాడ సభ్యులు ఒక సవరణ కూడ యిచ్చారు. వారికి కూడ అభినందనలు కావాలని ఆశిస్తున్నారు. దానికి నాకు ఎవంటి అభ్యంతరము లేదు. వారిని కూడ అభినందిస్తున్నాను. ఈ అనధికార తీర్మానము వచ్చినపుడు తొలుత నాకు సందేహము వున్నది. సందేహమే కాదు ప్రభుత్వములో వున్న ఆలోచనలకు ఈ నాడు చర్చ తోడ్పడుతుందేమో అనే భయము కూడ వుంది. ఒక తట్టు ధరలు విపరీతముగా పెరుగుతున్నాయి, పేద ప్రజలు అనుదినము అనేక కష్టములకు ఆలవాలం అవుతున్నారు ప్రాజక్టుల నిర్మాణము త్వరితముగా జరగడము లేదు విద్యుచ్ఛక్తి లోపము వుంది రాష్ట్రములోని ఆర్థిక పరిస్థితుల పైన అధిక ప్రాధాన్యత యిస్తున్న ఈ సభలో ఈ చర్చను ఎంతగా వారు స్వీకరించేదానికి ప్రోత్సాహమును కల్పిస్తారా అనే భయము నాకు వున్నది. ఈ చర్చనంతనూ ఎంతో ఆసక్తితో విన్నాను. మన తెలుగు దేశము సంగీతము, నృత్యము, నాట్యానికి మొదలైన అనేక కళలకు ప్రసిద్ధి చెందినది. వాటి ప్రభావము ఇంకా మన రాష్ట్రములో వుంది. మన సభలోనూ వుంది. ప్రజలలో ఎక్కువగా వుంది, అనేది ఈ నాడు జరిగిన చర్చ ద్వారా స్పష్టముగా కన్పిస్తున్నందుకు నాకు ఎంతో సంతోషంగా వుంది. ప్రభుత్వమే తిరుమల కొండలపైన ఒక ఫిల్మ్ స్టూడియోను నిర్మించడము బాగుంటుందేమో అనేది ప్రధాన విషయము. ఈ తీర్మాన ప్రతిపాదకులైన శ్రీనివాసులరెడ్డిగారి, యితర మిత్రుల ఉపన్యాసములు విన్న తరువాత తిరుమల కొండలపైన స్టూడియో నిర్మాణము అంత అవసరము వుండదనే అభిప్రాయానికి వచ్చివుంటారని అనుకొంటున్నాను. తిరుపతి కొండలపైన వెలసిన వెంకటేశ్వరస్వామి దర్శనానికి మన ఆంధ్ర దేశము నుంచే కాకుండా యావత్తు భారత దేశమునుంచి భక్తులు రావడము, అక్కడ జరుగుతున్న భక్తి తత్పరతతో కూడిన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొన్నపుడు తిరుమల దేవస్థానం ప్రక్కనే కాకపోయినా కొండలపైన అయినా స్టూడియో నిర్మాణమును తలపెట్టడము అంత మంచిగా వుండదని అనుకొంటున్నాను. అనేక మంది భక్తులు అక్కడకు వస్తూ వుంటారని శ్రీనివాసులురెడ్డిగారికి తెలుసు.

స్టూడియో కడితే రామభక్తులు పోవడమే కాకుండా రమాభక్తులు పోవడము ఎక్కువ అవుతుందేమో. కనుక ఈ ప్రతిపాదనను విరమించుకొంటే మంచిదని అభిప్రాయ పడుతున్నాను కొండలపైన ఒక థియేటరు నిర్మాణము చేస్తే మంచిదనే సలహా వచ్చినది. అటువంటిది. కొండలపైన వుండడము మంచిది కాదని దేవస్థానము వారివైపునుంచి వ్యతిరేకత వచ్చుటవల్ల దానిని విరమించుకొనడము జరిగింది. ప్రస్తుతానికి కొండలపైన స్టూడియో నిర్మాణము ఆలోచించవలసిన అగత్యము లేదు ప్రభుత్వమే స్టూడియో ఎందుకు కట్టకూడదు అనే అభిప్రాయము వుంది. ఉత్తమ చిత్రములను నిర్మించేదానికి ఎంతో ప్రోత్సాహముతో ముందుకు వచ్చేవారికి దోహదము చేసినట్లుగా వుంటుంది. ప్రభుత్వమే ఎందుకు తలపెట్టకూడదు అనే సూచన ఇందులో వుంది అటువంటి ప్రయత్నము మన దేశములో ఒక అస్సాములో తప్ప ఇంక ఎక్కడా జరగలేదు. అస్సాము ప్రభుత్వము అనుభవమును తెలుసుకొనేదానికి ప్రయత్నము చేస్తున్నాము వివరాలు ఇంకా రాలేదు ఈ పరిశ్రమకు సంబంధించి అనేక యిబ్బందులున్నవనేది సభ్యులకు తెలిసినదే. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా తలపెట్టడంలో ఇబ్బంది హెచ్చుగా వుంటుందేమో అని అభిప్రాయపడుతున్నాను. స్టేటు సెక్టారులోవున్న పరిశ్రమలకు సంబంధించి వస్తున్న లాభ నష్టములను గురించి సభ్యులకు తెలిసినదే. ఆ పరిశ్రమలను నడపడముకు కావలసిన నైపుణ్యము, అనుభవము లోపముగా వుంది అని అర్థమవుతున్నపుడు ఈ రోజున ఇటువంటి పరిశ్రమను ప్రభుత్వమే తలపెట్టి ధనమును ఎక్కువగా ఖర్చుపెట్టవలసిన అగత్యము లేదని అనుకొంటున్నాను.

12.20 p.m. ఇటువంటి పరిశ్రమను ప్రభుత్వమే తలపెట్టి చేసినట్లయితే—నేను స్పష్టంగా చెబుతున్నాను—పరిశ్రమను ప్రోత్సహింపవచ్చునేమో, మంచి చిత్రాలను నిర్మాణం చేయటానికి దోహదం జరిగితే జరగవచ్చు కాని విపరీతమైన నష్టానికి మనం పాల్పడవలసి వస్తుంది. ఇప్పుడు ఇచ్చే సబ్సిడి ఇచ్చి ఇంకా హెచ్చుగా సబ్సిడి ఇచ్చే అవసరం వస్తుందేమో. అటువంటి ప్రయత్నం ఇప్పట్లో ఆలోచనలో లేదని మనవి చేస్తున్నాను. ఇతరత్రా ప్రోత్సహించాలనే ప్రయత్నం ఎప్పటినుండో, ఎన్నో సంవత్సరాలనుండి జరుగుతున్నది. మద్రాసులో తెలుగు చిత్ర పరిశ్రమ పెరిగింది, పెరుగుతున్నది. మనం దానిని తెలుగు దేశానికి, ప్రత్యేకంగా హైదరాబాదుకు తీసుకురావాలనే ప్రయత్నం 1967 నుండి జరుగుతున్నది. దాని ఫలితం హెచ్చుగా మనకు రావాలని నేను స్పష్టంగా అంగీకరిస్తున్నాను అయితే ఇటువంటి పరిశ్రమ ప్రతి పట్టణంలో పెరుగుతుందా అంటే పెరగదు. మన భారతదేశానికి రాజధాని ఢిల్లీ. ఢిల్లీలో స్టూడియోలు ఎందుకు పెరగలేదో చెప్పండి. దానికి ఒక చరిత్ర వుంది. మన దేశంలో మద్రాసులో, బొంబాయిలో, కలకత్తాలో ఇప్పట్నుంచే కాదు, 1930 కి ముందునుండి సైలెంట్ సినిమాలనుండి ప్రారంభమైనది. అది పెరుగుతూ వచ్చింది, అభివృద్ధి చెందుతూ వచ్చింది. మన రాష్ట్రంలో కూడా ఈ పరిశ్రమ అభివృద్ధి కావాలి, దానివల్ల మన కళాకారులు ఆకర్షింపబడాలి. ఇక్కడ స్టూడియో వున్నట్లయితే ఇప్పుడు వున్న కళాకారులే గాక తెలుగు దేశంలో ఇటువంటి నైపుణ్యం, శక్తి, కళా ప్రాబల్యము కలవారికి ప్రోత్సాహం కలుగు

తుంది, దానికి ప్రభుత్వం కొంత ప్రోత్సాహం ఇచ్చి ఇక్కడకు తీసుకురావాలనే ప్రయత్నం జరుగుతున్నది. ఎవార్డ్స్ ఇవ్వడం, సబ్సిడి ఇవ్వడం, బ్రహ్మానంద చిత్రపురి ఎస్టేట్ పెరిగే ప్రయత్నం చేయడం వంటివి చేశాము ప్రభుత్వం ఏర్పాటు చేయడం అంటే అందులో వున్న కష్టాన్ని నేను చెప్పాను. ఇప్పుడు ఇక్కడ ఒకటి రెండు స్టూడియోలు వున్నాయి, అవి కూడా సరిగా జరగడంలేదని మిత్రులు చెప్పారు. అది వాస్తవమే ప్రభుత్వం కాని, మరొకరు కాని ఒక వ్యాపార సంస్థగా పెట్టినంత మాత్రాన ఈ పరిశ్రమ పెరుగుతుందనే పరిస్థితులు నేను అర్థం చేసుకున్నంతవరకూ లేవని చెబుతున్నాను. ఈ రోజు ఈ పరిశ్రమ కొంతమంది చేతుల్లో వుండటం, వారే ప్రొడ్యూసర్స్, వారే యాక్టర్స్, వారే డిస్ట్రిబ్యూటర్స్, వారే ఎగ్జిబిటర్స్ ఈ విధంగా గుంపులుగా వున్నారు వారిపేర్లు నేను చెప్పవలసిన అవసరం లేదు. వారిని ఆకర్షించి, వారిని తీసుకువచ్చి ఇక్కడ ప్రోత్సహించటానికి ప్రయత్నం 1967 లో జరిగింది దురదృష్టవశాత్తూ అది ముందుకు పోలేదు. ఆ ప్రయత్నాన్ని తిరిగి పునరుద్ధరించి మరల వారిని పిలిచి, చర్చించడం జరిగింది. మద్రాసునుండి ఈ పరిశ్రమ ఇక్కడకు రావాలి, కళ ఇక్కడ కూడా పెరగాలి, తెలుగు రాష్ట్ర రాజధానిలో ఈ పరిశ్రమ పెరగాలి, అలాంటి ఆసక్తి మాకు కూడా వుంది, మాకు కావలసిన సహాయం చేయండి అని వారిలో అనేకమంది చెప్పారు. వారిలో అటువంటి భావం వుంది. అందుచేత భవిష్యత్తులో ఈ పరిశ్రమ తప్పకుండా ముందుకు వెళ్లగలుగుతుందనే ఆశ వుంది. వారు ఒక ప్రశ్న అడుగుతున్నారు. మద్రాసులో వుండే తెలుగు కళాకారులు తెలుగు సినిమాలలోనే కాక తమిళం, మలయాళం, కన్నడ సినిమాలలో కూడా నటిస్తున్నారు. ప్రతి సంవత్సరం వారు చేయలేనంతగా వత్తిడి వచ్చి పిక్చర్స్‌లో వారు యాక్టు చేస్తున్నారు. అటువంటి అవకాశం అక్కడ వారికి హెచ్చుగావుంది. అయినప్పటికీ వారు ఇక్కడకు వచ్చి, ఇక్కడ స్టూడియో కట్టి సినిమాలు తయారు చేయాలనే ఉద్దేశంలోనే వున్నారు. ఈనాడు తెలుగు సినిమాలు హెచ్చుగానే వస్తున్నాయి. రామారావుగారు, ఎల్. వి. ప్రసాద్‌గారు ప్రొడ్యూసర్స్‌గా వుంటూ, వారు యాక్టర్స్‌గా వుంటూ, వారు కాకపోయినా వారికి సంబంధించిన వారు డిస్ట్రిబ్యూటర్స్‌గా వుంటున్నవారు ఇక్కడకు రావడానికి సిద్ధంగా వున్నామని చెప్పారు. వారు 1967 లో బ్రహ్మానంద చిత్రపురిలో స్టూడియో నిర్మాణం జరగటానికి ప్రయత్నించారు. కాని అప్పుడు ఆశించినంత జరుగలేదు. తరువాత ఆ స్థలంలో కాకుండా వేరే స్థలం ఇస్తే వెంటనే ప్రారంభిస్తామని మాట చెప్పారు. దానితో మద్రాసులో వుండే ప్రొడ్యూసర్స్, యాక్టర్స్, డిస్ట్రిబ్యూటర్స్‌ను పిలిచి చర్చించి ఇక్కడ వుండే చాలా స్థలాలు చూపించాము. ఆఖరుకు ఇదివరకు ఏ స్థలంలో ప్రారంభించామో, గతంలో ఎక్కడ విద్యుచ్ఛక్తి, నీటి వసతి, రోడ్ల వసతి కలుగచేసి అభివృద్ధి చేశామో అక్కడే బాగుంటుందని అంతిమ నిర్ణయానికి వచ్చారు. ఈ రోజు తిరిగి అక్కడ స్టూడియో నిర్మాణం జరుగుతుందనే ఆశ వుంది వారు కోరిన విషయం ఈ సభవారికి చెప్పకతప్పదు. ఇదే ప్రధాన పరిశ్రమగా మీరు భావిస్తున్నారు, మాకు మద్రాసులో వున్న అవకాశాలు మీ అందరకూ తెలుసు, ఇప్పుడు 50 వేలు సబ్సిడి ఇస్తున్నప్పటికీ

మాకు అక్కడ్నుంచి కళాకారులను తీసుకురావటానికి ఎయిరోప్లేయిన్ ఖర్చులు లాడ్జింగ్ ఖర్చులు ఇవన్నీ భరించి ప్రొడ్యూస్ చేయటం కష్టమైపోతున్నది. ఖర్చులు పెరిగిపోయాయి అని చెబితే 50 వేల సబ్సిడిని లక్ష రూపాయలు చేయడం జరిగింది. లక్ష చేసినా అది మాకు సరైన ప్రోత్సాహం కాదని వారు ఇటీవల ప్రభుత్వపక్షాన ఎవార్డ్స్ ఇచ్చిన సందర్భంలో కళాకారులు చేసిన ప్రసంగాలలో మరొకసారి చెప్పడం
12-30 p.m. కూడా జరిగింది అందువల్ల నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను ఈ ప్రభుత్వమువల్ల మదరాసులో వుండేవారందరు తెలుగు దేశానికి హైదరాబాదుకు తరలి వస్తారనే భావం కాదు. ఉత్సాహం ఏమంటే తెలుగు దేశములోకి పోయి తెలుగు రాజధాని నగరములో యీ పరిశ్రమను ప్రోత్సహించడానికి మనము కూడా తోడ్పడుదామనే అభిమానం ఆ కళాకారులలో డైరక్టర్సులో రచయితలలో అనేక మందిలో కలిగింది దీనివల్ల యిది అభివృద్ధి చెందుతుందనే ఆశ వుంది. అదే దృష్టితో యిదివరకటి కంటే కూడా వుదారంగా ప్రభుత్వం అవసరమైతే ముందుకు పోయి పరిశ్రమను ప్రోత్సహించాలనే అభిప్రాయం వుంది. వారు యీ రోజు అడుగుతున్నారు. మీరు అనేక మైన పరిశ్రమలకు తోడ్పడుతున్నారు ఒకరు పరిశ్రమను పెట్టుకోవాలని పది వేలు పెట్టుబడి తీసుకువస్తే మీరు 90 వేలు బ్యాంకుల ద్వారానో ఫైనాన్షియల్ కార్పొరేషన్ ద్వారానో మరొక విధంగానో యిప్పించి కావలసిన ఎలక్ట్రిసిటి, యిండస్ట్రియల్ ఎసిస్టెన్స్ యిచ్చి రామెటీరియల్ యిచ్చి తోడ్పడుతున్నారు అటువంటి సహాయం మాకు ఎందుకు చేయరు 20 శాతం పెట్టుబడి మేము పెట్టుకుంటాము, 80 శాతం ప్రభుత్వం నుండో, ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్స్ ద్వారానో సహాయం చేయండి, మాకు ఎంతో ఎక్విప్‌మెంటు అవసరం, యింపోర్ట్ చేసుకోవాలంటే ఫారిన్ ఎక్స్‌ఛేంజి దానికి కావలసిన అవసరాలు కల్పిస్తే మేము తప్పకుండా చేస్తామంటున్నారు. ప్రత్యేకంగా ఎన్. టి. రామారావు గారు యీ విధంగా సహాయం చేసినట్లయితే ఒక సంవత్సరము లోపలనే 1976 లోగానే చిత్ర పరిశ్రమను ఏర్పాటు చేసి సంవత్సరానికి 10 పిక్చర్స్ యిక్కడనే తీస్తామనే వుత్సాహాన్ని వెలిబుచ్చారు. అలాగే యితర స్నేహితులు చెప్పారు అయితే యిది డబ్బుతో కూడుకున్న విషయం. మీరే ఆ విషయం సభ ముందుకు వచ్చినప్పుడు యీ డబ్బు అంతా ఎట్లా యిచ్చారు, ఎట్లా రాబట్టుకుంటారు, ఏమి ప్రయత్నం చేశారు అంటారు, దాన సంస్థగా చేసి ప్రారంభించినంత మాత్రాన నన్ను వదలరు అనేది నాకు తెలుసు అందుచేత జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము. కొన్ని బ్యాంకుల ద్వారానో, ఫైనాన్సియల్ కార్పొరేషను ద్వారానో లేకపోతే ఫిల్మ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ అని దాని ద్వారానో ఫండ్సు ఫ్లోట్ చేసి దేని ద్వారా యివ్వాలి, వారు ఎటువంటి సెక్యూరిటీలు యిస్తారు అనే దాని గురించి గత మాసము రోజులుగా చర్చలు జరుగుతున్నవి, రెండు మూడు సార్లు వారిని పిలిచి చర్చలు జరిపాము. కనీసం మూడు స్టుడియోస్ అయినా కావాలి; అని రామారావుగారు ప్రసాదుగారు కన్సోర్టియం అని ఏర్పాటు చేశారు, వారు గాక యింకా యిద్దరు ముగ్గురు కూడా తమ అభిప్రాయాలను తెలియజేశారు. అయి

నంతవరకు వుదారంగా వారికి సహాయం చేయాలని ఉంది. అయితే వారి టర్మ్స్ తెలుసుకొని మనం ఎంత దూరం వెళ్లడానికి వీలు వుంటుందో అంత దూరం వెళ్లి సహాయం చేసి అటువంటి స్టుడియోస్ యిక్కడ రావడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ నిర్ణయం హెచ్చు కాలం పోదు. బహుశః ఫిబ్రవరి 12వ తేదీన వారు వస్తామని చెప్పారు. యీలోపల ఏ ఏ ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్స్ సహాయం చేస్తాయనేది చూడడం జరుగుతున్నది. నేరుగా మన ధనం నుండి పెట్టుబడి పెట్టినట్లయితే యితర త్రా కార్యక్రమాలకు కొంత యిబ్బంది కలుగుతుందేమో. ఏదో తక్కువ ప్రభుత్వ ధనంతోపాటు హెచ్చు ధనం యితర ఫైనాన్సియల్ యినిస్టిట్యూషన్స ద్వారా సంపాదించడానికి వీలుంటే అది చేయడానికి ఫైనాన్స్ సెక్రటరీ, సెక్రటరీ టు ది చీఫ్ మినిస్టరు, యిండస్ట్రీస్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీ డైరెక్టరు ఆఫ్ యిన్ఫర్మేషన్‌తో ఒక హైపవరు కమిటీని వేసి చర్చలు జరుపుమన్నాము. రెండు మాసాలు అయింది, అదొక రూపానికి వచ్చింది బహుశః అంతిమ నిర్ణయం ఫిబ్రవరీ 12 న తీసుకోబడుతుంది. ఇంతవరకు కొంత ప్రయత్నం చేశారు. అటువంటి ప్రయత్నాన్ని మరికొంత చురుకుగా చేసి వారు చెప్పిన రీతిగా 1976 వ సంవత్సరంలో యిక్కడనే ఫిల్మ్ ప్రొడక్షన్ జరుగుతుందని ఆశిస్తున్నాం. అయితే కొత్త స్టుడియోస్ పెట్టడం సంగతి అటుంచి వున్న స్టుడియోస్ మూత పడే పరిస్థితి వచ్చిందని కొందరు సభ్యులు చెప్పారు. నిజమే, విచారకరమైన విషయం ఉన్న ఒక సారథి స్టుడియో యిటీవల లేఆఫ్ చేసి మూతపడడం జరుగుతుందని పత్రికలలో చూశాను వారు నాతో మాట్లాడారు. వారు కూడా కొంత సహాయం చేసినట్లయితే దానిని పునరుద్ధరిస్తామన్నారు, అయితే ఎంత ఆకర్షణ చూపించి నప్పటికి మదరాసు నుండి యితర ప్రదేశాల నుండి వారు వచ్చి యిక్కడ చేయలేని పరిస్థితి ఏర్పడడంవల్ల మూయవలసిన పరిస్థితి వచ్చిందని లేకపోతే తామంతట తామే మూసివేయడం లేదని తమ యిబ్బందులను గురించి చెప్పారు. వారితో కూడ చర్చలు జరుగుతున్నవి. పోతే సదరన్ మూవీస్ అని కూడా ప్రారంభించారు. దురదృష్టవశాత్తూ వారు అనేక కష్టనష్టాలకు గురి అయి ప్రొడక్షన్ రాకుండా పోయింది. కొత్తవారిని పిలిచి ప్రారభించమని చెప్పడమే గాకుండా యిప్పుడున్నటువంటి వారి యిబ్బందులు ఏమిటో తెలుసుకొని ఆ రెండు స్టుడియోస్ కూడా మళ్లీ ప్రొడక్షన్ లోకి వచ్చేట్లు చేయడానికి మాకున్నటువంటి నియమాల ద్వారా ఎంతవరకు సహాయ పడాలో అంతవరకు సహాయపడి ప్రొడక్షన్‌లోకి వచ్చేట్లు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నవి. వారితో కూడా చర్చలు జరుగుతున్నవని మనవి చేస్తున్నాను. పోతే అశ్లీలంగా వచ్చే పిక్చర్సును గురించి చెప్పారు. అబ్సీన్ గురించి కొలతబద్ద చెప్పడం కష్టం అనుకుంటాను కారణం ఏమంటే పరశురామనాయుడుగారు అనుకునే అశ్లీలత శ్రీనివాసులురెడ్డిగారి మనస్సులో వుండదు అనుకుంటాను. శ్రీనివాసులురెడ్డిగారు అనుకునేది శ్రీరాములుగారు అనుకోకపోవచ్చును.

శ్రీ సి. వి కె. రావు :—ఒక స్పెసిఫిక్ కేసు యిస్తారా ?

శ్రీ పి. రంగారెడ్డి :— అది చాలా కష్టం. (నవ్వులు) పోతే ఒకటి దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రోజు మన దేశమేగాదు, ప్రపంచము వర్తిస్తు

మార్పుల దృష్ట్యా 50 సంవత్సరాల క్రితం అశ్లీలత అనుకున్నది యీరోజు అనుకోడానికి వీలుండదేమో.

శ్రీ సి. వి. కె రావు :—ముద్దు పెట్టుకోవడం అశ్లీలత అవునా కాదా?

శ్రీ పి. రంగారెడ్డి :—అవకాశం వచ్చినప్పుడే చెప్పవలసింది. (నవ్వులు)

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :—అవకాశం అనేది యిద్దరికి ఒకేసారి వస్తేనే వుంటుంది, ఏ ఒక్కరికి వచ్చినా కుదురదు. . .

శ్రీ పి. రంగారెడ్డి :—ఏమైనప్పటికి పరిమితి దాటి వెళ్లకూడదు నేను చూచింది యిక్కడ చెప్పవచ్చునో లేదో కాని లండన్ వెళ్లినప్పుడు ఓ కల్ కట్ట ఓ కల్ కట్ట అనే పిక్చరు పోస్టరు కనబడితే అది మన కలకత్తా గురించి భారత దేశము గురించి వుందేమోనని చూడడానికి వెళ్లాను. నేను ఏమి చెప్పాలో తెలియడం లేదు. అక్కడ ఆడవారు మగవారు కంప్లీట్ నూడ్‌గా వున్నారు. 'నూడిటి' తప్పితే మరొకటి లేదు నేను మూడు సార్లు వెళ్లాను. . .

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అహో...... (నవ్వులు)

12.40 p. m. అందుకోసం కాదు నేను మూడుమారులు లండను వెళ్ళాను. నేను మొదటి మారు వెళ్ళినప్పుడు ఆ సినిమా చూచాను మూడు సంవత్సరాలూ వరుసగా ఆ పిక్చరు అదే థియేటరులో జరుగుతూనే ఉంది టికెట్లు దొరికే పరిస్థితిలేదు. ఒక నెలముందు టికెట్లు కొనాలి. ఇటువంటి పరిస్థితి మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రములో హర్షించము. ఇలాంటి పరిస్థితికి విచారిస్తాము కూడా.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— తమరు ఆ పిక్చరు పూర్తిగా చూచినారా ?

(నవ్వులు)

శ్రీ పి. రంగారెడ్డి :—అశ్లీలత విషయంలో ఇక్కడ ఉన్న యంగ్ గరల్స్ ఒక గ్రూప్‌గా ఏర్పడి ఇటువంటి అశ్లీలతను మేము హర్షించము, మేము ఎదిరిస్తాము అనే పరిస్థితి వస్తే యీ అశ్లీలత దానంతట అదే పోతుంది. ఒక సెన్సారు బోర్డువలన ఇది ఆగదు అయినప్పటికి సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలు సెంట్రల్ మినిస్ట్రీతోను, సెన్సారు బోర్డువారితోను ఇటువంటి అభిప్రాయం మాకు ఉంది అని చెబుతాను ఇక ఉత్తమ చిత్రాలు ఉన్నాయి ......

శ్రీ ఎ. శ్రీరాములు :—క్రయిమ్ విషయం ఉంది.

శ్రీ పి. రంగారెడ్డి :—ఆ విషయమే మనవి చేస్తున్నాను. ఇటీవల పత్రికలో చూచాను హైదరాబాదులో క్రయిము కేసులు ఉన్న సినిమా చూచి అందులో ఏ విధంగా తాళం పగులగొట్టారో అలాగే తాళం పగలగొట్టినానని అక్యూజు చెప్పినట్లుగా ఉంది. ఉత్తమ చిత్రాలు ఉన్నాయి. ఇటీవల 70-80 తెలుగు చిత్రాలు వేస్తున్నట్లుగా పత్రికలలో చూస్తున్నాము. కొత్తవారు ముందుకువచ్చి ప్రొడక్షను చేస్తామని అంటున్నారు. ఇందులో చాలా మంది నష్టపడుతున్నారనేది కొత్త

ఉంది. అది కూడా వాస్తవమే. ఏది మంచో ఏది చెడో చెప్పటానికి వీలుకాదు అనేక చిత్రాలు వస్తున్నాయి సాంఘిక చిత్రాలు, దురాచారాలు దూరం చేయడానికి నీతిని ప్రబోధించే చిత్రాలు వస్తున్నాయి కాని అటువంటివి ఎక్కువగా రావడంలేదు. మారే సమాజంలో మారే సమాజానికి తగిన నీతిని ప్రబోధించే చిత్రాలు రావాలి అలాంటి చిత్రాలకు నష్టం వస్తోంది అనేది ఉంది. తగిన ప్రోత్సాహం ఉత్తమ చిత్రాలకు ఇవ్వాలి. ఉత్తమ చిత్రాలు అయితే వాటికి తగిన సబ్సిడి అవార్డు కాకుండా ఎంటర్టెయిన్మెంటు టాక్సు నుంచి మినహాయింపులాంటి సౌకర్యాలు కల్పించాలన్నారు శ్రీనివాసులరెడ్డిగారు. వారి సలహాను స్వీకరిస్తాను ఉత్తమ చిత్రాలయితే ఎలాంటి విమర్శకు, ఇబ్బందికి తావులేకుండా సహకారం కల్పిస్తామని మనవిచేస్తున్నాను ఇక ఫిలిం డెవలప్మెంటు కార్పొరేషను ఉంది. ఉత్తమ చిత్రాలే కాదు ఇప్పుడు చూస్తే మన రాష్ట్రంలో ఉన్న పరమనెంటు థియేటరులు, టెంపరరీ థియేటరులు సంఖ్య చూస్తె 1200 మాత్రమే స్నేహితులు మాస్ మీడియా అన్నారు. మన రాష్ట్రంలో అందరకూ పేదవారు ధనవంతులు కూడా మంచి ఎంటర్టైన్మెంట్ సినిమాల ద్వారా పొందుతారు థియేటరుల సంఖ్యను పెంచాలి. ఇప్పుడు లెక్క-చూస్తె ఒక సెంటెన్సు చదువుతాను. India leads amongst the largest producers of feature films in the world. But it lags far behind in so far as cinema theatres are concerned For a population of 560 millions there are 4,716 permanent and 2,575 touring cinemas in the country compared to for instance 1,57,000 cinemas in Soviet Union for a population of about 242 millions or 4,600 cinemas in France having population of about 50 millions, 4,600 cinemas in spite of their TV and other things. And for a population of 560 millions in our country there are only 4,716 cinemas. యీ విధంగాచూస్తె మన థియేటరుల సంఖ్య పెంచే అవసరం ఉంది మద్రాసులో కూడా థియేటరులు కార్పొరేషను ప్లాట్ చేశారు. ఇక్కడకూడా ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషను ఉంది ఫిలిము స్టూడియో పెట్టాలనే అభిప్రాయం ప్రభుత్వముకులేదు. కాని అవసరమయినచోట్ల మిని స్మాల్ థియేటర్సుకు యీ ఫిలుము డెవలప్మెంట్ కార్పొరేషనుద్వారా ప్రోత్సాహం ఇవ్వాలి. హైద్రాబాదులో, విజయవాడలో, విశాఖపట్టణములో, వరంగల్లులో ఎయిర్ కండిషన్డు థియేటరులు కడుతున్నారు. అలాంటివి మా దృష్టిలో లేవు కాని చిన్న చిన్న పంచాయితీలు 15-20 వేల జనాభా ఉన్న గ్రామాలలో సినిమా లేకపోతె పంచాయితీలుకాని, వ్యక్తులుకాని, సహకార సంస్థలద్వారాగాని కోఆపరేటివ్గాని నిరుద్యోగులయిన విద్యావంతులు సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీముద్వారాగాని ముందుకువస్తే అలాంటివారికి రెండున్నర లక్షలు మించకుండా ప్రోత్సాహం ఇవ్వాలని ఉంది. మద్రాసుతో రెండు భాగాలుగా ప్రభుత్వము బాంకులద్వారా సహాయముచేసే విధానముంది. అది కూడా పరిశీలిస్తున్నాము మిని థియేటర్సుకు పరమనెంటు థియేటర్సుకు ఇచ్చినట్లుగా సహాయం చేయాలని ఉంది. మన పంచాయితీలకు ఆదాయం వచ్చేటట్లుగాను, దుబారా కాకుండాను అవినీతి లేకుండాను చూచుకొని ఏమయినా వారు ఏర్పాటు చేసుకుంటె మంచి సూచనలుచేసి ప్రోత్స

హించాలని ఉంది మన రాష్ట్రంలో కూడ యీ కళను ప్రోత్సహించాలి. తెలుగు దేశంలో మంచి టాలెంటు ఎక్కువగా ఉన్నవారున్నారు ముఖ్యంగా హైద్రాబాదులో తెలుగు, మరాటి, కన్నడ, హింది, ఉరుదు భాషలు గల కాంపొజిట్ స్టేట్ మనది. ఇటువంటిచోట ఒక తెలుగు చిత్రాలకంటె స్టూడియో ఉంటె చక్కటి పిక్చర్సు హిందిలోను మరాటిలోను ఇతర భాషలలోను రావడానికి అవకాశం ఉంది శ్రీనివాసులరెడ్డిగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంద్వారా మిత్రులు చక్కని సలహాలు ఇచ్చారు. వారి సూచనలతో సలహాలతో నాకు బలము కలుగచేశారు. వారిచ్చిన బలముతో తెలుగు ప్రజలు ముఖ్యంగా హైద్రాబాదులో ముందుకు యీ పరిశ్రమను తీసుకుని వెళ్లాలని చెబుతూ ప్రత్యేకంగా తీర్మానం అవసరంలేదని చెబుతున్నాను సి. వి కె రావుగారు ఇచ్చిన సవరణ కూడా అవసరం లేదని మనవి చేస్తున్నాను
12-50 p.m. అంతగా అవసరం ఉన్నప్పుడు ఇది మీరు తీసుకొని రావచ్చు ఇప్పుడు దీని గురించి ప్రయత్నం జరుగుతున్నది. కొంత అవకాశాన్ని ఇవ్వండి. మీరు ఆ అవకాశాన్ని ఇచ్చే మాటలను ఇంతకాలం చెప్పారు. అందుచేత మిత్రులు శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారు తమ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారని, మిత్రులు శ్రీ సి. వి కె రావుగారు ఇచ్చినటువంటి సవరణను ఉపసంహరించుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి.—మంత్రిగారు కొన్ని పాయింట్సు టచ్ చేయకుండా వదలివేసారు. వారు బయటకు వెళ్లడంవల్ల కొన్ని పాయింట్సు నోట్ చేసుకొనకం మరచి ఉంటారు. అందువల్ల మరల చెబుతున్నాను సబ్సిడీ ఒక లక్ష రూపాయలు ఇస్తున్నారు. అది ముందుగా ఇవ్వడంలేదు. ఆ నిర్మాణం పూర్తి అయిన తరువాత కూడా అందడంలేదు కొంతమందికి ఏదో సర్టిఫికెట్ రాలేదని, ఆ షూటింగు జరిగిన ప్రదేశాలు ప్రభుత్వానికి, ప్రయివేటు సంస్థలకు చెంది ఉన్నందువల్ల మీరు అనుమతిపొంది షూటింగు జరిపారా అని ప్రభుత్వంవారు అడుగుతున్నారు ఆ సర్టిఫికెట్ వస్తేనే ఇవ్వడం జరుగుతున్నది వారు ఓరల్ పర్మిషను ఇచ్చినచోట రిటన్ పర్మిషను లేదనే ఉద్దేశంతో ఈ సబ్సిడీ ఇవ్వడంలో జాప్యం జరుగుతున్నది 2 కలర్ లేబరేటరీలు హైదరాబాద్‌లో లేవు కలర్ ఫిలిమ్ ఇక్కడ తీసినా కూడా మద్రాసు పట్టణానికి తీసుకొనిపోతున్నాము. దాని ఇతర ప్రోసెసింగు అంతాకూడా మద్రాసులోనే జరుగుతున్నది, హైదరాబాద్‌లో జరగడంలేదు. 3. సెన్సార్ బోర్డు హైదరాబాద్‌లో లేదు సినిమా పూర్తి అయిన తరువాత మద్రాసులో సెన్సార్ చేయించుకొంటున్నారు. 4. నిగూఢమైనటువంటి శక్తి గ్రామీణ ప్రజలలోను, పట్టణ ప్రజానీకంలోను ఎంతో ఉంది ఆ దాగి ఉన్న శక్తిని బయటకు లాగాలంటే నూతన నటీనటులకు ప్రోత్సాహం ఏ విధంగా కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించిందో ఆ వివరం కూడా చెప్పవలసిన అవసరం ఉంది. 5 తరువాత ఈ సినీ కళాకారులనుంచి ఎవరినైనా ఒకరిని కౌన్సిలుకు నామినేట్ చేయడం అవసరమని నేను సూచనచేశాను. దాని సమాధానం రాలేదు తరువాత మంత్రిగారు థియేటర్సు విషయం చెప్పారు వీటికి మేము ప్రోత్సాహం చేస్తున్నామని అన్నారు. నిర్మాణంలో ఉన్న థియేటర్సుకుమాత్రమే

సిమెంటు ఇస్తున్నారు. కొత్తది కట్టాలంటే సిమెంటు సరఫరా చేయడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నది ఈ పరిస్థితులలో సిమెంటు లేకుండా సినీమా హాల్సు ఏ విధంగా అవుతాయో మంత్రిగారు చెప్పాలి. అదేవిధంగా మరే ఇతర భాషలలో నైనా ప్రొడ్యూస్ చేసేటటువంటి ప్రొడ్యూసర్లకు ఇన్‌సెంటీవ్సు కల్పించి అవి కూడా హైదరాబాద్‌లో నిర్మాణం జరిగేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను ఇక స్టుడియోలు ఎక్కడ నిర్మించినా ఫరవాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తే చాలు సూచన ప్రాయంగా తిరుపతి అనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమ అభివృద్ధి చెందాలనే కాంక్ష తప్ప ప్రత్యేక స్థలంలో ఉండాలని లేదు రాష్ట్రంలో సినిమా పరిశ్రమ బాగుపడాలి కాని మంత్రిగారు ఒక మాట అన్నారు. రామ భక్తులు రమాభక్తులు అయిపోతారేమో అన్నారు అది యాస్పెర్షన్ కాస్ట్ చేసినట్లు అవుతుందేమో నని నాకు అనిపిస్తుంది. సినీమాలలో నటించే నటీమణులమీద, నటులమీద ఒక విధమైనటువంటి దురుద్దేశం-ప్రతి ఆడమనిషిలో కూడా శీలానికి లోపం ఉందని. కళంకం ఉందని మంత్రిగారు అనుకుంటే అది బాగుండదేమో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను అసలు సినీమా పరిశ్రమ అంటే అందులో ఉండే నటీనటులు తప్పులు చేస్తారని, వారి శీలం సరిగా ఉండదని ఒక అపోహ ప్రభుత్వంలో కాని ప్రజలలో కాని ఉండడం మంచిది కాదు దైవసాన్నిధ్యంలో ఎప్పుడూ కూడా షూటింగు జరుగుతూనే వుంది తిరుపతిలో తిరుపతిలో షూటింగ్సు జరుగుతూనే ఉన్నాయి ఘాట్ రోడ్‌మీద తీస్తూ ఉంటారు. దేవాలయం చుట్టూ తీస్తూ ఉంటారు ఇప్పుడు కూడా అవుట్‌డోర్ షూటింగ్సు అక్కడ జరుగుతూ ఉంటాయి. మిగిలిన విషయంలో ఏమి జరుగుతున్నాయో లేవో నాకు తెలియదు. సినీమా పరిశ్రమకు ఒక కళంకం ఆపాదించడం మంచిది కాదేమోనని చెబుతున్నాను. అందరు చెడ్డ మనుష్యులని అనుకోవడం మంచిది కాదు, అది అభివృద్ధి చెందుతున్న కళ అని చెబుతున్నాను. ఇప్పుడు ఈ స్టుడియోల నిర్మాణం ప్రభుత్వం చేపట్టడం కష్టం అని ఖచ్చితంగా తెగకొట్టకూడదని కూడా మనవిచేస్తున్నాను, అస్సాంలో ప్రభుత్వం తరపున ఒక స్టుడియో ఉందని మంత్రిగారు అంటున్నారు, మద్రాసులో కూడా ఒకటి ఉందని శ్రీ రామజోగయ్యగారు అన్నారు. ప్రభుత్వం నిర్వహించే వి ఏ విధంగా జరుగుతున్నాయి అనేది ఆలోచించి చేస్తారనే హామీ ఇస్తే చాలు. ఈ పూటేదానిని తెగ్గొట్టేస్తే అది మంచిదికాదేమో ఇప్పుడే ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయానికి రావడంమంచిదికాదు. అక్కడ సక్రమంగా జరుగుతూ ఉంటే మేము కూడా ప్రయత్నించడానికి ఆలోచిస్తామని హామీ అయినా ఇస్తే బాగుంటుందని కోరుతూ సెలవుతీసుకొంటున్నాను.

శ్రీ పి రంగారెడ్డి:—అధ్యక్షా, నేను ఉపయోగించినటువంటి పదానికి శ్రీ శ్రీనివాసులురెడ్డి గారు ప్రతిపదార్థం చెప్పి మరింతపెద్దదిగా చేసారేమో. నాకు అటువంటి అభిప్రాయం లేదు ఆ పదానికి ఒక రైమ్ వచ్చేట్లుగా ఉపయోగించాను. నాకు సినిమా కళాకారులపైనే కాకుండా ఇతరులపైన కూడా అమితమైన గౌరవంఉంది నాలోమాత్రం అటువంటి అభిప్రాయంలేదు. ఈ అభిప్రాయం వారికి కలిగినందుకు నేను విచారిస్తున్నాను. అక్కడికి వెళ్ళినంత మాత్రాన

వేరే విధంగా మారిపోతారనే అభిప్రాయంతో ఆ మాటను ఉపయోగించలేదు. సబ్సిడి విషయం వారుచెప్పారు. అది వాస్తవమే ఈ సబ్సిడి ఇవ్వడం చాలా ఆలస్యం జరిగింది దానిని తగ్గించేదానికి ప్రయత్నం చేస్తున్నాము. అసలు ఈ సబ్సిడి అనేది 2 విధాలుగా ఉన్నది. ఆ చిత్రంయొక్క ప్రాధాన్యతను, దానిలో ఉండేటటువంటి ప్రావీణ్యతను, మంచితనాన్ని చూసికూడా ఇవ్వాలనే అభిప్రాయం ఉన్నది మొదట. ఆంధ్రప్రదేశ్‌లో ప్రొడ్యూసు అయ్యే చిత్రాలు చాలాతక్కువ అందుచేత ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతున్నది. సినిమా చూడడమే కాకుండా సెన్సార్ సర్టిఫికెట్ ఉండాలనే నియమాలు కొన్ని వున్నాయి, మన రాష్ట్రంలో తీసినట్లుచూపాలి. ఇలాగకొన్ని షరతులు ఉన్నాయి అవి సంతృప్తి పరుస్తూ సెన్సార్ సర్టిఫికేట్ వచ్చిందని తెలియపరుస్తే మనం ఎందుకు సబ్సిడి ఇవ్వకూడదు ఆ విధంగా ఇవ్వాలనే దానికి కావలసినటువంటి రూల్సు మార్పుచేయడం జరుగుతున్నది. ఆ నిర్ణయాన్ని త్వరలోనే తీసుకోనడం జరుగుతుంది. ఇకముందు ఆలస్యం జరుగదు సబ్సిడి ఇవ్వడంలో కొంతమంది ప్రొడ్యూసర్సు, స్టూడియోల వారు ఆ లక్ష సబ్సిడి ముందు ఎందుకు ఇవ్వకూడదని అడుగుతున్నారు ఒక స్టేజ్‌కి వచ్చేప్పటికి ప్రొడక్షనుకాస్టు పెరుగుతుంది మేము 24% నుంచి 36% వరకు డబ్బు తీసుకొని రావడంవల్ల నష్టం రావడం జరుగుతున్నదని అన్నారు. ఒకవేళ మీకు యీ సబ్సిడీ ఇవ్వటానికి అర్హతలేదని గాని, సబ్సిడీ ఇవ్వనవసరము 1-00 p.m. లేదని గాని భావించినట్లయితే, తర్వాత ఆడబ్బు మీరు వాపసు తీసుకొనేటట్లుగా దానికి మేము సెక్యూరిటీ ఇవ్వటానికి సిద్ధముగా ఉన్నాము, ముందుగా మాకు యీ సబ్సిడీ ఇచ్చినట్లయితే మాకు ప్రోత్సాహకరంగా ఉంటుంది—అని చెప్పినారు అందులో ఉన్న సాధకబాధకాలు పరిశీలిస్తున్నాము ఆ విషయంలో త్వరలోనే నిర్ణయం చేస్తాము. మద్రాసులో ఉన్నటువంటి రికార్డింగ్ ఎక్విప్‌మెంట్—కంప్లీట్ ఎక్విప్‌మెంట్ ఇక్కడ మన సారధి స్టూడియోలో లేదు. అదే విధంగా కలర్ లేబొరేటరీ కూడ ఇక్కడ లేదు మన రాష్ట్రంలో స్టూడియోలు పెడతామని వస్తామన్నవారిలో ఇద్దరైనా కలర్ లేబొరేటరీస్ ఇక్కడనే నెలకొల్పుతారని ఆశిస్తున్నాను. ఎన్. టి. రామారావుగారికి, ఎల్. వి. ప్రసాద్‌గారికి—పెట్టబోయే స్టూడియోలలో ఒకరికి తప్పనిసరిగా కలర్ లేబొరేటరీ పెట్టాలనే ఉద్దేశ్యం ఉన్నది. కాబట్టి ఇక్కడ కలర్ లేబొరేటరీ కూడ వస్తుంది అందుకు ఫారెన్ ఎక్స్ఛేంజ్‌కు మన సహాయం సహకారం కావాలని వారు అడిగారు. అవి మనం తప్పకుండా ఇవ్వటం జరుగుతుంది. ఇక్కడ కావలసిన నిపుణులను ట్రయిన్డు చేయటానికి ఏమి ప్రోత్సాహం ఇస్తున్నారని గౌరవసభ్యులు అడిగారు పూనాలో ఫిలిమ్ టెక్నిలాజికల్ ఇన్‌స్టిట్యూట్ అని వుంది. అక్కడ యాక్టింగ్‌లో, ఫోటోగ్రఫీలో, సౌండ్ రికార్డింగ్‌లో వారు ట్రయినింగ్ ఇస్తున్నారు మనం అక్కడకు వెళ్ళే మన విద్యార్థులకు, విద్యార్థినులకు సంవత్సరంనకు 1200 రూపాయలు చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తున్నాము. ఇపుడు ధరలు పెరిగినందువల్ల, అవి చాలదని, యీ సంవత్సరం నుండి 1500 రూపాయల వరకు స్కాలర్‌షిప్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ ప్రకారంగా మన తెలుగు దేశం నుండి వెళ్ళినటువంటి 22 మంది విద్యార్థులు, విద్యార్థినులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వటం జరిగింది. మద్రాసులో

కూడ ఈ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్ ఉంది. అక్కడ ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు వారు అది స్టార్టు చేశారు వారు అక్కడ ఉన్నటువంటి తెలుగు వారికి కూడ ఇటువంటి స్కాలర్ షిప్స్ ఇవ్వండి అని కోరినారు వారికి కూడ ఇవ్వటానికి ఆలోచన ఉన్నది మనం స్కాలర్ షిప్స్ ఇచ్చి—వారు అక్కడ నేర్చుకోవటం కాదు మనమే ఇక్కడ ఎందుకు ప్రారంభించ కూడదు అనే ఉద్దేశ్యం ఉన్నది. అయితే ప్రభుత్వమే స్టూడియో నిర్మాణం చేస్తే టటువంటి కష్టాలు ఉన్నవో, ఈ ఇన్‌స్టిట్యూట్ పెట్టినా అటువంటి కష్టాలే ఉన్నవి. ఈనాడు పూనాలో ఉన్న ఇన్‌స్టిట్యూట్ కూడ చాలా ఇబ్బందులతో, చాలా కష్టాలతో నడుస్తున్నది. అనేకమైన ఇబ్బందులు అక్కడ వస్తున్నాయి ; అని నేను పత్రికలలో చూశాను మొట్టమొదట కొన్ని కొన్ని సబ్‌జక్ట్స్, సౌండ్ రికార్డింగ్, ఫోటోగ్రఫీ మనకు ఉన్నటువంటి ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో, పాలిటెక్నిక్స్‌లో సబ్‌జక్టుసుగా పెట్టి—వాటిలో మన వారికి తర్ఫీదు ఇప్పించేదానికి అవకాశంఉన్నదా అనే ఆలోచన వచ్చింది. అయితే యాక్టింగ్ విషయంలో-వేరే ప్రత్యేకంగా చేయవలసి ఉంది.దాంట్లో ఉన్న సాధక బాధకాలు ఆలోచిస్తున్నాము ఇక్కడ ఒక స్టూడియోకు సంబంధించింది-ఒక ప్రయివేట్ సంస్థ ఏర్పడి—మేము ఇటువంటి ఇన్‌స్టిట్యూట్ ప్రారంభిస్తాము, మీరు మాకు కొంత సహాయం ఇవ్వండి-అనే మాట అడిగారు మేము చెప్పాము ముందు మీరుదానిని స్టార్ట్ చేయండి,అది ఏవిధంగానడుస్తున్నదో చూ స్తాము, అయితే పూనా వెళ్లేవారికి మదరాసు వెళ్లే వారికి మేము ఎటువంటి స్కాలర్ షిప్స్ ఇస్తున్నామో, అటువంటి స్కాలర్ షిప్స్ ఇంకా ఎక్కువమందికి ఉదారంగా ఇవ్వటానికి పూనుకొంటాము. అంతేగాని మీకు వెంటనే—ఆ ఇన్‌స్టిట్యూట్ ఏవిధంగా పెడతారు, అందులో ఏ సబ్‌జక్ట్స్ నేర్పుతారు, అది ఏవిధంగా నడుస్తుంది, అందులో ఎటువంటి టీచర్స్‌ను తీసుకువస్తారు-అన్నది తెలియకుండా—మీకు సబ్సిడీ గాని గ్రాంట్ గాని ఇవ్వటం ఎట్లా సాధ్యమవుతుంది, ముందు స్టార్ట్ చేయండి'' అని చెప్పి వారిని ప్రోత్సహించటం జరిగింది. ఆ సంస్థ రాగలుగుతుందని ఆశిస్తున్నాను ఆ విధంగా మన రాష్ట్రంలో స్టూడియోలు పెరిగి ఎక్కువ మంది టేలంట్స్ మన రాష్ట్రంలో రావటానికి అవకాశం ఉంటుంది. ప్రయివేట్ సంస్థలకు ప్రోత్సాహం కల్పించటానికి మనం ఆలోచిస్తాము.ప్రభుత్వమే ఎందుకు నిర్వహించకూడదు అంటే-అస్సామ్‌లోనేకాదు, మద్రాసులోకూడ ప్రభుత్వ స్టూడియో లేదు. మద్రాసు గవర్నమెంట్ స్టూడియో కట్టలేదు థియేటర్ కార్పొరేషన్ పెట్టారు. కర్నాటకలో వారు స్టూడియో కట్టాలనే యత్నం చేసి దానిని కూడ పూర్తి చేయలేదు. ఫిలిమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ద్వారా వారు అవుట్ డోర్ షూటింగ్‌కు కావలసిన ఎక్విప్‌మెంట్ పెట్టుకొని దానిని హాయర్ బేసిస్‌మీద—అద్దెకు—ఇవ్వటం జరుగుతున్నది ఎక్కడ నుండో ఎక్విప్‌మెంట్ తీసుకువచ్చి—అవుట్ డోర్ షూటింగ్ జరపడం కష్టం అవుతుంది కాబట్టి అటువంటి ఎక్విప్‌మెంట్ రెంట్ మీద ఇచ్చేటటువంటిది వారు ఏర్పాటు చేసినారు. ఫిలిమ్ పరిశ్రమకు సంబంధించిన వారికి ఎగువ సభలో ప్రాతినిధ్యం ఇవ్వాలి అన్నారు. ఇదివరకు బి. ఎన్. రెడ్డిగారు ఎగువ సభలో ఉండినారు. కొన్ని కొన్ని కళలకు సంబంధించిన

పెద్దలను ఎగువ సభకు నామినేట్ చేయటం జరుగుతున్నది అటువంటి అవకాశం వచ్చినప్పుడు—తమందరి అభిప్రాయం యీ విధంగా ఉన్నదని—ఆ నామినేట్ చేయగలిగిన పెద్దలకు తెలియజేస్తాననే మాట చెబుతున్నాను థియేటర్స్ నిర్మాణానికి సిమెంట్ ఇబ్బంది ఉన్నదని అన్నారు. ఎక్కువ సిమెంట్ అవసరమయ్యే బిల్డింగ్స్ కట్టకూడదు అనే నిబంధన వరతు వచ్చింది, ఇపుడు అందులో కొద్దిగా సడలింపు జరిగింది. ఇప్పుడు సిమెంట్‌కు ఇదివరకున్నంత ఇబ్బంది లేదు ఈ సినిమా హాల్స్ నిర్మాణానికి సిమెంట్ ఇవ్వకూడదని, సిమెంట్ ఇవ్వము—అని ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వండి అని ఆ డిపార్టుమెంట్ వారు సూచన చేసినపుడు—నేను వారికి చెప్పాను మీరు అటువంటి సూచనలు చేయవద్దు; మీరు అందరితోబాటు వారికి ఇవ్వగలిగినంత ఇవ్వండి, తర్వాత వారి ఇబ్బంది వాగు పడతారు-అని వారికి నేను సలహా ఇచ్చాను

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —లెంటల్ లెవెల్‌కు పైన నిర్మాణం అయిన వారికే సిమెంట్ ఇస్తామన్నారు కొత్తగా నిర్మించేవారికి ఇవ్వవద్దని ప్రభుత్వం నిర్ణయించింది ప్రభుత్వం పునరాలోచించి-తన నిర్ణయాన్ని మార్చుకొని, కొత్త వాటికి కూడ ఇస్తామంటే తప్ప, ఎవరూ ముందుకు రావడానికి వీలుఉండదు

శ్రీ పి. రంగారెడ్డి.—ఇతర బిల్డింగ్స్ నిర్మాణాలకు-సిమెంట్ లేకపోతే-ఇక కట్టటం లేదనేది ఏమి ఉన్నది సిమెంట్ లేకపోతే ఇతర త్రా వాటితో కట్టేవి ఉన్నవి. ఇక్కడ సివార్‌తో కడతారు లైమ్ మార్టర్‌తో కట్టవచ్చును. అయినా, యీ సిమెంట్ ఇబ్బంది ఇక హెచ్చుకాలం ఉండదేమో, ఆ ఇబ్బంది తొలగుతుందని ఆశిస్తున్నాను. మీరు చెప్పిన సూచనలు దృష్టిలో పెట్టుకొని అది కూడ ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

1-10 p.m. శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఇక్కడితో తెంచి వేయకుండా స్టూడియో నిర్మాణం ప్రభుత్వం చేపట్టదు అని ఖచ్చితంగా చెప్పకుండా అస్సాంలో జరుగుతున్న విషయాన్ని చూసి ఒక నిర్ణయం చేసుకోడానికి ఒక పదం చెపితే బాగా ఉంటుందేమో ?

శ్రీ పి రంగారెడ్డి —ఈ నాడు ప్రభుత్వం స్టూడియో కట్టడం అనే అభిప్రాయం ఇప్పటికి లేకపోయినా ఎప్పటికైనా అటువంటి అవసరం వస్తుందేమోననే అభిప్రాయంతో మేము పెట్టబోయే ఫిలిం డెవలప్‌మెంటు కార్పొరేషన్ ద్వారా గవర్నమెంట్ ఫిలిం స్టూడియో కట్టడానికి వీలు ఉండే విధంగా దానిలో అవకాశాలు కల్పించి పెట్టడం జరిగింది. అటువంటి పరిస్థితులు వచ్చినట్లయితే తప్పకుండా మనం ఆలోచన చేసుకోవచ్చు నేను రూల్ అవుట్ చేయలేదు ఈ నాడు ఉండే పరిస్థితులలో కొంతమంది వ్యక్తులు ముందుకు వస్తున్నారు. వారిని ప్రోత్సాహం చేస్తాము అట్లా కాకుండా కొంతమంది కళాకారులు, ప్రొడ్యూసర్స్, ఎగ్జిబిటర్స్ కలిసి ఒక కో-ఆపరేటివ్ యిన్‌స్టిట్యూట్‌గా ఏర్పాటు చేసుకొని వచ్చినట్లయితే వారికి సహాయం చేస్తాము. వీరందరు రాకపోయి ప్రభుత్వమే

స్టూడియో కట్టవలసిన అవసరం ఉన్నదని సభవారందరు సలహా ఆ నాడు చెప్పినట్లయితే ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఒక క్లాజ్ పెట్టడం జరిగింది. అందువల్ల రూల్ అవుట్ చేయడం జరగలేదు

Mr Chairman —I put the amendment to vote The question is "After the words "own film studios" add the following:

"Cinema Star Training Centers and create its own cinema Stars both men and Women ."

The amendment was lost

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —మంత్రిగారు యిచ్చిన హామి దృష్ట్యా నా అనధికార తీర్మానాన్ని ఉపసంహరించుకుంటున్నాను

Mr. Chairman —The Question is leave be granted to withdraw the following Resolution :

"That this House recommends to the State Government to take steps to construct its own film studios in Hyderabad and on the Hills of Tirupathi and also pursuade the film producers ahd actors who are in Madras to construct some film studios in Hyderabad and on the Hill of Trupathi and to see that the Telugu Actors and actresses have settled permanently in Hyderabad and Tirupathi, in order to develop the film industry in Andhra Pradesh."

The resolution was, by leave of the House, withdrawn.

Mr Chairman —The House stands adjourned to 1st February, 1975 at 8-30 a. m

(The House then adjourned to meet again at 8 30 A M. on Saturday, the 1st February, 1975.)